ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -258 | పేజీలు - 12 | వెల - 03/- | బుధవారం 31 డిసెంబర్ 2025




# ముక్కోటి శోభ

## తిరుమలలో వైకుంఠ ఏకాదశి సందడి

### అర్ధరాత్రి నుంచే ప్రత్యేక దర్శనాలు
### భారీగా తరలివచ్చిన ప్రముఖులు
### సిఎం రేవంత్ రెడ్డి, కేంద్ర, రాష్ట్ర మంత్రుల దర్శనం

**తిరుమలడిసెంబర్, 30, ( రిపబ్లిక్ న్యూస్)**
తిరుమలతెలుగు రాష్ట్రాల్లో ముక్కోటి ఏకాదశి సందడి నెలకొంది. పలు దేవాలయాల్లో ఉత్తరద్వారాలు తెరుచుకోవడంతో తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తారు. గోవింద నామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో అర్ధరాత్రి 12:05 గంటలకు వైకుంఠ ద్వారాలు తెరుచుకున్నాయి. ఇప్పటికే శ్రీవారి కొండకు తరలివచ్చిన భక్తులు ఉత్తర ద్వారం గుండా స్వామి వారిని దర్శించుకున్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలకు ప్రముఖుల తాకిడి ఎక్కువగా ఉంది. తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ, సినీ ప్రముఖులు ఉత్తర ద్వారం మిగతా 2లో...






# కొత్త జిల్లాల ఏర్పాటుపై నోటిఫికేషన్ జారీ

### కొత్తగా మార్కాపురం, పోలవరం జిల్లాల ఏర్పాటు
### కొత్త జిల్లాలతో 28కి పెరిగిన జిల్లాల సంఖ్య

అమరావతి**డిసెంబర్, 30, ( రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తుది నోటిఫికేషన్‌ను మంగళవారం విడుదల చేసింది. ఏపీలో కొత్తగా మార్కాపురం, పోలవరం జిల్లాలను ఏర్పాటు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటు చేసినట్లు, మార్కాపురం కేంద్రంగా మార్కాపురం జిల్లా ఏర్పాటు చేసినట్లు నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఇక రాష్ట్రంలో 5 కొత్త రెవెన్యూ డివిజన్లను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపింది. మిగతా 2లో...

# కోనసీమ అభివృద్ధిపై పవన్ కళ్యాణ్ దృష్టి

## శంకర్ గుప్తం మురుగుకాల్వ పూడికతీతకు శంకుస్థాపన

### రూ.20.77 కోట్ల అంచనా వ్యయంతో పనులకు పవన్ కళ్యాణ్ శ్రీకారం

అంబేద్కర్ కోనసీమ,**డిసెంబర్, 30, ( రిపబ్లిక్ న్యూస్)**
కోనసీమ అభివృద్ధిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా కేసనపల్లి తుఫాన్ సెంటర్‌లో శంకర్ గుప్తం ప్రధాన మురుగు కాలువకు సంబంధించిన ఎనిమిది కిలోమీటర్ల పొడవునా పూడికతీత పనులు,14.5 కిలోమీటర్ల పొడవునా గట్ల పటిష్టత పనులకు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పరిధిలోని శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఆధునికీకరణ పనులకు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. మిగతా 2లో...




# ఢిల్లీ గగనతలంపై సుదర్శన చక్రం..

### శత్రువుల డ్రోన్లు, మిసైళ్లను నిర్వీర్యం చేయడమే లక్ష్యం
### ఢిల్లీ గగనతల భద్రతపై కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు
### రూ. 5,181 కోట్ల అంచనాతో సుదర్శన చక్రం
### గగనతల ముప్పు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్రం ప్రత్యేక దృష్టి




**ఢిల్లీడిసెంబర్, 30, ( రిపబ్లిక్ న్యూస్)**
దేశ రాజధాని ఢిల్లీ గగనతల భద్రతను మరింత బలోపేతం చేయడంపై కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఢిల్లీలోని అత్యంత సున్నితమైన వీఐపీ-89 జోన్ పరిధిలో గగనతల రక్షణను కట్టుదిట్టం చేసేందుకు దేశీయంగా అభివృద్ధి చేసిన ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డిఫెన్స్ వెపన్ సిస్టమ్స్ కొనుగోలుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా ఈ విషయాన్ని వెల్లడించింది. మిగతా 2లో...

# ప్రణాళికాబద్ధంగా పనిచేయండి



- -గుడ్ గవర్నెన్స్ నుంచి స్మార్ట్ గవర్నెన్స్‌కు మారాలి
- - అందుకు ప్రణాళికలు సిద్ధం చేయండి
- - ధ్రువపత్రాల జారీకి టెక్నాలజీని వాడండి
- - పారిశుధ్యానికి తొలి ప్రాధాన్యత
- - పనుల పురోగతిపై ప్రతినెలా స్వయంగా సమీక్షిస్తా
- -పురపాలకశాఖ సమీక్షా సమావేశంలో అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం

–హైదరాబాద్**డిసెంబర్, 30, ( రిపబ్లిక్ న్యూస్)**
ప్రభుత్వ ఉద్యోగులందరూ ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. వచ్చే ఐదేండ్లకు యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలని తెలిపారు. కలిసికట్టుగా పని చేస్తేనే నగర భవిష్యత్తు మారుతుందని వ్యాఖ్యానించారు. మంగళవారం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ ఉన్నతాధికారులు, కొత్త కమిషనర్లతో ముఖ్యమంత్రి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మిగతా 2లో...



# ఏపీ గ్రూప్-2 అభ్యర్థులకు భారీ ఊరట

### నియామకాలకు లైన్ క్లియర్
### గ్రూప్-2 రిజర్వేషన్లపై హైకోర్టు కీలక తీర్పు
### రోస్టర్ పాయింట్లపై దాఖలైన అన్ని పిటిషన్లను తోసిపుచ్చిన ధర్మాసనం
### లక్షలాది మంది నిరుద్యోగ అభ్యర్థులకు లభించిన భారీ ఊరట

అమరావతి**డిసెంబర్, 30, ( రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ గ్రూప్-2 అభ్యర్థులకు హైకోర్టులో భారీ ఊరట లభించింది. గ్రూప్-2 నియామకాల్లో రిజర్వేషన్ రోస్టర్ పాయింట్లను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లన్నింటినీ ఏపీ హైకోర్టు కొట్టివేసింది. మంగళవారం వెలువడిన ఈ తీర్పుతో గత కొంతకాలంగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. ఈ నిర్ణయం లక్షలాది మంది నిరుద్యోగులకు ఉపశమనం కలిగించింది. 2023లోమిగతా 2లో...

# బంగ్లాదేశ్ తొలి మహిళా ప్రధాని ఖలీదా కన్నుమూత

### అనారోగ్యంతో మృతి..పలువురి సంతాపం
### కడసారి చూపునకు తరలివచ్చిన ప్రజానీకం




ఢాకా :**డిసెంబర్, 30, ( రిపబ్లిక్ న్యూస్)**
బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) ఛైర్‌పర్సన్, మాజీ ప్రధాని ఖలీదా జియా (80) మంగళవారం ఉదయం కన్నుమూశారు. గుండె, కాలేయం, కిడ్నీ, ఊపిరితిత్తులు, ఆర్థరైటిస్, కంటికి సంబంధించిన రుగ్మతలు వంటి ఆరోగ్య సమస్యలతో అనేక సంవత్సరాలుగా బాధపడుతున్న ఖలీదా ఢాకాలోని ఎవర్‌కేర్ ఆస్పత్రిలో ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో మిగతా 2లో...

# పుతిన్ నివాసంపై డ్రోన్ల దాడి

### తిప్పి కొట్టిన బలగాలు
### ఆందోళన కలిగించిందన్న మోడీ, ట్రంప్

మాస్కో, వాషింగ్టన్ : **డిసెంబర్, 30, ( రిపబ్లిక్ న్యూస్)**
రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ నివాసంపై ఆదివారం రాత్రి దాడి జరిగిందని విదేశాంగ మంత్రి సెర్గి లావ్‌రోవ్ తెలిపారు. మాస్కోకు సమీపంలోని నొవొగార్డ్ రీజియన్‌లో ఆయన అధికార నివాసంపై దీర్ఘశ్రేణి డ్రోన్లతో దాడికి యత్నించారని, మొత్తంగా 91 కమికజె డ్రోన్లు ఉపయోగించారని, వాటన్నింటినీ విజయవంతంగా అడ్డుకున్నామని తెలిపారు. కాగా ఈ దాడిని ఉగ్ర దాడిగా పేర్కొంటూ రష్యా ఉన్నతాధికారులు ఖండించారు.మిగతా 2లో...



# ముక్కోటి శోభ

(మొదటి పేజీ తరువాయి)
గుండా ఆ గోవిందుడిని దర్శించుకున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకున్నారు. అలాగే కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు శ్రీవారిని దర్శించుకున్నారు. అనేక మంది రాజకీయ, సినీ ప్రముఖులు తెల్లవారుజామునే ఉత్తర ద్వారం గుండా శ్రీనివాసుడి దర్శనం చేసుకున్నారు.ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురాం కృష్ణంరాజు, మంత్రులు నిమ్మల రామానాయుడు, అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, కొండపల్లి శ్రీనివాస్, అనగాని సత్య ప్రసాద్, కొల్లు రవీంద్ర, సవిత, తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మెగాస్టార్ చిరంజీవి సతీమణి సురేఖ, బాలకృష్ణ సతీమణి వసుంధర, నటులు రాజేంద్ర ప్రసాద్, నారా రోహిత్, శివాజీ, హీరోయిన్ శ్రీలీల, నటి హేమ, నిర్మాతలు డి.వి.వి దానయ్య, బండ్ల గణేష్, ఇండియన్ క్రికెటర్ తిలక్ వర్మ, సూర్య కుమార్ యాదవ్, చాముండేశ్వరి నాథ్, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్, కళ్యాణి, దువ్వాడ శ్రీనివాస్, మాధురి, మాజీ మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రోజా, ఎంపీలు మిథున్ రెడ్డి, డీకే అరుణ, ఎమ్మెల్యేలు రాజాసింగ్, మల్లారెడ్డి, రాజ్యసభ మాజీ సభ్యుడు సంతోష్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు.






### తెలంగాణలో వైకుంఠ ఏకాదశి సందడి
### యాదాద్రికి పోటెత్తిన భక్త జనం
### ఉత్తరద్వార దర్శనం చేసుకున్న ప్రముఖులు

ముక్కోటి ఏకాదశి సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆలయాలు కిక్కిరిపోతున్నాయి. తెల్లవారుజాము నుంచే దేవాలయాలకు భక్తులు చేరుకుంటున్నారు. తెలంగాణలో యాదాద్రి, భద్రాచలం, ధర్మపురి, చిలుకూరి బాలాజీ సహా పలు పుణ్యక్షేత్రాల వద్ద భక్తుల తాకిడి అధికంగా ఉంది. ఇక, ఏపీలోని తిరుమల, సింహాద్రి అప్పన్న ఆలయం, ద్వారకా చినతిరుమల సహా వివిధ ఆలయాలకు భక్తులు తండోపతండాలుగా తరలివెళ్తున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు వివిధ ఆలయాలను దర్శించుకొని మొక్కులు చెల్లించు కున్నారు. సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. భద్రాచలం రామాలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. తెల్లవారు జామున స్వామివారు ఉత్తర ద్వారం గుండా భక్తులకు దర్శనమిచ్చారు. గరుడ వాహనంపై శ్రీ రాముడు,గజ వాహనం పై సీతమ్మ,హనుమద వాహనంపై లక్ష్మణ స్వామి దర్శనమిచ్చారు. ఈ వేడుకల్లో రాష్ట్ర మంత్రులు, స్థానిక
ప్రజా ప్రతినిధులు పాల్గొని స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. యాదాద్రిలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం ఇచ్చిన లక్ష్మీ నరసింహ స్వామి వారిని చూడటానికి భారీగా భక్త జనం తరలి వచ్చారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, కలెక్టర్ హనుమంతరావు, ఈవో వెంకట్రావు తదితరులు స్వామి వారిని దర్శించుకున్నారు. ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. వేకువ జామునే గోదావరిలో స్నానమాచరించిన భక్తులు ఆలయానికి తరలివచ్చారు. హైదరాబాద్‌లో టిటిడి ఆలయాల్లో రద్దీ కనిపించింది. ఉదయం నుంచే భక్తులు భారీగా తరలిచ్చారు. హిమాయత్ నగర్, జూబ్లీహిల్స్ వేంకటేశ్వరాలయంలో భారీగా ఏర్పాట్లు చేశారు. వనపర్తి జిల్లాలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలు జరుగుతున్నాయి. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డితో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వైష్ణవ ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారం ద్వారా దర్శనమిస్తున్న వేంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి భక్తులు భారీ ఎత్తున తరలి వచ్చారు. ముఖ్యంగా వరంగల్ బట్టల బజార్, వందపీట్ల రోడ్డులోని వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. ధర్మసాగర్ మండలం చిల్పూర్ బుగులు వేంకటేశ్వరస్వామి, నర్సింహులపేట వేంకటేశ్వరస్వామి ఆలయాలు సహా పలు ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు అధికారులు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మీ సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉత్తర ద్వారం ద్వారా భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు.

# కోనసీమ అభివృద్ధిపై పవన్ కళ్యాణ్ దృష్టి

మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కూడా వర్చువల్‌గా హాజరయ్యారు. కోనసీమ కొబ్బరి రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ రూ.20.77 కోట్ల అంచనా వ్యయంతో ఈ పనులకు పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారు. ఇటీవల రాజోలులో తన పర్యటన సందర్భంగా 45 రోజుల్లో సమస్యను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. 35 రోజుల్లోపే ఈ సమస్యకు సీఎం చంద్రబాబు, పవన్‌కల్యాణ్ పరిష్కారం చూపినట్లు జనసేన పార్టీ పేర్కొంది. ఈ క్రమంలో అధికారులకు పవన్ కీలక సూచనలు చేశారు. రాజోలు నియోజకవర్గ రైతులకు ఐదేళ్లుగా దుఖ:దాయనిగా మారిన శంకర్ గుప్తం మేజర్



డ్రైనేజ్ సమస్యను సుబ్రహ్మణ్య షష్టి రోజున గుర్తించామని తెలిపారు. కేవలం 34 రోజుల కాలవ్యవధిలో శాశ్వత పరిష్కారం దిశగా ముక్కోటి ఏకాదశిన పనులు ప్రారంభించామని వెల్లడించారు. ఈ పనులకు రూ.20.62 కోట్లు కేటాయించామని అన్నారు. శంకర్ గుప్తం ప్రధాన మురుగు కాల్వతో వరి, కొబ్బరి చెట్లను రైతులు కోల్పోయారని చెప్పుకొచ్చారు పవన్ కల్యాణ్. సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆర్థిక శాఖ అధికారులతో సుదీర్ఘ చర్చలు జరిపినట్లు వివరించారు. కేవలం 34 రోజుల్లోనే ఈ పనుల నిర్వాహణకు నిధులు కేటాయించామని చెప్పుకొచ్చారు. కొబ్బరి చెట్లకు నష్టం కలుగకుండా సంరక్షణ చర్యలు చేపడతామని అన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో రూ.4 వేల కోట్లతో పంట కాలువలు, మురుగు కాలువలు ఆధునీకీకరిస్తామని తెలిపారు. కోనసీమ ప్రాంతనీలో కోకో బోర్డు ఏర్పాటు చేయడానికి కేంద్రప్రభుత్వంతో సంప్రదిస్తామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా పనిచేయండి

(మొదటి పేజీ తరువాయి)
అన్ని విభాగాలు గుడ్ గవర్నెన్స్ నుంచి స్మార్ట్ గవర్నెన్స్‌కు మారాలని అన్నారు. ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) పరిధిలోని కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) ఏరియాను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలని ఆయన ఆదేశించారు.
హైదరాబాద్ మహానగరాన్ని కాలుష్య రహితంగా తీర్చిదిద్దేందుకు పూర్తిస్థాయి ప్రక్షాళన చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని సీఎం తెలిపారు. రాష్ట్రాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసుకునేందుకు ఇటీవల గ్లోబల్ సమ్మిట్ వేదికగా 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్' డాక్యుమెంట్‌ను విడుదల చేసినట్టు గుర్తు చేశారు. అందులో భాగంగా ఓఆర్ఆర్ లోపల ఉన్న క్యూర్ ఏరియాను అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఆ పరిధిలోని సిటీని 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 వార్డులుగా ఇప్పటికే పునర్ వ్యవస్థీకరించామని గుర్తు చేశారు. స్థానిక పరిపాలనను పట్టా లెక్కించాలనేదే తమ ఆలోచన అని ఆయన తెలిపారు. కోర్ అర్బన్ రీజియన్‌ను ప్రక్షాళన చేయాలనుకుంటున్నామని చెప్పారు. హైదరాబాద్ నగరంలో అత్యంత సంక్లిష్టమైన చెత్త నిర్వహణకు సంబంధించిన సమస్యను సమర్థవంతంగా అధిగమించాలని సూచించారు. సిటీలో కాలుష్య నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా సిటీలో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని ఆదేశించారు. చెరువులు, నాలాలను ఆక్రమణల నుంచి కాపాడుకోవాలని సూచించారు. క్యూఆర్ పరిధిలో డీజిల్ బస్సులు, ఆటోల స్థానంలో ఈవీ బస్సులు, ఆటోలను తీసుకొస్తామని చెప్పారు. జోనల్ కమిషనర్లు ప్రతీ రోజు ఫీల్డ్‌లో ఉండాల్సిందేననీ, జోన్ల వారీగా సంబంధిత సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత వారిదేనని స్పష్టం చేశారు. చెరువులు, నాలాలు, చెత్త డంపింగ్ ఏరియాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. నెలకు మూడు రోజులు శానిటేషన్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలనీ, రోడ్లపై ఎక్కడా చెత్త, గుంతలు కనిపించకుండా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించాలని ఆదేశించారు.

నెలకోసారి స్వయంగా సమీక్ష
క్యూర్ పరిధిలోని హోటల్స్‌లో ఫుడ్ సేఫ్టీ నిబంధనలు ఉల్లంఘించకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. క్యూర్ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలకు అందుబాటులో ఉన్న స్థలాన్ని కేటాయించి భవనాలు నిర్మించాలని కోరారు. అద్దె భవనాల నుంచి సొంత భవనాలకు కార్యాలయాలను తరలించాలని చెప్పారు. క్యూర్ పరిధిలోని 12 జోన్లలో చెరువులు, కుంటలు, నాలాలను పూర్తిగా మ్యాపింగ్ చేయాలని సూచించారు. ఆక్రమణలను తొలగించి వర్షాకాలంలో వరదలతో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పెద్ద చెరువులను గుర్తించి వాటిని పునరుద్ధరించి యాక్టివిటీ జోన్స్‌గా అభివృద్ధి చేయాలని సూచించారు. జనవరి నుంచి ప్రతి ఒక్కరూ ఫీల్డ్‌లో ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. నెలకోసారి స్వయంగా జోనల్ కమిషనర్లతో తాను సమీక్ష నిర్వహిస్తానని ఆయన తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్, సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శేషాద్రి, సెక్రెటరీ మాణిక్‌రాజ్, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, హెచ్ఎండబ్ల్యూఎస్ ఎమ్‌డీ అశోక్ రెడ్డి, హెచ్ఎమ్‌డీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ఎఫ్‌సీడీఏ కమిషనర్ శశాంక, హైడ్రా కమిషనర్ రంగనాథ్, జోనల్ కమిషనర్లు పాల్గొన్నారు.

టెక్నాలజీని వాడుకోవాలి
కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో ప్రజలకు మెరుగైన సేవలను అందించే దిశగా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. జనన, మరణ ధ్రువీకరణ, ట్రేడ్ లైసెన్సులు, ఇతర ధ్రువ పత్రాల జారీకి టెక్నాలజీని ఉపయోగించుకోవాలని తెలిపారు. తద్వారా ప్రజలకు పారదర్శక సేవలు అందించాలని తెలిపారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్లు, అపార్ట్‌మెంట్ అసోసియేషన్లతో కమ్యూనికేషన్ ఉండేలా చూసుకోవాలని అన్నారు. సుపరిపాలనతో పాటు స్మార్ట్ గవర్నెన్స్ దిశగా చర్యలు చేపట్టాలన్నారు. హైడ్రా, జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్ విభాగాలు నాలాల పూడిక తీత పనులు జనవరి నుంచి మొదలు పెట్టాలని అధికారులను ఆదేశించారు. క్యూర్ ఏరియాలో విభాగాల అధికారులను స్పెషల్ సీఎస్ సమన్వయం చేసుకుంటారని తెలిపారు. దోమల నివారణ, అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని, ప్రతీ పది రోజులకోసారి గార్బేజ్ క్లియరెన్స్ డ్రైవ్ నిర్వహించాలని జోనల్ కమిషనర్లకు సీఎం సూచించారు.

# కొత్త జిల్లాల ఏర్పాటుపై నోటిఫికేషన్ జారీ

(మొదటి పేజీ తరువాయి)
దీనివల్ల రాష్ట్రంలోని రెవెన్యూ డివిజన్లు, మండలాల సరిహద్దుల్లో మార్పులు జరిగాయి. కొత్త జిల్లాల ఏర్పాటుతో ఏపీలో మొత్తం జిల్లాల సంఖ్య 28కి పెరిగింది. ఈ మార్పులు బుధవారం నుంచి అమల్లోకి రానున్నాయి. అలాగే అన్నమయ్య జిల్లా కేంద్రంగా మదనపల్లి మారనుంది. ఈ మార్పుల ద్వారా జిల్లా పరిపాలన, రెవెన్యూ కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి అవకాశం ఉంటుందని ప్రభుత్వం అనుకుంటుంది. ఈ నిర్ణయం గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు సమగ్ర సేవలందించడానికి తీసుకున్నదాని ఏపీ ప్రభుత్వం పేర్కొంది. కొత్త జిల్లాల ఏర్పాటుతో పౌరుల సేవల చేరిక వేగవంతం అవుతుందని... రెవెన్యూ డివిజన్ల మార్పులు, చేర్పులు స్థానిక అధికారుల ప్రవర్తనను మరింత సమర్థవంతంగా చేస్తాయని భావిస్తోంది. తుది నోటిఫికేషన్ ప్రకారం, రేపటి నుంచి కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల సరిహద్దుల మార్పులు అధికారికంగా అమల్లోకి రానున్నాయి. ప్రజలు, స్థానిక సంస్థలు, అధికారులు అన్ని విధాలుగా ఈ మార్పులకు అనుగుణంగా తమ కార్యక్రమాలను సర్దుబాటు చేసుకోవాల్సి ఉంది. ఈ కొత్త ఏర్పాట్లు ఏపీలో పరిపాలనలో మరింత సమర్థత, ప్రజల చేరికలో సౌలభ్యం, స్థానిక అభివృద్ధికి దోహదపడతాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ఏపీలో కొత్త జిల్లాల ఏర్పాటుతో ప్రజలకు సమగ్ర సేవలు, వేగవంతమైన పరిపాలన, వనరుల సమర్థవంతమైన వినియోగం అందించగలిగే అవకాశాలు పెరుగుతాయని ఏపీ సర్కార్ అనుకుంటుంది. మార్పుల్లో నందిగామ మండలాన్ని పలాస రెవెన్యూ డివిజన్ నుంచి టెక్కలి రెవెన్యూ డివిజన్‌కు మార్చారు. సామర్లకోట మండలాన్ని కాకినాడ డివిజన్ నుంచి పెద్దపురం డివిజన్‌కు మారుస్తూ ఏపీ సర్కార్ కీలక మార్పులు చేసింది. అలాగే, పాడేరు కేంద్రంగా అల్లూరి సీతారామరాజు జిల్లా రీస్ట్రక్చర్ చేయడం, పెనుగొండను వాసవీ పెనుగొండుగా మార్చడం వంటి మార్పులు కూడా నోటిఫికేషన్‌లో చేర్చింది. అనకాపల్లి జిల్లాలో అడ్డరోడ్డు జంక్షన్ రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటు చేయడం, అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మండలాల సరిహద్దులను మార్చడం ద్వారా స్థానిక పరిపాలన మరింత సులభతరం అవుతుందని కూటమి ప్రభుత్వం భావించింది.

# ఏపీ గ్రూప్-2 అభ్యర్థులకు భారీ ఊరట

(మొదటి పేజీ తరువాయి)
ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) జారీ చేసిన గ్రూప్-2 నోటిఫికేషన్‌పై పలువురు అభ్యర్థులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ప్రధానంగా మహిళలు, దివ్యాంగులు, మాజీ సైనికులు (ఎక్స్-సర్వీస్‌మెన్), క్రీడాకారులకు కేటాయించిన ప్రత్యేక రిజర్వేషన్ పాయింట్లు నిబంధనల ప్రకారం లేవని పిటిషనర్లు ఆరోపించారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా రిజర్వేషన్ రోస్టర్‌ను సరిచేసి, పాత నోటిఫికేషన్‌ను రద్దు చేసి కొత్తది జారీ చేయాలని కోరారు.
దీనిపై సమగ్ర విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం.. పిటిషనర్ల వాదనలను తోసిపుచ్చుతూ తీర్పు వెలువరించింది. అన్ని పిటిషన్లను కొట్టివేయడంతో నియామక ప్రక్రియకు మార్గం సుగమమైంది. ఇప్పటికే గ్రూప్-2 ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలు పూర్తయిన నేపథ్యంలో, ఈ తీర్పు అభ్యర్థుల్లో కొత్త ఆశలు రేకెత్తించింది. రోస్టర్ పాయింట్ల వివాదంతో నియామకాలు ఎక్కడ ఆగిపోతాయోనని ఆందోళన చెందుతున్న అభ్యర్థులకు ఈ తీర్పు ఊరటనిచ్చింది. న్యాయపరమైన చిక్కులు తొలగిపోవడంతో ఏపీపీఎస్సీ తదుపరి నియామక ప్రక్రియను వేగవంతం చేసే అవకాశం ఉంది.

# ఢిల్లీ గగనతలంపై సుదర్శన చక్రం..

(మొదటి పేజీ తరువాయి)
ఈ గగనతల రక్షణ వ్యవస్థను 'సుదర్శన చక్ర %-% ఫర్ ఢిల్లీ' అనే ఫ్రేమ్‌వర్క్‌లో భాగంగా పైలట్ ప్రాజెక్ట్‌గా అమలు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా దేశ రాజధాని చుట్టూ సుమారు 30 కిలోమీటర్ల పరిధిలో ఎటువంటి గగనతల ముప్పు ఎదురైనా వెంటనే గుర్తించి, అడ్డుకునే సామర్థ్యం ఈ వ్యవస్థకు ఉంటుంది. డ్రోన్లు, మిసైళ్లు, శత్రు యుద్ధవిమానాల నుంచి వచ్చే ప్రమాదాలను ముందే గుర్తించి నిర్వీర్యం చేయడమే దీని ప్రధాన లక్ష్యం.ఈ అత్యాధునిక ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను డీఆర్‌డీవో స్వదేశీ సాంకేతికతతో అభివృద్ధి చేసింది. దీని అంచనా వ్యయం సుమారు రూ.5,181 కోట్లుగా పేర్కొంటున్నారు. ఇటీవల కాలంలో డ్రోన్ల ద్వారా దాడులు, గగనతల ముప్పులు పెరుగుతున్న నేపథ్యంలో దేశ రాజధాని భద్రతపై కేంద్రం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.
ఇదిలా ఉండగా, భారత సైనిక సామర్థ్యాలను మరింత బలోపేతం చేసే దిశగా రక్షణ మంత్రిత్వశాఖ తాజాగా రూ.79 వేల కోట్ల విలువైన ఆయుధ సామగ్రి కొనుగోళ్లకు ఆమోదం తెలిపింది. ఈ పెద్ద ప్యాకేజీలో భాగంగానే ఢిల్లీకి సంబంధించిన ఈ గగనతల రక్షణ వ్యవస్థకు కూడా అంగీకారం తెలిపినట్లు సమాచారం.గమనించాల్సిన విషయం ఏమిటంటే, ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలోనే ప్రధాని నరేంద్ర మోదీ 'సుదర్శన చక్ర' వ్యవస్థ గురించి ప్రస్తావించారు. దేశంలోని వ్యూహాత్మకంగా కీలకమైన ప్రాంతాలు, పౌర కేంద్రాలు, జాతీయ ప్రాముఖ్యత కలిగిన ప్రాంతాలను గగనతల దాడుల నుంచి రక్షించేలా బహుళ అంచెల రక్షణ కవచాన్ని ఏర్పాటు చేయడమే ఈ ప్రాజెక్ట్ లక్ష్యమని అప్పుడే ప్రకటించారు.ఈ వ్యవస్థలో భాగంగా శత్రు క్షిపణులు, యుద్ధవిమానాలను గుర్తించే అధునాతన రాడార్ వ్యవస్థలు, వాటిని మధ్యలోనే కూల్చివేసే ఇంటర్‌సెప్టర్లు, అలాగే సైబర్ యుద్ధాన్ని ఎదుర్కొనే సామర్థ్యం కూడా ఉండనుంది. డీఆర్‌డీవో, ప్రైవేట్ రక్షణ సంస్థలు, భారత సైన్యం కలిసి ఈ భారీ ప్రాజెక్ట్‌ను అమలు చేయడానికి ఇప్పటికే ప్రాథమిక సన్నాహాలు ప్రారంభించినట్లు సమాచారం. మొత్తంగా చూస్తే, ఢిల్లీ గగనతల భద్రతను ఇనుమడింపజేసే దిశగా సుదర్శన చక్ర ప్రాజెక్ట్ దేశ రక్షణ రంగంలో మరో కీలక మైలురాయిగా నిలవనుందని రక్షణ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# పుతిన్ నివాసంపై డ్రోన్ల దాడి

(మొదటి పేజీ తరువాయి)
ఈ దాడిపై కచ్చితంగా ప్రతీకార చర్య తీసుకుంటామని ప్రతిన చేశారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపేందుకు ప్రస్తుతం శాంతి ప్రణాళికపై చర్చలు జరుగుతున్న తరుణంలో ఈ ఘటన మాస్కో వైఖరిని ప్రభావితం చేసే అవకాశం వుందని, కచ్చితంగా దీనిపై సమీక్ష వుంటుందని లావ్‌రోవ్ చెప్పారు. చర్చల నుండి బయటకు రాబోమని, అయితే తమ వైఖరిని సమీక్షించుకుంటామని చెప్పారు. అయినా ఇలాంటి నిర్లక్ష్యపూరితమైన, బాధ్యతారాహిత్య చర్యలకు సమాధానం చెప్పకుండా ఎలా వదిలివేస్తామని ప్రశ్నించారు. ఇది 'ప్రభుత్వ ఉగ్రవాదం' కిందకు వస్తుందని చెప్పారు. అయితే ఈ దాడి జరిగిన సమయంలో పుతిన్ ఆ నివాసంలో వున్నారా లేదా అనేది స్పష్టం కాలేదు.ఈ దాడి గురించి పుతిన్ స్వయంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు సోమవారం ఫోన్ చేసి చెప్పారు. ఈ విషయం తెలియగానే ట్రంప్ దిగ్భ్రాంతికి గురయ్యారని క్రెమ్లిన్ విదేశాంగ విధాన సహాయకుడు యురి యుష్కొవ్ వ్యాఖ్యానించారు. ఉక్రెయిన్ డ్రోన్ దాడిని ట్రంప్ ఖండించారు. 'అత్యంత సున్నితమైన సమయంలో జరిగిన ఘటన' అంటూ ఈ దాడి తనకు తీవ్ర ఆగ్రహాన్ని కలగచేసిందన్నారు.వైట్‌హౌస్ వెలుపల ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహుతో కలిసి ట్రంప్ మాట్లాడారు. కాగా ఇదంతా అసత్యమని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ వ్యాఖ్యానించారు.

**తీవ్రంగా ఆందోళన కలిగించింది : మోడీ**
పుతిన్ నివాసంపై దాడి వార్త తమకు తీవ్రంగా ఆందోళన కలిగించిందని ప్రధాని నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం జరుగుతున్న దౌత్య ప్రయత్నాలు శాంతిని నెలకొల్పే దిశగా సుస్థిర బాటను వేస్తున్నాయన్నారు. ఈ దశలో ఈ ప్రయత్నాలపైనే అందరూ దృష్టి పెట్టాల్సి వుందని అన్నారు. అంతేకానీ ఆ శాంతి ప్రక్రియకు విఘాతం కలిగించే దిశగా ఎలాంటి చర్యలు తీసుకోరాదన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు.

## బంగ్లాదేశ్ తొలి మహిళా ప్రధాని ఖలీదా కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)
చికిత్స పొందారు. ఆమెకు శాశ్వత పేస్‌మేకర్‌ను అమర్చారు. గుండెకు సంబంధించిన సమస్య కారణంగా ఖలీదాకు గతంలో స్టెంట్ వేశారు. ఖలీదా మరణవార్తను బీఎన్‌పీ సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్‌లో తెలియజేసింది. ప్రార్థనల అనంతరం ఉదయం 6 గంటలకు ఆమె కన్నుమూశారని వెల్లడించింది.
ఆమె ఆత్మ శాంతి కోసం ప్రజలంతా ప్రార్థించాలని కోరింది. బ్రిటీష్ ఇండియాలోని అవిభక్త దినాజ్‌పూర్ జిల్లాలో భాగమైన జల్పాయిగురిలో ఖలీదా జియా జన్మించారు. ఆమెకు కుమారుడు తారిక్ రెహ్మాన్, కోడలు జుబైదా రెహ్మాన్, మనుమరాలు జైమా రెహ్మాన్ ఉన్నారు. ఆరోగ్యం సహకరించక పోయినప్పటికీ వచ్చే సంవత్సరం జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో ప్రచారం చేస్తానని ఆమె ఇటీవల హామీ ఇచ్చారు. లండన్‌లో ఆధునిక వైద్య చికిత్స పొందిన తర్వాత ఢాకా వచ్చిన ఖలీదా ఎవర్‌కేర్ ఆస్పత్రిలో తరచూ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. 17 సంవత్సరాల పాటు స్వీయ ప్రవాస జీవితం గడిపిన అనంతరం ఆమె కుమారుడు తారిక్ రెహ్మాన్ ఇటీవలే స్వదేశానికి చేరుకున్నారు. అయితే బంగ్లాదేశ్ ప్రధానిగా పదవిని చేపట్టిన తొలి మహిళ ఖలీదాయే. 1960లో ఆమె జియావుర్ రెహ్మాన్‌ను వివాహం చేసుకున్నారు. ఆయన 1977లో దేశాధ్యక్షుడు అయ్యారు. 1981లో జరిగిన సైనిక కుట్రలో జియావుర్ హత్యకు గురైన తర్వాత క్రియాశీలక రాజకీయాలలోకి ఖలీదా ప్రవేశించారు. 1984లో బీఎన్‌పీ ఛైర్‌పర్సన్ అయ్యారు. 1991లో ప్రతిపక్షాల విజయానికి ఆమె నేతృత్వం వహించి బంగ్లాదేశ్ తొలి మహిళా ప్రధానమంత్రి అయ్యారు. 1991 నుంచి 1996 వరకూ, 2001 నుంచి 2006 వరకూ ఆమె ప్రధాని పదవిని నిర్వహించారు. అయితే అవినీతి ఆరోపణల కారణంగా ఆమె సుదీర్ఘ కాలం జైలు జీవితం గడపాల్సి వచ్చింది. గత ఏడాదే ఆమె గృహ నిర్బంధం నుంచి విడుదలయ్యారు

# అక్రిడిటేషన్ల గడువు మరో 2నెలలు పొడిగింపు
### జీవో 252తో జర్నలిస్టులకు అన్యాయం
### మంత్రి పొంగులేటిని కలిసిన యూనియన్ నేతలు



**హైదరాబాద్డిసెంబర్, 30, ( రిపబ్లిక్ న్యూస్) :** అక్రిడిటేషన్‌ల విషయంలో ప్రభుత్వం విడుదల చేసిన జీవో 252తో తమకు అన్యాయం జరుగుతుందని డెస్క్ జర్నలిస్టులు గడిచిన వారం రోజులుగా ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ క్రమంలో డెస్క్ జర్నలిస్టులకు అన్యాయం జరగకుండా చూడాలని కోరుతూ.. టీడబ్ల్యూజేఎఫ్, డీజేఎఫ్టీ నేతలు మంగళవారం సమాచార, ప్రసార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిశారు. డెస్క్ జర్నలిస్టులకు గతంలో లాగే అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని, జీవో 252 ని సవరించాలని మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకెళ్లారు. స్పోర్ట్స్, కల్చరల్, ఫీచర్ ప్రతినిధులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని ఫెడరేషన్ నేతలు విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టు సంఘాల వినతిపై మంత్రి పొంగులేటి కూడా సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.రిపోర్టర్లతోపాటు డెస్క్ జర్నలిస్టులకు అన్ని సౌకర్యాలు ఉంటాయని, డెస్క్ జర్నలిస్టులు ఎలాంటి అపోహలు పడొద్దని ఆయన చెప్పినట్లు తెలిసింది. త్వరలోనే జర్నలిస్టు సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి, వారి అపోహలను తొలగించే ప్రయత్నం చేస్తానని కూడా చెప్పినట్లు సమాచారం. జర్నలిస్టులకు ఇబ్బంది లేకుండా జీవో 252ను సవరిస్తామని మంత్రి చెప్పనట్లు తెలుస్తోంది. ఇదిలావుంటే నోటిఫజకేషన్ త్వరాలో వెలువడనున్న తరుణంలో ఆలస్యం కాకుండా ప్రస్తుతం ఉన్న అక్రిడేషన్ల గడవును మరో రెండు నెలలు పెంచారు. ఈ మేరకు సమాచారశాఖ ప్రకటన విడుదల చేసింది. ఫిబ్రవరి 28 వరకు గడువు పొడిగిస్తూ సమాచారశాఖ కమిషనర్ ప్రియాంక ప్రకటన విడుదల చేశారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన వాహనం
# మహిళ దుర్మరణం..





**ఓబులవారిపల్లి డిసెంబర్ 30 రిపబ్లిక్ న్యూస్.**
రైల్వే కోడూరు మండలం సెట్టిగుంట పంచాయతీ కడప చెన్నై జాతీయ రహదారి ఆర్టీసీ బస్ స్టాప్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం మంగళవారం ఉదయం సుమారు 7 గంటల 20 నిమిషాల సమయంలో జరిగినట్లు తెలిసింది, ఈ దుర్ఘటనలో మహిళ అక్కడికక్కడే చనిపోగా ఒకరు తీవ్రగాయాలతో బయటపడ్డారు స్థానికుల కథనం మేరకు వివరాల్లోకి వెళితే ద్విచక్ర వాహనంపై భార్యాభర్తలు రేణిగుంట వైపు వెళు తుండగా గుర్తు తెలియని వాహనం వారిని ఢీ కొట్టి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది ఆ సమయంలో విపరీతమైన పొగ మంచు కప్పబడి ఉండడంతో వచ్చి పోయే వాహనాల వెలిగే లైట్లు తప్ప ఇంకేమి సరిగా కనిపించక పోవడం వల్ల ఈ దుర్ఘటన జరిగిందని ఎక్సిడెంట్ చేసిన వాహనం లారిలా ఉందని నిలపకుండా పారిపోయాడని ఆ వాహనాన్ని గుర్తించలేక పోయమని స్థానికులు అన్నారు చనిపోయిన మహిళ వయసు సుమారు 36 సంవత్సరాలు ఉంటుందని గాయపడ్డ వ్యక్తికి సుమారు 45 సంవత్సరాలు ఉంటుందన్నారు వివరాలు తెలియాల్సి ఉంది.

## కర్నూలు జిల్లాలో శాంతిభద్రతలు అదుపులోనే
### నేరాల నియంత్రణకు పోలీసులు కఠిన చర్యలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్




**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 30)**
కర్నూలు జిల్లాలో శాంతిభద్రతల పరిస్థితి పూర్తిగా అదుపులో ఉందని, నేరాలను నియంత్రించేందుకు జిల్లా పోలీసులు కఠినంగా పనిచేస్తున్నారని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన 2025 సంవత్సరానికి సంబంధించిన నేర గణాంకాల వివరాలను వెల్లడించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో నేరాల నివారణకు గట్టి చర్యలు తీసుకుంటున్నామని, ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో కర్నూలు అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, కర్నూలు డీఎస్పీ జె. బాబు ప్రసాద్, స్పెషల్ బ్రాంచ్ సీఐ మధుసుధన్ రావు, డీసీఆర్‌బీ సీఐ గుణశేఖర్ బాబు, మహిళా పీఎస్ సీఐ రామయ్యానాయుడు, కర్నూలు నాల్గవ పట్టణ సీఐ విక్రమసింహ, టూ టౌన్ సీఐ నాగరాజా రావు, త్రీ టౌన్ సీఐ శేషయ్య, కర్నూలు తాలూకా సీఐ తేజా మూర్తి, ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దీన్ పాల్గొన్నారు.

## జి జి హెచ్ లో హాస్పిటల్ డైట్ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశం
### రోగులకు పరిశుభ్రమైన, పోషకాహారం అందించడంపై సమీక్ష డా. కె. వెంకటేశ్వర్లు



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 30)**కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో హాస్పిటల్ డైట్ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశం మంగళవారం మధ్యాహ్నం ఆసుపత్రి అడిషనల్ డీఎంఈ – సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు అందిస్తున్న ఆహారం పరిశుభ్రంగా, పోషకంగా, సమతుల్యంగా ఉండేలా తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. ప్రస్తుత డైట్ సరఫరా వ్యవస్థ, ఆహార నాణ్యత, పరిమాణం, పంపిణీ విధానాలపై కమిటీ సభ్యులు సమీక్ష నిర్వహించారు.డైట్ సేవల పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని, రోగుల ఆరోగ్యానికి అనుగుణంగా ఆహార ప్రమాణాలు కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని డా. వెంకటేశ్వర్లు తెలిపారు. అలాగే ప్రస్తుత డైట్ కాంట్రాక్టర్ ఒప్పందం 15 ఫిబ్రవరి 2026తో ముగియనున్న నేపథ్యంలో, 16 ఫిబ్రవరి 2026 నుంచి అమల్లోకి వచ్చే కొత్త డైట్ టెండర్ల ఏర్పాటుకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు.డైటరీ విభాగం సూపరింటెండెంట్, సీఎస్ఆర్ఎంఓ మరియు డైటీషియన్ పర్యవేక్షణలో నేరుగా పనిచేస్తుండటంతో, రోగుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ముందుకెళ్లాలని సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో కమిటీ సభ్యులు డా. పి. పద్మజ, డా. డి. శ్రీరాములు, డా. ఎస్. శ్రీలత, డా. ఎస్. సావిత్రి, డా. మధుసూదన్ రెడ్డి, డా. ఎం.వి. కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


## జనవరి, 1,1,2026,నూతన సంవత్సరం శుభాకాంక్షలు





**కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 30, ( రిపబ్లిక్ న్యూస్)**మంగళవారం రోజునకర్నూల్ టౌన్ వైయస్సార్ పార్టీ నగర అధ్యక్షుడుకి మరియుజిల్లా,ఉపాధ్యక్షుడుకిఅహ్మద్ అలీ ఖాన్ కి జనవరి, 1.1. 2026. నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన,ముజమిల్ ఖాన్ కొత్తపేట మున్న తెలిపారు

# వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు



**చిప్పగిరి, డిసెంబర్, 30, ( రిపబ్లిక్ న్యూస్)**
చిప్పగిరి మండల కన్వీనర్ జూటూరు మారయ్య దంపతులు మంగళవారం ప్రజలకు వైకుంఠ ఏకాదశి శు భాకాంక్షలు తెలిపారు,కలియుగ ప్రత్యక్ష దైవం అయినా శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం జరిగింది, అదేవిధంగా రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి. ఆయురారోగ్యాలతో ఉండాలని. ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.వైకుంఠ ఏకాదశి విశిష్టతఉత్తరాయణానికిఏడాదికి 24 ఏకాదశులు వస్తాయి. సూర్యుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశినే వైకుంఠ ఏకాదశి లేదా ముక్కోటి ఏకాదశి అంటారు. సూర్యుడు ధనుస్సులో ప్రవేశించిన అనంతరం మకర సంక్రమణం వరకు జరిగే 'మార్గం' మధ్య ముక్కోటి ఏకాదశి వస్తుంది. ఈ రోజున వైకుంఠ వాకిళ్ల తెరుచుకొని ఉంటాయని వైష్ణవాలయాలలో గల ఉత్తర ద్వారం దగ్గర భక్తులు తెల్లవారుజామునే భగవద్దర్శనార్థం వేచి ఉంటారు. ఈ రోజు మహావిష్ణువు గరుడ వాహనారూఢుడై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగివచ్చి భక్తులకు దర్శనమిస్తాడు కనుక దీనికి ముక్కోటి ఏకాదశి అనే పేరు వచ్చిందంటారు. ఈ ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏకాదశులతో సమమైన పవిత్రతను సంతరించుకున్నందువల్ల దీన్ని ముక్కోటి ఏకాదశి అంటారని కూడా చెబుతారు. ముక్కోటి ఏకాదశి నాడే హాలాహలం, అమృతం రెండూ పుట్టాయి. ఈ రోజునే శివుడు హాలాహలం మింగాడు. మహాభారత యుద్ధంలో భగవద్గీతను కృష్ణుడు అర్జునునికి ఇదే రోజున ఉపదేశించాడని విశ్వాసం ఉంది.ఈ రోజున వైష్ణవ ఆలయాల్లో ప్రత్యేక పూజలు, హోమాలు, ప్రవచనాలు, ప్రసంగాలు ఉంటాయి. ఈ రోజున ముఖ్యమైనవి ఉపవాసం, జాగరణ. అటు తర్వాత జపం, ధ్యానం.విష్ణుపురాణం ప్రకారం ఇద్దరు రాక్షసులు తనకు వ్యతిరేకంగా ఉన్నా మహావిష్ణువు వారి కోసం తన వైకుంఠ ద్వారాలను తెరిచాడనీ, తమ కథ విని, వైకుంఠ ద్వారం గుండా వస్తున్న విష్ణు స్వరూపాన్ని చూసిన వారికి వైకుంఠం ప్రవేశం కల్పించాలనీ వారు కోరారు. అందుచేతనే ఆ రోజును వైకుంఠ ద్వారాన్ని తలపించే విధంగా వైష్ణవ ఆలయాల్లో ద్వారాలను ఏర్పాటు చేస్తారు. మామూలు రోజుల్లో దేవాలయాల ఉత్తర ద్వారాలు మూసి ఉంచుతారు. కానీ ఈ రోజు భక్తులు ఆ ఉత్తరద్వారం గుండా వెళ్ళి దర్శనం చేసుకొంటారు. తిరుపతిలో కూడా ఈ రోజును వైకుంఠద్వారం పేరిట ఉన్న ప్రత్యేక ద్వారాన్ని తెరిచి ఉంచుతారు అని తెలిపారు.

## రూ.10.33 లక్షల విలువైన 126 కేజీల గంజాయి ధ్వంసం
### డీజీపీ ఆదేశాలతో కర్నూలులో భారీగా గంజాయి దహనం







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 30)**
ఆంధ్రప్రదేశ్ డీజీపీ ఆదేశాల మేరకు, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ పర్యవేక్షణలో మంగళవారం కర్నూలు జిల్లాలో భారీగా గంజాయిని ధ్వంసం చేశారు.
ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా మాట్లాడుతూ, కర్నూలు జిల్లా పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదు అయిన 27 కేసులకు సంబంధించిన 126 కేజీల గంజాయిని కర్నూలు నగర సమీపంలోని దిన్నేదేవరపాడు వద్ద ఉన్న జిల్లా పోలీస్ ఫైరింగ్ రేంజ్ ప్రాంతంలో ఎక్సైజ్, రెవెన్యూ అధికారుల సమక్షంలో ధ్వంసం చేసినట్లు తెలిపారు.పెండింగ్‌లో ఉన్న ఈ గంజాయి ప్రాపర్టీని కోర్టు మెజిస్ట్రేట్ అనుమతితో, ఎన్ డి పి ఎస్ యాక్ట్ ప్రకారం ప్రోసిడింగ్స్ నిర్వహించి, పంచనామా చేసి దహనం చేయడం జరిగిందని ఆయన వివరించారు. దహనం చేసిన గంజాయి విలువ రూ.10 లక్షల 33 వేలుగా అంచనా వేశామని తెలిపారు. జిల్లాలో గంజాయి అక్రమ రవాణా, వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు చేపడుతున్నామని అడిషనల్ ఎస్పీ స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ అడిషనల్ ఎస్పీ సుధీర్ బాబు, కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్, ఎక్సైజ్ డీఎస్పీ రామకృష్ణా రెడ్డి, నోడల్ ఆఫీసర్ సీఐ గుణశేఖర్ బాబు, సీఐలు తేజమూర్తి, విక్రమసింహ, శేషయ్య, నాగరాజారావు, ఇతర ఎస్సైలు పాల్గొన్నారు.

## 50 ఏళ్లు నిండిన శానిటేషన్ కార్మికులను కొనసాగించాలి
### హైకోర్టు తీర్పు అమలు చేయాలని ఏఐటీయూసీ డిమాండ్



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 30)**
50 సంవత్సరాలు దాటిన శానిటేషన్ కార్మికులను తొలగించరాదని, హైకోర్టు ఇచ్చిన తీర్పును తక్షణమే అమలు చేయాలని ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) డిమాండ్ చేసింది. ఈ మేరకు నేడు మధ్యాహ్నం 12 గంటలకు ప్రభుత్వ వైద్యశాలలోని మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎస్. ము. నెప్ప మాట్లాడుతూ, 2025 సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ హాస్పిటళ్లలో శానిటేషన్ సేవల టెండర్‌ను దక్కించుకున్న పద్మావతి ఏజెన్సీ కాంట్రాక్టర్ భాస్కర్ నాయుడు రాయలసీమ జోన్ పరిధిలోని మెడికల్ కాలేజీలు, ప్రభుత్వ ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రుల్లో పనిచేస్తున్న 50 సంవత్సరాలు దాటిన శానిటేషన్ కార్మికులను తొలగిస్తామని ప్రకటించారని తెలిపారు.
టెండర్ నిబంధనల్లో 50 సంవత్సరాల వయోపరిమితి, 8వ తరగతి విద్యార్హత వంటి షరతులు విధించడం వల్ల గత 10%-%15 సంవత్సరాలుగా సేవలందిస్తున్న కార్మికులు ఉపాధిని కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిబంధనలు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ నియామక విధానాలకు విరుద్ధమని పేర్కొంటూ, గత నెల 18వ తేదీన ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు జే. రాజారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, కార్మికులను తొలగించరాదని కోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు.
హైకోర్టు తీర్పు ప్రకారం రెండు వారాల్లో సంబంధిత వైద్య అధికారులకు తీర్పు ప్రతులు అందజేయాలని, నాలుగు వారాల్లో కాంట్రాక్టర్లు సమస్యను పరిష్కరించాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ మేరకు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ( డి ఎం ఈ), ప్రిన్సిపల్ సెక్రటరీ, ఏపీ ఎంఎస్‌డీ ఎండీకి తీర్పు ప్రతులు అందజేసినట్లు పేర్కొన్నారు.
కావున హైకోర్టు ఆదేశాలను పరిగణలోకి తీసుకుని, పద్మావతి ఏజెన్సీ కాంట్రాక్టర్ వెంటనే తొలగించిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే జీవో నంబర్ 38 ప్రకారం శానిటేషన్ కార్మికులకు నెలకు రూ.18,600, సూపర్వైజర్లకు రూ.21,000 వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ, రెండు జతల యూనిఫామ్‌లు ఇవ్వాలని, జీతాల్లో కోత విధించిన మొత్తాన్ని వచ్చే నెల జీతాల్లో కలిపి చెల్లించాలని, ప్రతి నెల 10వ తేదీలోపు జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనియెడల హైకోర్టు ఇచ్చిన గడువు ముగిసిన అనంతరం రాయలసీమలోని కర్నూలు, అనంతపురం, నంద్యాల, తిరుపతి జిల్లాల శానిటేషన్ కార్మికులను సమీకరించి పెద్ద ఎత్తున నిరసనలు, ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.
ఈ పత్రికా విలేకరుల సమావేశంలో మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. బాలు నాయక్, బ్రాంచి నాయకులు సురేష్, యూనియన్ నాయకులు ఎస్. నాగరాజు, పి. ప్రణీత్, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు మనోహర్ మాణిక్యం, కర్నూలు నగర కార్యదర్శి జి. చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి టి. రామాంజనేయులు, కార్మికులు శ్రీరాములు, ప్రియాంక, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ కమ్యూనిస్టు సదస్సును జయప్రదం చేయండి
### జనవరి 5న కర్నూలులో రాయలసీమ జిల్లాల ఏఐవైఎఫ్ సదస్సు
#### ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష-కార్యదర్శులు శ్రీరాములు, శ్రీనివాసులు పిలుపు



**కర్నూలు ప్రతినిధి**
**(రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 30)**
జనవరి 5వ తేదీన అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాయలసీమ జిల్లాల యంగ్ కమ్యూనిస్టుల సదస్సును విజయవంతం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీరాములు, జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు యువతకు పిలుపునిచ్చారు.
బుధవారం స్థానిక సీఆర్ భవన్లో ఏఐవైఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం నగర కార్యదర్శి బిసన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న శ్రీరాములు, శ్రీనివాసులు మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించడమే లక్ష్యంగా 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఏర్పడిందని గుర్తుచేశారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో అనేక కుట్ర కేసులను ఎదుర్కొంటూ, అనేకమంది యువ కమ్యూనిస్టులు నిర్బంధాలు అనుభవించి, ప్రాణత్యాగాలు చేసిన గొప్ప చరిత్ర సిపిఐదని అన్నారు.
భగత్ సింగ్ నాయకత్వంలో హిందూస్థాన్ సోషలిస్టు రిపబ్లిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేశ సంపద దేశ ప్రజలకే చెందాలనే నినాదంతో యువత పోరాడి స్వాతంత్ర్యం సాధించిందని చెప్పారు. స్వాతంత్రానంతరం యువత కోసం పరిశ్రమలు, విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధనకు జరిగిన పోరాటాల ఫలితంగానే ప్రభుత్వ రంగ సంస్థలు ఏర్పడ్డాయని తెలిపారు.
అయితే, నేడు అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మతం పేరుతో ప్రజల మధ్య, ముఖ్యంగా యువత మధ్య విభజన సృష్టిస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తూ దేశాన్ని నిరుద్యోగ భారతదేశంగా మారుస్తోందని విమర్శించారు.
ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ, ఉపాధి హక్కుల సాధన లక్ష్యంగా, సిపిఐ శతజయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా జనవరి 5న కర్నూలు నగరంలో యంగ్ కమ్యూనిస్టు సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.
ఈ సదస్సుకు ఏఐవైఎఫ్ జాతీయ అధ్యక్షులు రోషన్ కుమార్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య గుజ్జుల ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. బీజేపీ మతోన్మాదానికి వ్యతిరేకంగా, స్వాతంత్ర్య పోరాట అమరవీరుల స్ఫూర్తితో భవిష్యత్ ఉద్యమ కార్యచరణ రూపొందించడమే ఈ సదస్సు లక్ష్యమని చెప్పారు.
జిల్లాలోని యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రాజీవ్, జిల్లా సమితి సభ్యులు రాజు, నగర నాయకులు చంటి, శ్రీకాంతు, కృష్ణ చిన్న తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే జి వి ప్రసాద్ మృతి -నివాళులు అర్పించిన కోరముట్ల.

ఓబులవారిపల్లిడిసెంబర్ 30రిపబ్లిక్ న్యూస్.
రైల్వే కోడూరు కాంగ్రెస్ పార్టీ మాజీ శాసనసభ్యులు డాక్టర్ గుంటి వెంకటేశ్వర ప్రసాద్ మృతి చెందారు,మంగళవారం ఆయన తిరుపతిలో ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆకస్మికంగా మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న వైయస్ ఆర్ సి పి అధికార ప్రతినిధి,వై ఎస్ ఆర్ సి పి మాజీ శాసన సభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అయనభౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను కలిసి సానుభూతిని ప్రగాఢసంతాపాన్నితెలియ జేశారు, ఓబులవారిపల్లి మండల వై ఎస్ ఆర్ సి పి పార్టీ కన్వీనర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి, చిట్వేలి మండల వై ఎస్ ఆర్ సి పి కన్వీనర్ శ్రీనివాసులు, ఓబులవారిపల్లి మాజీ సర్పంచి గంగనగారిసుబ్రమణ్యంరెడ్డి గుంటి ప్రసాద్ మృతికి సంతాపాన్ని తెలియజేసారు.



కాంగ్రెస్ పార్టీ రైల్వే కోడూరు నియోజకవర్గ కన్వీనర్ గోశాల దేవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శాంతయ్య, జి వి ప్రసాద్మృతికి సంతాపాన్ని సానుభూతిని తెలిపారు గుంటి ప్రసాద్ 1999 లో కోడూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యే గ పోటీ చేసి ఓడిపోయి 2004 లో గెలిచారు

చిట్వేల్: అనారోగ్యంతో తిరుపతి ప్రైవేట్ ఆసుపత్రి నందు చికిత్స పొందుతూ ఈరోజు మధ్యాహ్నం అకస్మాత్తుగా మృతి చెందిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గుంటి వెంకటేశ్వర ప్రసాద్ గారి భౌతికయానికి పూలమాలవేసి నివాళు అర్పించి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేసిన వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి %d%నియోజకవర్గం ఇంచార్జి %d%మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు గారులి ఈ కార్యక్రమంలో చిట్వేల్ మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి, ఓబులవారిపల్లి మండల కన్వీనర్ సాయి కిషోర్ రెడ్డి, శంకర్ రెడ్డి,కోడూరు ఉపసర్పంచ్ శివసాయి, మలిశెట్టి వెంకటరమణ, రమణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# నగర స్వచ్ఛతకు పారిశుద్ధ్య కార్మికులే మూలస్తంభం

## పనితీరు మెరుగుపడితేనే స్వచ్ఛమైన కర్నూలు సాధ్యం : నగరపాలక సంస్థ మేనేజర్ యన్. చిన్నరాముడు





కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 30)
కర్నూలు నగర స్వచ్ఛతలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర అత్యంత కీలకమని నగరపాలక సంస్థ మేనేజర్ యన్. చిన్నరాముడు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించిన సామర్థ్యం పెంపు శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.
స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కర్నూలు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో, వాష్ ఇన్స్టిట్యూట్, సహాస్ సంస్థల సహకారంతో 4వ, 5వ శానిటేషన్ డివిజన్లకు చెందిన పారిశుద్ధ్య కార్మికులకు ఈ



శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా తడి, పొడి, ప్రమాదకర వ్యర్థాలను వేరు చేసే విధానం, పని ప్రదేశంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, రక్షణ పరికరాల వినియోగం, ప్రథమ చికిత్స కిట్ ఉపయోగం వంటి అంశాలపై విస్తృత అవగాహన కల్పించారు. అలాగే నమస్తే కార్యక్రమం, పారిశుద్ధ్య కార్మికులకు అందుబాటులో ఉన్న సంక్షేమ పథకాలను వివరించారు.
కార్యక్రమంలో పాల్గొన్న కార్మికులకు శిక్షణ పూర్తి చేసిన సర్టిఫికెట్లు, వస్త్రపు సంచులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, కోఆర్డినేటర్ జగదీష్, అబును, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మాచాపురం అంగన్వాడీ కేంద్రం పనితీరుపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి

## విధులు సక్రమంగా నిర్వహించకపోతే చర్యలు తప్పవు

### అంగన్వాడీ టీచర్‌ను హెచ్చరించిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 30)
దేవనకొండ మండలం మాచాపురం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం పనితీరుపై జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విధులను సక్రమంగా నిర్వహించకపోతే కఠిన చర్యలు తప్పవని అంగన్వాడీ సిబ్బందిని హెచ్చరించారు.
మంగళవారం కలెక్టర్ మాచాపురం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉదయం 9.30 గంటలు దాటినప్పటికీ కేంద్రంలో ఒక్క చిన్నారి మాత్రమే ఉండడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగిలిన పిల్లలు ఎందుకు హాజరు కాలేదని అంగన్వాడీ టీచర్‌ను ప్రశ్నించారు.
కేంద్రంలో ఉన్న చిన్నారి ఏ, బి, సి కూడా చెప్పలేకపోవడంతో పిల్లలకు ఏ విధమైన బోధన అందిస్తున్నారని కలెక్టర్ నిలదీశారు. స్టాక్ రిజిస్టర్ సక్రమంగా నిర్వహించకపోవడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. అంగన్వాడీ కేంద్రాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని, పని తీరు పూర్తిగా మార్చుకోవాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. బాత్రూమ్‌లను యాసిడ్‌తో శుభ్రం చేయించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.
అనంతరం గ్రామస్థులతో కలెక్టర్ మాట్లాడారు.



సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉన్నారా, పెన్షన్లు ఇంటి వద్దకే అందుతున్నాయా, పెన్షన్ పంపిణీ సమయంలో ఎలాంటి అక్రమ వసూళ్లు జరుగుతున్నాయా, పారిశుద్ధ్య సిబ్బంది ప్రతి రోజు చెత్త సేకరణ చేస్తున్నారా అనే అంశాలపై ఆరా తీశారు. పెన్షన్లు ఇంటి వద్దకే అందుతున్నాయని, ఎలాంటి డబ్బుల వసూలు జరగడం లేదని, ప్రతిరోజూ చెత్త సేకరణ జరుగుతోందని, సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉంటున్నారని గ్రామస్థులు కలెక్టర్‌కు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి విజయ, సిడిపిఓ, సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ హయాంలో దెబ్బతిన్న ఇరిగేషన్ రంగం

శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఆధునికీకరణ మైలురాయి
కొబ్బరి రైతులకు పెద్ద ఊరటనిచ్చే ప్రయత్నం
మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడి

అమరావతి,డిసెంబరు 30 (ఆర్ఎన్ఎ): జగన్ హయాంలో ఇరిగేషన్ రంగం చాలా నష్టపోయిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. 2017 నుంచి 2018 వరకు గత తెలుగుదేశం పాలనలో జరిగిన డ్రెడ్జింగ్ పనులు మినహా, గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క రూపాయి పని కూడా జరుగలేదని విమర్శించారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి నిమ్మల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలోని శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఆధునికీకరణ పనులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో కలిసి మంత్రి నిమ్మల వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ... డ్రైన్ ద్వారా సముద్రపు నీరు రావడంతో వేలాది ఎకరాల్లో రైతులు కొబ్బరి పంట నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, శంకరగుప్తం డ్రైన్ సమస్యను అన్నదాతలు, నాయకులు తన దృష్టికి తీసుకువచ్చారని ప్రస్తావించారు. ఇరిగేషన్ నిపుణులతో ప్రత్యక్షంగా తాను పరిశీలించి, మరో రెండుసార్లు సమీక్షలు జరిపి రూ.20.77 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని గుర్తుచేశారు. పవన్ కళ్యాణ్ కృషితో ఆర్థిక శాఖ నుంచి నిధులు విడుదల అయ్యాయని తెలిపారు మంత్రి నిమ్మల రామానాయుడు.



పనులు ప్రారంభిస్తామని అన్నారు. పవన్ కళ్యాణ్ హామీని నెరవేర్చేలా, త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. గోదావరి జిల్లాల శాశ్వత ముంపు పరిష్కారానికి రూ.13.4 కోట్లతో లైడార్ సర్వే నిర్వహిస్తున్నామని వెల్లడించారు. లైడార్ సర్వే అనంతరం డీపీఆర్ తయారు చేసి, శాశ్వతముంపు నివారణకు సంబంధించిన ప్రతిపాదనలు ముఖ్యమంత్రి చంద్రబాబుకి అందజేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

# యువజన కాంగ్రెస్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభం

## జనవరి 2న కర్నూలులో అవగాహన సమావేశం - మహేంద్ర నాయుడు



కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 30)
భారత జాతీయ యువజన కాంగ్రెస్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైందని కర్నూలు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బి. మహేంద్ర నాయుడు తెలిపారు. ఈ మేరకు మంగళవారం కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి పత్రికా ప్రకటన విడుదల చేశారు.ఆయన మాట్లాడుతూ, జనవరి 2వ తేదీ ఉదయం 10 గంటలకు కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ ఎన్నికలపై అవగాహన సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశానికి రాయలసీమ జిల్లాల ఎలక్షన్ జోనల్ రిటర్నింగ్ ఆఫీసర్ సతీష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యుల నియామకానికి సంబంధించిన ఎన్నికల విధానం, సభ్యత్వ నమోదు నుంచి నామినేషన్ల దాఖలు వరకు అన్ని అంశాలపై పూర్తి వివరాలు తెలియజేస్తారని పేర్కొన్నారు. కర్నూలు జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన, 18 నుంచి 35 సంవత్సరాల లోపు ఆసక్తిగల యువత ఈ అవగాహన సమావేశానికి హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మహేంద్ర నాయుడు కోరారు.

# నూతన సంవత్సరం, 1,1, 2026, వేడుకలును మొక్కలతో జరుపుకోవాలని పిలుపునిచ్చిన రెడ్ క్రాస్ డి.యఫ్.ఓ



ఓర్వకల్ ప్రతినిధి, డిసెంబర్ 30, ( రిపబ్లిక్ న్యూస్)



మంగళవారం రోజున ఇండియన్ రెడ్ క్రాస్,జిల్లా ఫీల్డ్ ఆఫీసర్ రమేష్, కర్నూలు ఆధ్వర్యంలో నన్నూరు జిల్లా ఉన్నత పాఠశాలలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు మధు సూదన్, ఆంధ్ర ప్రదేశ్ నేషనల్ గ్రీన్ కార్ప్స్ క్లస్టర్ కో ఆర్డినేటర్ మద్దులేటి, ఉపాధ్యాయ బృందంతో కలిసి జామ,వేప,కానుగ, మందార లాంటి మొక్కలను పాఠశాల ఆవరణంలో నాటించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర వేడుకలను మొక్కలు ఇవ్వడం, నాటించడం వంటి కార్యక్రమాల ద్వారా ప్రకృతి, పర్యావరణసమతుల్యత కాపాడుకున్న వారిమవుతామని, విద్యార్థి దశ నుండే ఈ స్పృహ మొదలవ్వాలని డి.యఫ్.ఓ. రమేష్ అవగాహన కల్పించారు. కార్యక్రమం అనంతరం పాఠశాల విద్యార్థిని విద్యార్థులచే మొక్కలను దత్తత తీసుకొని సంరక్షించే బాధ్యతను ఇవ్వడమైనది. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఇందిరా ప్రియదర్శిని, పెద్ద స్వామి, రవీంద్రారెడ్డి, లింగ స్వామి, లలిత కుమారి,పద్మావతి,రమణ తది తర ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొని మొక్కలు విరివిగా నాటిరి మొక్కలు నాటారు

# జనవరి1-1-2026, నూతన సంవత్సర శుభాకాంక్షలు

కర్నూలు ప్రతినిధి, డిసెంబర్ 30,( రిపబ్లిక్ న్యూస్)
ఉమ్మడి కర్నూలు జిల్లాలో పాణ్యం ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీ క్రైవసం చేసుకొని, నూతనంగా నంద్యాల జిల్లా అధ్యక్షులు అయిన మా గౌరు చరితమ్మ కి మరియు గౌరు కుటుంబానికి జనవరి1-1- 2026, నూతన సంవత్సర శుభాకాంక్షలు. మరియు కే డి సి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డికి అంబటి సుబ్బారెడ్డికి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శు భాకాంక్షలు మీరందరూ మరెన్నో పదవులు పొందాలని ఆ దేవున్ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్న మీ అభిమాని కర్నూలు ఈ మధు గౌడ్ వారికి శుభాకాంక్షలు తెలిపారు




# ఓర్వకల్లు మండల ప్రజలకు ముందుగా పోలీసువారి తరుపున 2026 వ నూతన శుభాకాంక్షలు

## ఓర్వకల్లు ఎస్సై సునీల్ కుమార్

ఓర్వకల్లు ప్రతినిధి, డిసెంబర్ 30, ( రిపబ్లిక్ న్యూస్)




మంగళవారం రోజున, ఓర్వకల్లు మండల ప్రజలకు ముందుగా ఓర్వకల్లు పోలీసు వారి తరఫు నుండి 2026 వ నూతన సంవత్సర శుభాకాంక్షలు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకూడదనే ఉద్దేశంతో 31-12-2025 వ తేదీన సాయంత్రం నుండి ఓర్వకల్లు పోలీసు వారు వాహనాల తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు మరియు ఓపెన్ డ్రింకింగ్ కేసులను నమోదు చేయడం కొరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం అయినది. కావున మండల ప్రజలకు ఈ క్రింది సూచనలు/హెచ్చరికలు జారీ చేయడం జరిగినది.(1) ప్రతి ఒక్కరూ కూడా ప్రశాంత వాతావరణంలో ఎవరి ఇల్లు దగ్గర వాళ్లు నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి. మీ వేడుకలు ఇతరులకు ఎలాంటి అసౌకర్యము కలిగించకుండా చూసుకోవాలి,(2) బస్టాండ్ లలో, రోడ్లపై నూతన సంవత్సర వేడుకలకు అనుమతి లేదు.(3) మైనర్లకు వాహనాలు ఇచ్చిన ఎడల ఏదైనా ప్రమాదం జరిగితే తల్లిదండ్రులు కూడా ముద్దాయిలు అవుతారు. తల్లిదండ్రుల పై కూడా కేసులునమోదుచేయబడును.కావున తల్లిదండ్రులు మీ పిల్లలను, అదుపులో ఉంచుకోవాలి. (4) మద్యం తాగి వాహనం నడపరాదు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులో దొరికిన యెడల వాహనము సీజ్ చేయబడును. మరియు కోర్టు వారికి 10,000/- రూపాయలు జరిమానా కట్టవలసి ఉంటుంది.(5) వాహనాన్ని అతివేగంగా నడపకూడదు, ఎక్కువ సౌండ్ చేస్తూ నడపరాదు.(6) మోటార్ సైకిల్ లతో ర్యాలీలు చేయడం నిషేధము, ఎవరైనా ఆ విధంగా ర్యాలీ చేసినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయి.(7) బహిరంగ ప్రదేశాలలో మద్యము తాగడం కూడా నిషేధము, అట్లు దొరికిన యెడల వారిపై ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేయబడును.
8) నూతన సంవత్సరాల వేడుకలలో త్రాగి డ్రైవ్ చేసి ఏదయిన ఆక్సిడెంట్ జరిగి ఎవరికయినా ప్రమాదం జరిగి ప్రాణాపాయం మరియు గాయాలు కలిగిన ఇరు కుటుంబాలూ భాధపడతాయి. కావున తల్లి తండ్రులు జాగ్రత్త వహించాలి. కావున పై సూచనలు అన్ని పాటిస్తూ నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా, శాంతియుతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని, పోలీసులకు సహకరించాలని ఓర్వకల్లు మండల ప్రజలను కోరుతున్నాము

# వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలే మా టార్గెట్

**అక్రమ కేసులు పెట్టి ఉంటే మీరు బయట ఉండేవారు కాదు**

**ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు అందజేత సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి**

**సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన 126 మందికి పురస్కారాలు**

**నారాయణపురం పంచాయతీలో భూమి విషయంపై స్పష్టతనిచ్చిన ఎమ్మెల్యే**





**అనంతపురం సంక్షేమం,డిసెంబర్ 30,(రిపబ్లిక్ న్యూస్):** కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి మేము అక్రమ కేసులు పెట్టి ఉంటే.. ఈరోజు ఒక్క వైసీపీ నాయకుడు కూడా బయట ఉండేవారు కాదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో ఇవాళ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్లస్టర్, యూనిట్ మరియు బూత్ ఇన్చార్జులకు ఉత్తమ కార్యకర్త ప్రశంసా పత్రాలను అందజేశారు. అర్బన్ టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మొత్తం 126 మందికి ఈ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి అందర్నీ ప్రత్యేకంగా అభినందిస్తూ..కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున విజయవంతం చేసిన వారికి ఎప్పటికీ గుర్తింపు ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో అనంతపురం అర్బన్ నియోజకవర్గాన్ని పార్లమెంటు పరిధిలో అగ్రస్థానంలో నిలిపారన్నారు. అలాగే సూపర్ సిక్స్ - హిట్ కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేశారన్నారు. ఏ కార్యక్రమాన్ని పార్టీ ఆదేశించినా.. అర్బన్ నియోజకవర్గంలో కార్యకర్తలు, నాయకులు దిగ్విజయం చేస్తున్నారన్నారు. అలాగే సభ్యత్వ నమోదులో చరిత్రలో ఎప్పుడు లేని విధంగా ఒక రికార్డు సృష్టించారన్నారు పార్టీ కోసం పని చేస్తున్న ఏ ఒక్కరిని విస్మరించమని వారికి తగిన న్యాయం చేస్తామన్నారు. మనకు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలే టార్గెట్ అని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. అనంతపురం నగర పలక సంస్థ పరిధిలోని 50 డివిజన్లు, నాలుగు పంచాయతీలు మనమే విజయం సాధించాలన్నారు. కనీసం వైసిపి వారు నామినేషన్ వేయాలంటేనే ప్రజలు ఒప్పుకోరు అన్న విధంగా మన ప్రచార కార్యక్రమాలు ఉండాలన్నారు. ఈ 18 నెలల కాలంలో ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. ఇప్పటినుంచే ఒక ప్రణాళిక ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల కోసం కష్టపడాలని ఎమ్మెల్యే సూచించారు....

### కార్పొరేటర్లా లేక మీరు వీధి రౌడీలా..

అనంతపురం నగరంలోని గుల్జర్ పేట లో తెలుగుదేశం పార్టీ జెండా దిమ్మెను తొలగించిన అంశంపై ఎమ్మెల్యే దగ్గుపాటి తీవ్రంగా స్పందించారు. అసలు అక్కడ కార్పొరేటర్ కుమారుడికి ఏం పని ఉందని ప్రశ్నించారు. పైగా సోషల్ మీడియాలో రప్పా రప్పా అంటూ కామెంట్స్ పెడతారా అంటూ ఆయన తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పొరేటర్ కుమారుడిని పోలీసులు అరెస్టు చేస్తే 40ఇయర్స్ ఇండస్ట్రీ అని చెప్పుకునే అనంత వెంకట్రామిరెడ్డి తమ కార్యకర్తలను రెచ్చగొట్టి స్టేషన్ మీదకు పంపారన్నారు. అక్కడ వైసిపి నాయకులు, కార్యకర్తలు, కార్పొరేటర్లు ఒక వీధి రౌడీల్లా పోలీసులపై దూషణలకు దిగారన్నారు. అసలు పోలీసులపై దౌర్జన్యం ఎలా చేస్తారని ఆయన నిలదీశారు. తాము అక్రమ కేసులు పెట్టి ఉంటే ఒక్క వైసీపీ నాయకుడు కూడా ఇప్పుడు ఇలా రోడ్ల మీదకు వచ్చి మాట్లాడేవారు కాదని దగ్గుపాటి అన్నారు. మేము మీ లాగా రౌడీయిజం చేయాలనుకుంటే ఒక్క క్షణం పట్టదని.. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ దిశగా ఉండకూడదని.. రాష్ట్రంలో ఒక ప్రశాంతమైన వాతావరణము ఉండాలని సూచిస్తున్నారన్నారు.


### నారాయణపురం భూ వివాదం విషయంలో వాస్తవాలు ఇవే...

నారాయణపురం పంచాయతీలో భూమి కబ్జా అంటూ వస్తున్న వార్తల మీద ఎమ్మెల్యే దగ్గుపాటి క్లారిటీ ఇచ్చారు.. వాస్తవంగా ఇక్కడ 2006లోని వెంచర్ వేశారని అప్పట్లో కొంత స్థలాన్ని పంచాయతీకి కేటాయించారని.. ఇందుకు సంబంధించిన పత్రాలు కూడా ఉన్నాయన్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే నివేదిక కోరామని చెప్పారు. వీఆర్వో తో పాటు పంచాయతీ అధికారులు కూడా దీనిపై స్పష్టత ఇచ్చారన్నారు. 2006 లోనే పంచాయతీకి భూమి కేటాయించగా అందులో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అంతేకానీ ఇక్కడ ఎవరు భూమిని ఆక్రమించలేదని.. దీనిపై అధికారులు కూడా పూర్తిస్థాయి స్పష్టతతో ఉన్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి చెప్పారు..

# న్యూ ఇయర్ వేడుకలపై పోలీసుల ఆంక్షలు

## 30 పోలీస్ ఆక్ట్ అమలు లో ఉన్నందున పోలీసుల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

## న్యూ ఇయర్ వేడుకలు సంతోషంతో జరుపుకోవాలి - జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్



**నంద్యాల క్రైం, డిసెంబర్ 30, (రిపబ్లిక్ న్యూస్):** మరి కొన్ని గంటలలో 2025 వ సంవత్సరం ముగిసిపోనుంది. కొత్త ఏడాదికి 2026 నకు గ్రాండ్‌గా వెల్‌కమ్ చెప్పడానికి నంద్యాల జిల్లా ప్రజలు ఆనందోత్సాహాల మధ్య న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌ను జరుపుకోవడానికి యువత సమాయాత్తమౌతోంది. ఈ సందర్భంలో నంద్యాల జిల్లా పరిదిలో న్యూ ఇయర్ వేడుకలకు సంబందించి నేడు ఈ నిభందనలను పాటించి పోలీస్ వారికి సహకరించవలసినదిగా జిల్లా పోలీసు వారు విజ్ఞప్తి చేశారు. న్యూ ఇయర్ ఈవెంట్స్ జరుపుకునేవారు ముందుగా పోలీసుల పర్మిషన్ తీసుకోవాలి. సిసికెమరాల పర్యవేక్షణ తప్పనిసరి. నూతన సంవత్సర వేడుకలు ప్రజలందరూ ఆరోగ్య కరమైన వాతావరణంలో జరుపుకోవాలని, జిల్లా అంతట 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉన్నది నిబంధనలు పాటించాలని విజ్ఞప్తి.వేడుక కార్యక్రమాలు నిర్వహించే వారు మ్యూజిక్ సిస్టమ్ రాత్రి 10 గం.,ల తరువాత వాడరాదు (సుప్రీంకోర్టు ఆర్డర్ ప్రకారం). రాత్రి 10 గంటల తరువాత పోలీసులు వాహనల తనిఖి చేపట్టనున్నందున ఆత్యవసరమైతేనే బయటకు రావాలని సూచించారు. అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో ముఖ్యమైన జంక్షన్‌లు అదే విధంగా ముఖ్యమైన ప్రదేశాలలో పికెట్‌లు వేయడం జరుగుతుందని తెలిపారు. మేగజైన్స్, హోర్డింగ్స్ లలో అశ్లీలత కల్గిన పోస్టర్లు గాని ప్రకటనలు గాని వేడుకలకు సంభందించి చేయరాదు.వేడుకలలో అశ్లీల నృత్యాలు, చర్యలు, సినిమాలు, అశ్లీల సంజ్ఞలు ఆనుమతించబడవు. అవుట్-డోర్ కార్యక్రమాలు జరిగే ప్రాంతాల్లో డీజే సౌండ్ బాక్సులు, బాణాసంచాను కాల్చుడానికీ అనుమతి ఇవ్వట్లేదని స్పష్టం చేశారు. మహిళలపై ఎలాంటి వేధింపులకు పాల్పడకుండా నిరోధించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం అందుబాటులో ఉంటాయని తెలిపారు. బార్లు, వైన్ షాపులు నిర్ణీత సమయంలోగా మూసివేయాల్సి ఉంటుందని, మైనర్లకు మద్యం విక్రయించే దుకాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మోటార్ బైక్ ల సైలెన్సర్ తీసివేసి ఆదిక శబ్దం వచ్చేలా రోడ్లపై ప్రయాణించరాదు. మద్యం సేవించి రోడ్లపై ప్రయాణించరాదు. వాహనాలపై ఆదిక వేగంతో మరియు ప్రమాదకరమైన డ్రైవింగ్ చేయరాదు. డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహిస్తామని, మద్యం మత్తులో వాహనాలను నడిపే వారు, మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని , బైక్ రేసర్లపై నిఘా ఉంచుతామని అన్నారు.ఆకతాయిలు మితిమీరి ప్రవర్తించే యువతను, రోడ్ లపై చిందులు తొక్కే మందుబాబులను, ఇష్టానుసారంగా వాహనాలను నడిపే వారిని చిత్రీకరించేందుకు వీడియో కెమేరాలు, డిజిటల్ కెమేరాలుఉపయోగిస్తున్నాము. శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా అన్ని చర్యలను తీసుకుంటున్నామని, పోలీసులకు సహకరించాలని సూచించారు. పెట్రోలింగ్ ముమ్మరం చేస్తామని వివరించారు. ప్రత్యేక పోలీసు బృందాలను నియమిస్తామని అన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని, నిబందనలు పాటించని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. పై నిభందనలు పాటిస్తూ న్యూ ఇయర్ వేడుకలు అందరూ సంతోషంతో జరుపుకోవాలని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలు

## చెన్నకేశవ స్వామి దేవాలయం వద్ద జనసేన నాయకులు సింగ రాయని చైతన్య కృష్ణ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ




**అనంతపురం సాంస్కృతికం,డిసెంబర్ 30,(రిపబ్లిక్ న్యూస్):** జనసేన ఆధ్వర్యంలో వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం పాతూరు చెన్నకేశవ స్వామి దేవాలయం వద్ద జనసేన నాయకులు సింగ రాయని చైతన్య కృష్ణ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ గావించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ టీసి వరుణ్ హాజరై భక్తులను ఆప్యాయంగా పలకరిస్తూ.. అన్న ప్రసాద వితరణ చేశారు. వందలాది సంఖ్యలో భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు. ప్రతిఏటా జనసేన ఆధ్వర్యంలో చెన్నకేశవ స్వామి దేవాలయం వద్ద వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని అన్నప్రసాద వితరణ గావించడం ఆనవాయితీగా వస్తోందని అన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్, కార్యదర్శులు రాపా ధనుంజయ, ఇండ్ల కిరణ్ కుమార్, జిల్లా సహా కార్యదర్శిలు అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, నగర ప్రధాన కార్యదర్శిలు ఇమామ్ హుస్సేన్, %ఎశ్రీం% చోటు, నగర కార్యదర్శిలు సంపత్, నేటికంటి హరీష్, కారిక్రమాల కమిటీ సభ్యులు సంతోష్ కుమార్ మరియు నాయకులు వెంకట్ సాయి, పూల విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# నేటినుంచి ప్రజల సేవలో ప్రభుత్వం

## టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



అమరావతి,డిసెంబరు 30 : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు 'ప్రజల సేవలో ప్రభుత్వం' కార్యక్రమాన్ని డిసెంబరు 31, జనవరి 1 తేదీల్లో చేపట్టాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు, సాధించిన విజయాలు, సంక్షేమ పథకాల అమలును వివరించాలన్నారు. 'ప్రజల సేవలో ప్రభుత్వం' కార్యక్రమాన్ని ఒక పండుగలా నిర్వహిద్దామని పిలుపునిచ్చారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రం అగమ్యగోచరంగా మారిందని, చంద్రబాబు సారథ్యంలో విజనరీ పాలన మొదలైందని చెప్పారు. రాష్ట్రం విధ్వంసం నుంచి వికాసం దిశగా పరుగులు పెడుతోందన్నారు.


# తిరుమలలో కొనసాగుతున్న దర్శనాలు

## ఏర్పాట్లను పరిశీలించిన టిటిడి ఛైర్మన్

తిరుమల,డిసెంబరు 30 :: తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనాల నేపథ్యంలో భక్తులకు అందుతున్న సౌకర్యాలను తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ బీఆర్ నాయుడు పరిశీలించారు. శ్రీవారి ఆలయం వద్ద భక్తులతో మమేకమై తితిదే కల్పించిన సౌకర్యాలు, ఏర్పాట్లపై ఆరా తీశారు. వైకుంఠ ద్వార దర్శనం పూర్తి చేసుకొని ఆలయం వెలుపలకు వచ్చిన భక్తులతో మాట్లాడారు. దర్శన ఏర్పాట్లు ఎలా ఉన్నాయని అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా శ్రీవారి దర్శనం అద్భుతంగా జరిగిందని పలువురు భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. క్యూలైన్లలో తాగునీరు, పాలు, అన్నప్రసాదాలు నిరంతరాయంగా అందిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం నాదనీరాజనం వేదికపై కళాకారుల నృత్య ప్రదర్శనలు, శ్రీ రంగనాథస్వామి ఆలయ సెట్టింగును ఛైర్మన్, బోర్డు సభ్యులు వీక్షించారు.

# జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నియంత్రణ సమన్వయ సమావేశం ఏర్పాటు






**నంద్యాల క్రైం, డిసెంబర్ 30, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు సంబంధించి జిల్లా స్థాయి మాదక ద్రవ్యాల నియంత్రణ సమన్వయ సమావేశంను నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు నేడు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా పోలీసు శాఖ మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొని, డ్రగ్స్ నిర్మూలనపై సమన్వయ చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. జిల్లాలో ఎన్‌డిపిఎస్ కేసులపై జీరో టాలరెన్స్ విధానం ను కఠినంగా అమలు చేస్తున్నామని అధికారులు తెలిపారు. డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయం, నిల్వపై ఎలాంటి సడలింపులు లేకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ గారు మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలల్లో, హాస్టల్ లలో ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేసి విద్యార్థుల్లో డ్రగ్స్ పై అవగాహన కల్పించడం జరుగుతుంది. నిరంతరం జిల్లాలో వివిధ ప్రాంతాలలో జిల్లా పోలీసు శాఖ ద్వారా సిఏఎస్ఓ (కార్డన్ %డ% సెర్చ్ ఆపరేషన్స్) నిర్వహించి అనుమానితుల ఇళ్ళలో సోదాలు నిర్వహించడం జరుగుతుంది.అంతేకాక నిర్మానుష్య ప్రాంతాలలో, బహిరంగ ప్రదేశాల్లో, తోటలో,మనుష్యులు వెళ్లలేని ప్రాంతాలలో డ్రగ్స్/మద్యం వినియోగంపై డ్రోన్ కేమరాల సహాయంతో నిఘా ఉంచి నిరంతరం పర్యవేక్షణ చెయ్యడం జరుగుతుంది. సరిహద్దు చెక్ పోస్టుల బలోపేతం, వాహనాల తనిఖీలు నిర్వహించడం రైల్వే స్టేషన్లు, బస్ స్టాండ్లలో అనుమానితుల తనిఖీలు చెయ్యడం జరుగుతుంది. పాత నేరస్తులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తు మళ్ళీ పునరావృత కాకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అంతేకాక తల్లిదండ్రులు కూడా తమ పిల్లల ప్రవర్తన వారి కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని వారు చెడు వ్యసనాలకు బానిస కాకుండా చెడు మార్గంలో వెళ్లకుండా ఉండేందుకు నిఘా ఉంచాలని తెలియజేశారు.


### డ్రగ్స్ నియంత్రణలో భాగంగా ఇటీవల ఎన్‌డిపిఎస్ కేసుల్లో కీలక విజయాలు

ఆత్మకూరు, డోన్, నంద్యాల పట్టణం, నందికొట్కూరు పరిధుల్లో గంజాయి అక్రమ రవాణాపై, ఓపెన్ డ్రింకింగ్ దాడులు నిర్వహించి కేసులు నమోదు చెయ్యడంతో పాటు గంజాయి అక్రమ రవాణా ను అడ్డుకొని ముద్దాయిలను అరెస్టు చెయ్యడం, కిలోల కొద్దీ గంజాయి, వాహనాలు, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని రిమాండ్ కు పంపించడం జరిగింది. డ్రగ్స్ సమాజానికి, ముఖ్యంగా యువతకు తీవ్రమైన ముప్పు అని తెలియజేస్తూ జిల్లా అదికారులు వారి సిబ్బందితో కలిసి (విద్యార్థులు, ప్రజలలో)సమాజంలో యువత డ్రగ్స్ కు బానిసలు కాకుండా కాపాడుకోవాలని, ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972, క్యూర్ కోడ్ గురించి, అలాగే డ్రగ్స్, గంజాయి వలన కలిగే నష్టాల గురించి తెలియజెయ్యాలని,దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు."డ్రగ్స్ వద్దు - బ్రో" అనే నినాదంతో ప్రజలందరూ కలిసి డ్రగ్స్ నిర్మూలనకు సహకరించాలని జిల్లా పోలీసు శాఖ విజ్ఞప్తి చేసింది. డ్రగ్స్ సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు గాని లేదా టోల్ ఫ్రీ నంబర్ 1972 తెలియజేయాలని కోరారు. డ్రగ్స్ ను పూర్తిగా నిర్మూలించాలంటే ప్రజల సహకారం అత్యంత కీలకం అని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు.



## అంగరంగ వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

**అవుకు డిసెంబర్ 30 రిపబ్లిక్ (న్యూస్)**



అవుకులో వెలసిన పురాతన శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా వేడుకలు ఆధ్యాత్మిక శోభతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ పవిత్ర సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి తదితర ప్రముఖులు భక్తులతో కలిసి స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఆలయ అర్చకులు శాస్త్రోక్త విధానంలో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించగా, ఆలయం అంతటా మంత్రోచ్చారణలతో భక్తి వాతావరణం నెలకొంది.వైకుంఠ ద్వార దర్శనం కోసం తెల్లవారుజాము నుంచే భక్తులు భారీగా బారులు తీరారు. భక్తుల జయజయధ్వానాలు, గోవింద నామస్మరణలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మికంగా పరవశించింది.ప్రత్యేక పూజల అనంతరం అర్చకులు భక్తులందరికీ తీర్థప్రసాదాలను అందజేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆలయ కమిటీ సభ్యులు పటిష్టమైన ఏర్పాట్లు చేయడంతో కార్యక్రమం శాంతియుతంగా, ఘనంగా ముగిసింది.

## సిరికొండ ఎస్సై పూజను సన్మానించిన సిరికొండ గ్రామ సర్పంచ్ బొడ్డు.దత్తు.



**సిరికొండ 30 డిసెంబర్ (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):** సిరికొండ మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన సిరికొండ గ్రామపంచాయతీ సర్పంచ్ బొడ్డు దత్తు ఎస్సై పూజను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దత్తు మాట్లాడుతూ జరిగిన సర్పంచ్ ఎలక్షన్ ను సజావుగా ఎటువంటి అల్లర్లు కాకుండా ప్రశాంత వాతావరణంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ తనదైన శైలిలో బందోబస్తు ఇచ్చినందుకు గాను ఆమెకు కృతజ్ఞతగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంలో సిరికొండ ఎస్సై పూజ మాట్లాడుతూ గెలుపొందిన వారందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ మంచి సలహా సూచనలు ఇస్తూ గ్రామ అభివృద్ధి కొరకు తోడుపడాలని అలాగే నూతన సంవత్సరం వేడుకలో యువత మద్యపానానికి దూరంగా, మద్యపానం సేవించి వాహనాలు నడపకూడదని, త్రిబుల్ రైడర్, రేసింగ్, చేసేవారిపై చట్టపరమైన చర్యలు తప్పవని యువత మంచి హాల్లాదకరమైన వాతావరణంలో నూతన వేడుకలు జరుపుకోవాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో సిరికొండ పోలీస్ స్టేషన్ ఎస్సై పూజ,సిరికొండ సర్పంచ్ బొడ్డు.దత్తు, ఉప సర్పంచ్ తోకల. రాజు,వార్డు సభ్యులు షేక్.ఇమామ్, కాస్బే.రామారావు, బియ్యాల.రాజేశ్వర్,అన్సరీ. ముక్రం, మండల అధ్యక్షులు షేక్.ఇమామ్,(మాజీఎంపిటిసి)బగునూ రే.మాధవ్ పటేల్, మైనార్టీ చైర్మన్ ఎండి. రంజాన్, ఏఎంసీ డైరెక్టర్ ప్రకాష్, షేక్.ఆలం, జేల్లా. భూమన్న, ఎండి.రషీద్, సుభాష్,తోకల.శ్రీను, సత్యనారాయణ,సురేష్, గురుమూర్తి,కే.రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత మహాసభలను జయప్రదం చేయండి

## కార్మికుల చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ధ్వంసం చేసింది -సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి.రామాంజనేయులు

**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 30, (రిపబ్లిక్ న్యూస్):** విశాఖపట్నంలో సిఐటియు 18వ అఖిలభారత మహాసభలు జరుగుతున్న సందర్భంగా 4 న విశాఖ బీచ్ లో జరుగుతున్నటువంటి బహిరంగ సభను హమాలి కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కందుకూరు పంచాయతీ పరిధిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థలో పనిచేస్తున్నటువంటి హమాలి కార్మికుల తో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి రామాంజనేయులు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యానంతరం కార్మికవర్గం ఎన్నడూ లేనంతగా నేడు తీవ్రమైన కష్టాలు ఎదుర్కొంటు న్నదని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా కార్పొరేట్లకు కొమ్ము కాసి కార్మిక ఉద్యమాలను అణిచివేస్తున్నాయన్నారు. కార్మికులకు సంబంధించిన ఏ ఒక్క సమస్యను పరిష్కరించకుండా తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. ఒక వైపు ధరలు ఆకాశాన్ని అంటుతుంటే వేతనాలు పాతాళంలో ఉన్నాయని మండిపడ్డారు. మరోవైపు అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ల ఆస్తులు వందల రెట్లు పెరుగుతుంటే దేశంలో అసమానతలు, పేదరికం, నిరుద్యోగం ఎన్నడూ లేనంత స్థాయికి దిగజారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4 వరకు విశాఖపట్టణంలో జరిగే సిఐటియు అఖిలభారత 18వ మహాసభలు భారతదేశంలోని సంపద సృష్టికర్తలైన అసంఘటిత, సంఘటిత, స్కీమ్, కాంట్రాక్ట్ , ఔట్సోర్సింగ్ తదితర రంగాలలో పనిచేస్తున్న కోట్లాది మంది కార్మిక వర్గం సమస్యలపై చర్చించి భవిష్యత్ ఉద్యమానికి దిశా నిర్దేశం చేయనున్నదన్నారు. అంతేకాక కార్పొరేట్ విధానాలకు ప్రత్యామ్నాయాలను రూపొందించబోతున్నదన్నారు. కార్మికవర్గం అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను



కాపాడుకునేందుకు లేబర్ కోడ్స్ రద్దు అయ్యేవరకు పోరాడనున్నదని సూచించారు. కార్మికవర్గ అనుకూల విధానాలను అమలు చేయించడానికి పాలకవర్గంపై ఒత్తిడి పెంచడం కోసం సమర శంఖారావం పూరించనున్నదన్నారు. అఖిల భారత మహాసభలలో చర్చించి రూపొందించిన కర్తవ్యాలను జనవరి 4న జరిగే బహిరంగ సభ ద్వారా దేశవ్యాప్తంగా కార్మిక వర్గానికి పిలుపు ఇవ్వనున్నదని,దీనికి ముందు మధ్యాహ్నం 2 గంటలకు ఆర్టీసి కాంప్లెక్స్ అంబేద్కర్ విగ్రహం నుండి లక్ష మందితో కార్మిక మహాప్రదర్శన జరుగుతుందన్నారు. ఈ మహాసభలకు ఆంధ్రప్రదేశ్ వేదికగా మారడం రాష్ట్ర కార్మికవర్గానికి గర్వకారణమన్నారు.

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను త్రిప్పి కొట్టడమే లక్ష్యం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు జీతాలు పెంచం... జీవితాంతం పని చేసినా పర్మినెంట్ చేయం... విశాఖ స్టీల్ప్లాంట్తో సహా అన్ని ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేస్తాం లేదా మూసేస్తాం... పెన్షన్ను నామమాత్రం చేస్తాం... సాధించుకున్న హక్కులను లేబర్ కోడ్స్ పేరుతో తొలగిస్తాం... సంఘాలు పెట్టనివ్వం... సమ్మెలు చేయనివ్వం... వంటి తప్పుడు విధానాలు అమలు చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ వ్యవసాయ కార్మికులకు తిండిపెట్టే ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా ధ్వంసం చేసి పొట్ట కొట్టిందన్నారు. కార్మిక, కర్షక ఐక్యతతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను త్రిప్పి కొట్టడమే అఖిల భారత మహాసభల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అందుకే పెద్ద ఎత్తున తరలిరండి. జనవరి 4న జరిగే కార్మిక మహా ప్రదర్శన – బహిరంగ సభలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ మేస్త్రి. గోపాల్,ఆదినారాయణ, నాగరాజు,రామ్మోహన్, ఎర్రి స్వామి,పోతలయ్య, గోడౌన్లో పని చేస్తున్నటువంటి హమాలీలు తదితరులు పాల్గొన్నారు

# స్వచ్ఛరథం ఆపరేటర్ల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

**అనంతపురం కార్పొరేషన్, డిసెంబర్ 30, (రిపబ్లిక్ న్యూస్):** అనంతపురము జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో పొడి చెత్త నిర్వహణను మరించి పటిష్టం చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న "స్వచ్ఛ రథం" కార్యక్రమం కింద. స్వచ్ఛ రదం ఆపరేటర్ల ఎంపిక కోసం జనవరి 01 నుండి 07 వరకు అప్లికేషన్లు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. జనవరి 12 న కమిటీ ద్వారా ఎంపిక ప్రక్రియ పూర్తి చేయబడుతుందని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికార, అనంతపురము జిల్లా పంచాయతీ అధికార్, ఆనంతిపురము వారు సంయుక్తంగా తెలిపారు. ప్రభుత్వం ఆమోదించిన మార్గదర్శకాలు , అనక్సర్ ఏ లో పేర్కొన్న విధివిదానాల ప్రకారం, అర్హత కలిగిన వ్యక్తులు, సంస్థలు, స్కామ్ డీలర్లు, మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ ,ప్లాస్టిక్ వెస్ట్ ఎనెక్మంట్ యూనిట్ నిర్వాహకుల నుండి స్వచ్ఛ రదం ఆపరేటర్లుగా అప్లికేషన్లు ఆహ్వానిస్తున్నట్లు వారు వెల్లడించారు.మొదటి దశలో అనంతపురము జిల్లాలోని అనంతపురము రూరల్, తాడిపత్రి, యాడికి, జె. హిరేహల్ ముండలాల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు తెరిపారు. ఆయా మండలాల్లో గ్రామాల నుండి ఇంటింటా సేకరించే పొడి చెత్తను శాస్త్రీయంగా సేకరించి, వర్గీకరించి, తరలించేందుకు స్వచ్ఛ రదం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నాడు.స్వచ్ఛ రదం ఆపరేటర్లుగా అప్లై చేయదలచిన అభ్యర్థులు కనీసం మూడు (3) సంవత్సరాల పొడి చెత్త ,స్కాప్ నిర్వహణ అనుభవం కలిగి ఉండాలని, అలాగే చెల్లుబాటు అయ్యే ట్రేడ్ లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ కలిగుండాలని తెలిపారు.అభ్యర్థులు తమ అప్లికేషన్లను అవసరమైన పత్రాలతో కలిసి సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారులకునేరుగా హ్యాండ్ ఓవర్ చేయాలని సూచించారు. ఆయా ఎంపీడీవోలు అందుకున్న అప్లికేషన్లను జిల్లా కార్యాలయానికి అందిస్తారని వివరించారు.అప్లికేషను జత చేయాల్సిన ముఖ్యమైన పత్రాలు ఆధార్ , పాన్ కార్డు, నివాస ధృవీకరణ లేదా సంస్థ రిజిస్ట్రేషన్ పత్రాలు, అనుభవ దృవపిత్రాలు, ట్రేడ్ లైసెన్స్, జీఎస్టీ వివరాలు (ఉండినట్లయితే), గత మూడు సంవత్సరాల టర్నోవర్ మరియు ఐటి రిటర్న్, స్వచ్ఛ రదం కోసం ప్రతిపాదించిన వాహన వివరాలు, బ్యాంక్ పాస బ్బుక్, వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కోట్, పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో పాటు రూ.10 వేలు అప్లికేషన్ ఫీజుకు సంబంధించిన డిమాండ్ డ్రాఫ్ట్ సమర్పించాలి ఉంటుందని తెలిపారు. ప్రతి మండలాన్ని ఒక యూనిట్గా పరిగణించి, ఒక్కో యూనిట్కు విడిగా అప్లికేషన్ సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. తేదీ. 01.01.2026 నుండి 7 రోజుల్లో ఆప్లికేషన్లు సమర్పించాల్సి ఉండగా, జిల్లా స్థాయి. కమిటీ ద్వారా 10 రోజుల్లో ఎంపిక ప్రక్రియ పూర్తి చేయబడుతుందని పేర్కొన్నారు.

### స్కాండ్ విత్ ఓపెన్ స్కానర్

అర్హులైన అభ్యర్థులలో అత్యల్ప వియబిలిటీ గ్యాప్ పండింగ్ కోట్ చేసిన అభ్యర్థిని సంబంధిత మండలానికి ఆపరేటర్గా ఎంపిక చేస్తామని తెలిపారు. ఈ విషయంలో జిల్లా స్థాయి కమిటీ తీసుకునే నిర్ణయం తుడ నిర్ణయంగా ఉంటుందని స్పష్టం చేశారు.ఎంపికైన ఆవిడేటర్ల జాబితాను సంబందిత ఎంపీడీఓలు, పంచాయతి కార్యదర్శులకు తెలియజేసి, ఒప్పందాలు కురుక్కుకోవడం మరియు లైసెన్సులు జారీ చేసే తదుపరి చర్యలు చేపడతామని తెలిపారు.అర్హత కలిగిన ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అధికారులు విజ్ఞప్తి చేశారు.

# అక్రమ కేసులపై నిలదీసినందుకు.. మరో 23 మందిపై కేసులు పెట్టారు



**మేమేమైనా తీవ్రవాదులమా, సంఘవిద్రోహక శక్తులమా**

**మీకు రెడ్ బుక్కు రాజ్యాంగం.. మాకు భారత రాజ్యాంగం**

**పోలీస్ స్టేషన్లను కూడా పీపీపీ విధానంలోకి మార్చావా..చంద్రబాబుగారు**

**ప్రభుత్వం, పోలీసుల తీరుపై రమేష్ గౌడ్ ఆగ్రహం**

**కేసులకు భయపడం.. ఒక అడుగు ముందుకే పడుతుంది**

**నూతన సంవత్సరం నుంచి అయినా పోలీసులు మారాలి**

**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 30, (రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలో పరిస్థితులను చూస్తుంటే.. ముఖ్యమంత్రి చంద్రబాబు పోలీస్ స్టేషన్లను కూడా పీపీపీ విధానంలో ప్రైవేట్ పరం చేసినట్టు ఉందని.. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, బీసీ విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ అన్నారు. అనంతపురం నగరంలోని టూటౌన్ పోలీస్ స్టేషన్ వద్ద నిరసన తెలిపిన వైసీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టడం మీద ఆయన తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా పార్టీ కార్యాలయంలో వైసీపీ నాయకులు, న్యాయ విభాగం నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ గుల్జార్ పేటలో రోడ్డు విస్తరణలో టీడీపీ జెండా దిమ్మెను తొలగిస్తే.. అక్కడున్న వైసిపి కార్పొరేటర్ కుమారుడు దాదును స్టేషన్ కు తీసుకెళ్లారన్నారు. దీనిపై దాదు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తే.. వైసీపీ ముఖ్యనాయకులంతా పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లామన్నారు. పోలీసులు స్టేషన్ లోకి రానివ్వకపోవడంతో అక్కడే బైఠాయించి నిరసన తెలిపామన్నారు. ఈక్రమంలో సీఐలు వ్యవహరించిన తీరుపై మీద ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఒకరేమో కాల్చిపారేస్తాం నాకొడకా అంటారని.. ఇంకొకరేమో 200మందిని దించుతామంటారని.. అసలు వారు ఎందుకలా వ్యవహరిస్తున్నారో వారికైనా అర్థమవుతోందా అని ప్రశ్నించారు. పైగా దీని గురించి మాట్లాడినందుకు నాతో పాటు మరో 23మంది ముఖ్య నాయకులపై కేసులు పెట్టారన్నారు. అసలు మేమేమైనా రౌడీలు, సంఘ విద్రోహశక్తులమా అని ఆయన నిలదీశారు. విద్యార్థి దశ నుంచి అనేక పోరాటాలు చేశామని.. ఢిల్లీలో కూడా నిరసన తెలిపామన్నారు. కానీ ఏ రోజు పోలీసులు ఇలా వ్యవహరించలేదన్నారు. ఈ సంఘటనలో ఎందుకు కేసులు నమోదు చేశారు..దాదును ఎందుకు అదుపులోకి తీసుకున్నారన్నది పోలీసులు చెప్పి ఉంటే అసలు వివాదమే ఉండేది కాదన్నారు. అలా చేయకుండా అసలు మేము పోలీస్ స్టేషన్ వద్దకు రావడమే తప్పు అన్న విధంగా వ్యవహరించారన్నారు. రాష్ట్రంలో పోలీస్ స్టేషన్లు ఏమైనా ప్రైవేటు పరం చేశారా అని రమేష్ గౌడ్ ప్రశ్నించారు. పోలీస్ స్టేషన్లు ఉన్నదే ప్రజల కోసమని.. అన్యాయం జరిగినప్పుడు పోలీస్ స్టేషన్లకే వస్తారన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే అర్థం ఇదేనేమో చెప్పాలన్నారు. నగరంలో టీడీపీ నేతలు విచ్చలవిడిగా సినిమాలు విడుదలయ్యాయని ఆటోలు, బైక్ లతో ర్యాలీలు నిర్వహిస్తుంటే.. వారికి వర్తించని 30యాక్ట్ మాకు మాత్రమే వర్తిస్తుందా అని ప్రశ్నించారు.



మా పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కొందరు అభిమానులు పొట్టేళ్లు కొడితే.. దాని గురించి ఏకంగా హోం మంత్రి వరకు స్పందిస్తూ అక్రమ కేసులు పెట్టడం, రోడ్ల పై ఊరేగించడం ఏంటన్నారు. బాలక్రిష్ణ సినిమాల విడుదల సమయంలోనూ, ధర్మవరం వంటి ప్రాంతాల్లో ఊరేగింపుల్లో వేట కొడవళ్లు పట్టుకుని పొట్టేళ్లు కొడితే మీకు కనబడలేదా అని పోలీసుల్ని నిలదీశారు. బాలక్రిష్ణ కటౌట్ కి ఏకంగా పొట్టేళ్ల తలలు వేలాడిసింది వీరికి కనిపించడం లేదన్నారు. పోలీస్ వ్యవస్థ ఇంత దిగజారి వ్యవహరిస్తే.. భవిష్యత్ లో వారిపై పడే మచ్చ, అపకీర్తి ఎప్పటికీ పోదన్నారు. మీరు మాపై అక్రమ కేసులు పెడుతుంటే భయపడి వెనక్కు తగ్గుతామనుకోవద్దని.. మాది ఒక్క అడుగు ముందుకే పడుతుందన్నారు. కనీసం నూతన సంవత్సరం నుంచి అయినా పోలీసులు పనితీరు మారాలని.. న్యాయం వైపు నిలబడి చట్ట ప్రకారం పని చేయాలని రమేష్ గౌడ్ సూచించారు.

### పోలీసులు కూడా కేసులు ఎదుర్కొక తప్పదు.. న్యాయవాది ఉమాపతి

వైసీపీ నాయకులపై అక్రమ కేసులు పెడుతున్న పోలీసులు సైతం కేసులు ఎదుర్కొక తప్పదని వైసీపీ న్యాయ విభాగం నాయకుడు, న్యాయవాది ఉమాపతి అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా వైసీపీ నాయకులు ఆనందంతో పొట్టేళ్లు కొడితే దానిపై కూడా కేసులు పెట్టారన్నారు. వాస్తవంగా ఆ రోజు జన అభిమానం చూసి భయపడి.. అందర్నీ భయభ్రాంతులకు గురి చేసేందుకే ఇలాంటి కేసులు పెట్టారన్నారు. అసలు ఆర్మ్స్ యాక్ట్ ఎందుకు పెడుతారో పోలీసులు సమాధానం చెప్పాలన్నారు. పొట్టెళ్లను కొడవళ్లతో నరికితేనే ఈ సెక్షన్ ఉపయోగిస్తే.. జాతర్లు జరిగినప్పుడు కూడా అందరిపై కేసులు పెట్టాల్సి ఉంటుందన్నారు. లెజెండ్ సినిమా సమయంలో వందల మంది అభిమానుల సమక్షంలో పొట్టేళ్లు కొట్టి.. వాటి తలలతో బాలక్రిష్ణ కటౌట్ కి హారం కూడా వేశారన్నారు. ధర్మవరంలో మంత్రి సత్యకుమార్, శ్రీరామ్ ను ఊరేగిస్తున్నప్పుడు వందలాది మంది జనం మధ్య పొట్టేళ్ల తలలు నరికారన్నారు. మరి వాటన్నింటిమీద కేసులు పెట్టారా అని ప్రశ్నించారు. గుల్జార్ పేటలో టీడీపీ కాంట్రాక్టర్ అక్కడ రోడ్డు వేసే క్రమంలో జెండా దిమ్మెను తొలగించారని.. వైసీపీ నాయకుడు దాదు అక్కడ కేవలం నిల్చుని ఉన్నాడన్నారు. మరి అలాంటి వ్యక్తిపై కేసులు పెడుతారని ప్రశ్నించారు. వైసీపీ నాయకులు నిరసన చేస్తుంటే సీఐలు వాడిన భాష ఏంటనని నిలదీశారు. 23మంది పై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టారని.. వీటన్నింటికీ భయపడేది లేదన్నారు. ఇప్పుడు కీలక నాయకులందరి మీద కేసులు పెడితే మున్సిపల్ ఎన్నికల సమయంలో వారిని బైండ్ ఓవర్ చేసి బయటకు రాకుండా చేయవచ్చనే కుట్ర ఇందులో ఉందన్నారు. ఇలాంటి అక్రమ కేసులను ఎదుర్కొంటామని.. అలాగే పోలీసులపై కూడా కేసులు పెట్టి.. కోర్టుకు రప్పిస్తామని ఉమాపతి అన్నారు.

ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ సీనియర్ న్యాయవాదులు ఉమాపతి, నాగన్న , రాజశేఖర్, యాదవ్ వై.యస్.ఆర్.సి.పి బీసీ సెల్ బెస్త వెంకటేశులు ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి లబ్బే రాఘవ, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి తాడిమర్రి నరేంద్ర, సాకే విక్రం, వెంకటేష్, మోహన్, గణేష్ వై.యస్.ఆర్.సి.పి జిల్లా యువజన సెక్రెటరీ హీదయ్ తుల్లా, దూదు తదితరులు పాల్గొన్నారు.

# గర్భాశయ క్యాన్సర్ పై అవగాహన సదస్సు

## ఐఎంఏ నంద్యాల మహిళా వైద్య విభాగం,రోటరీ ఇన్నర్ వీల్ సంయుక్త నిర్వహణ

### వివిధ అంశాలపై ప్రసంగించిన మహిళా వైద్యులు నాగమణి, లక్ష్మీ సౌజన్య,సునీత, రాధిక,గీతా వాణి




**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 30,(రిపబ్లిక్ న్యూస్)** :భారతీయ వైద్య సంఘం నంద్యాల శాఖ మహిళా వైద్య విభాగం, నంద్యాల రోటరీ క్లబ్ ఇన్నర్ వీల్ మహిళా విభాగం సంయుక్త నిర్వహణలో లైఫ్ మహిళా హెల్త్ క్లబ్ ప్రాంగణంలో క్యాన్సర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు.నంద్యాల ఐఎంఏ మహిళా వైద్య విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి అధ్యక్షతన రోటరీ ఇన్నర్ వీల్ మహిళా విభాగం అధ్యక్షురాలు మల్లీశ్వరి నిర్వహణలో జరిగిన ఈ సదస్సులో డాక్టర్ నాగమణి, డాక్టర్ సునీత మంచి ఆరోగ్యానికి జీవన శైలిలో మార్పుల గురించి, డాక్టర్ లక్ష్మీ సౌజన్య గర్భాశయ,అండాశయ క్యాన్సర్ పై, డాక్టర్ రాధిక గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్, వ్యాక్సిన్ ఆవశ్యకత పై, డాక్టర్ గీతా వాణి రొమ్ము క్యాన్సర్,మామోగ్రామ్ అంశంపై సదస్సుకు హాజరైన మహిళలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ మాధవి మాట్లాడుతూ నంద్యాల ఐఎంఏ" సేవే స్ఫూర్తిగా, బాధ్యతే బాటగా" ప్రజా ఆరోగ్య అవగాహన సదస్సులు,శిబిరాలు, ప్రత్యేకించి బాలికల ఆరోగ్య సంరక్షణ కోసం కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో నంద్యాల రోటరీ క్లబ్ ఇన్నర్ వీల్ మహిళా విభాగం అధ్యక్షురాలు మల్లీశ్వరి, సీనియర్ వైద్యులు డాక్టర్ నాగమణి,డాక్టర్ నర్మద, డాక్టర్ వసుధ,రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య, నంద్యాల ఐఎంఏ మహిళా విభాగం కార్యదర్శులు డాక్టర్ శైలజ, డాక్టర్ సునీత, కోశాధికారి డాక్టర్ హరిత,డాక్టర్ రాధిక, డాక్టర్ గీతావాణి, ఇన్నర్ వీల్ మహిళా విభాగం ప్రతినిధులు గోళ్ల పద్మ, శైలజ, సుశీల పాల్గొన్నారు.

# రైల్వే ట్రాక్ పై యువకుడి మృతదేహం



**మహానంది, డిసెంబర్30,( రిపబ్లిక్ న్యూస్).** గోపవరం నందిపల్లి మధ్యలో రైల్వే ట్రాక్ పై అనుమానాస్పద యువకుని మృతదేహం గుర్తించినట్లు హెడ్ కానిస్టేబుల్ కలీల్ తెలిపారు. మంగళవారం గోపవరం నందిపల్లి మధ్యలో ట్రాక్ పై మృతదేహం ఉన్నట్లు సమాచారం వచ్చిందన్నారు. సంఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించగా సిరివెళ్ల మండలం గంగవరం గ్రామానికి చెందిన గిద్దలూరు రాజ్ (23 ) గా గుర్తించినట్లు తెలిపారు.పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పోలీస్ శాఖలో సిబ్బంది సమర్థవంతమైన పనితీరు మెరుగైన పోలీసింగ్ ద్వారా నేరాల తగ్గుదల

### జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ 2025 సంవత్సరానికి సంబంధించిన నేర గణాంకాలను నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ వెల్లడించారు

**నంద్యాల క్రైం, డిసెంబర్ 30, (రిపబ్లిక్ న్యూస్):** పోలీసు సిబ్బంది సమర్థవంతమైన విధుల నిర్వహణ, సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించడం, డ్రోన్ పట్రోలింగ్ (11 డ్రోన్లు), నేరాలు అధికంగా జరిగే ప్రాంతాలలో 3598 సీసీ కెమెరాల ఏర్పాటు, మెరుగైన పర్యవేక్షణ వ్యవస్థ, డేటా ఆధారిత నేర విశ్లేషణ, విజిబుల్ పోలీసింగ్ పెంపు, కేసుల ట్రయల్ ప్రక్రియపై నిరంతర పర్యవేక్షణ, శిక్షల ఆధారిత పోలీసింగ్ విధానం అమలు చేయడం వలన 2025 సంవత్సరంలో నంద్యాల జిల్లాలో నేరాలు గణనీయంగా తగ్గాయని తెలిపారు. నేర గణాంకాలు1.నేరాల తగ్గుదల:2024 సంవత్సరంలో 5,468 కేసులు నమోదు కాగా, 2025 సంవత్సరంలో 4,523 కేసులు మాత్రమే నమోదు అయ్యాయి.దీని ద్వారా మొత్తం నేరాల రేటు 17% తగ్గింది.2.హత్యలు, హత్యాయత్నాలు, కిడ్నాప్ కేసులు, హత్యలు : 2024లో 46 హత్య కేసులు, 2025లో 22 హత్య కేసులు నమోదు అయ్యాయి. 2025లో జరిగిన హత్యలు ప్రధానంగా కుటుంబ కలహాలు, ఆస్తి, డబ్బు వివాదాలు, అక్రమ సంబంధాలు, రాజకీయ కారణాల వల్ల చోటు చేసుకున్నవి.హత్య కేసులు 52% తగ్గాయి.హత్యల తగ్గుదలకు కారణాలు : కొత్తగా రౌడీ షీట్లను తెరవడం రౌడీలకు క్రమం తప్పకుండా కౌన్సెలింగ్ నిర్వహించడం హైవే పట్రోలింగ్ పెంపు, బీట్ వ్యవస్థ బలోపేతం, శక్తి బృందాల మోహరింపుహత్యాయత్నాలు: 2024లో 46 కేసులు, 2025లో 38 కేసులు నమోదు అయ్యాయి. హత్యాయత్న కేసులు 17% తగ్గాయి.కిడ్నాప్ :2024లో 21 కేసులు, 2025లో 11 కేసులు నమోదు అయ్యాయి. కిడ్నాప్ కేసులు 48% తగ్గాయి.3.ఆస్తి సంబంధిత నేరాలు : 2024లో మొత్తం 357 ఆస్తి నేర కేసులు, 2025లో 285 కేసులు నమోదు అయ్యాయి. ఆస్తి నేరాలు మొత్తం 20% తగ్గాయి.2024 :మొత్తం ఆస్తి నష్టం : రూ.5,48,22,368/-తిరిగి స్వాధీనం చేసుకున్న ఆస్తి : రూ3,04,76,380/- రికవరీ శాతం : 56%2025 : మొత్తం ఆస్తి నష్టం : రూ.3,91,69,447/-తిరిగి స్వాధీనం చేసుకున్న ఆస్తి : రూ2,29,71,832/-రికవరీ శాతం : 59%ఆస్తి నేరాలు తగ్గడానికి కారణాలు : మొబైల్, స్టాటిక్ ఫింగర్‌ప్రింట్ పరికరాల వినియోగం, సీసీ కెమెరాల ఏర్పాటు, 112 డయల్ వ్యవస్థ సమర్థవంతమైన వినియోగం, బీట్ వ్యవస్థ అమలుతో ఆస్తి నేరాలు తగ్గాయి.డకాయితీ: 2024, 2025 సంవత్సరాలలో దకాయితీ కేసులు నమోదు కాలేదు.దోపిడీ: 2024లో 6 కేసులు నమోదు కాగా, వాటిలో 5 కేసులు డిటెక్ట్ చేయబడ్డాయి, 1 కేసు ఫాల్స్. 2025లో 8 దోపిడీ కేసులు నమోదు కాగా, వాటిలో 6 కేసులు డిటెక్ట్ చేయబడ్డాయి.సాధారణ దొంగతనాలు :2024లో 212 కేసులు, 2025లో 162 కేసులు నమోదు అయ్యాయి.సాధారణ దొంగతనాలు 24% తగ్గాయి.పగటి పూట ఇళ్ల దొంగతనాలు : 2024లో 28 కేసులు, 2025లో 35 కేసులు నమోదు అయ్యాయి. పగటి పూట ఇళ్ల దొంగతనాలు 25% పెరిగాయి.రాత్రి పూట ఇళ్ల దొంగతనాలు : 2024లో 111 కేసులు, 2025లో 80 కేసులు నమోదు అయ్యాయి.రాత్రి పూట ఇళ్ల దొంగతనాలు 28% తగ్గాయి.రోడ్డు ప్రమాదాలు : 2024లో 528 రోడ్డు ప్రమాదాలు జరిగి 271 మంది మరణించారు.2025లో 542 రోడ్డు ప్రమాదాలు జరిగి 279 మంది మరణించారు. గత సంవత్సరంతో పోలిస్తే ప్రమాదాలు 2.6%, మరణాల రేటు 3% పెరిగింది. బ్లాక్ స్పాట్లను గుర్తించి వివిధ శాఖలతో సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నాము.మహిళలపై నేరాలు : 2024లో 1 వరకట్న మరణ కేసు, 2025లో కూడా 1 కేసు నమోదైంది. 2024లో 9 అత్యాచార కేసులు, 2025లో 3 కేసులు నమోదు అయ్యాయి.2024లో 32 పోక్సో కేసులు, 2025లో 22 కేసులు నమోదు అయ్యాయి.మహిళలపై నేరాలు మొత్తం 38% తగ్గాయి.మిస్సింగ్ కేసులు : 2024 మిస్సింగ్ బాలికలు, 115 (114 మందిని గుర్తించారు)మిస్సింగ్ మహిళలు : 208 (203 మందిని గుర్తించారు)2025 : మిస్సింగ్ బాలికలు : 125 (122 మందిని గుర్తించారు) మిస్సింగ్ మహిళలు : 238 (219 మందిని



గుర్తించారు)ఎస్సీ / ఎస్టీ కేసులు : 2024లో 136 కేసులు, 2025లో 76 కేసులు నమోదు అయ్యాయి.ఎస్సీ / ఎస్టీ కేసులు 44% తగ్గాయి. సైబర్ నేరాలు : 2024 కేసులు 19నష్టం రూ.5,28,76,787/- ఫ్రీజ్ చేసిన మొత్తం : రూ. 34,65,794/- బాధితులకు చెల్లించిన మొత్తం : రూ. 19,67,674/-2025 : కేసులు : 19నష్టం : రూ.2,53,23,302/-ఫ్రీజ్ చేసిన మొత్తం : రూ.60,22,192/-బాధితులకు చెల్లించిన మొత్తం : రూ.32,50,300/-సోషల్ మీడియా నేరాలు : 2024లో 21 కేసులు, 21 మంది అరెస్టు. 2025లో 18 కేసులు, 17 మంది అరెస్టు. సోషల్ మీడియా నేరాలు 14% తగ్గాయి.ప్రజా ఫిర్యాదులు : 2025లో మొత్తం 4,313 ఫిర్యాదులు అందగా, 4,156 పరిష్కరించబడ్డాయి, 157 పెండింగ్‌లో ఉన్నాయి.లోక్ అదాలత్ : 2025 సంవత్సరంలో నిర్వహించిన 4 లోక్ అదాలత్‌లలో 3,008 కేసులు పరిష్కరించబడ్డాయి.మొబైల్ రికవరీ మేళా : బాధితులు కోల్పోయిన 1,450 మొబైల్ ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అందజేయబడినవి. వాటి మొత్తం విలువ రూ. 2,68,25,000/-.ప్రజలకు విజ్ఞప్తి : మొబైల్ ఫోన్ పోయినట్లయితే 9121101107 నంబర్‌కు వాట్సాప్ లో "హాయ్" అని పంపాలి. లింక్ స్వయంచాలకంగా వస్తుంది. వివరాలు నమోదు చేసిన వెంటనే మొబైల్‌ను రికవరీ చేసి త్వరితగతిన బాధితునికి అందజేస్తాము.సీసీ కెమెరాలు :జిల్లాలో నేరాలు జరిగే ప్రాంతాలను గుర్తించి దాతల సహకారంతో 3,000 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి ప్రణాళిక సిద్ధం చేయబడింది.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయబడ్డాయి.ఎన్.పి.కేసులు : 2024లో 17 కేసులు, 58 మంది అరెస్టు, 42 కిలోల గంజాయి, 5 మోటార్ సైకిళ్లు, 1 కారు స్వాధీనం.2025లో 18 కేసులు, 61 మంది అరెస్టు, 29.838 కిలోల గంజాయి, 6 మోటార్ సైకిళ్లు, 1 కారు స్వాధీనం.అమలు చర్యలు :ఏంవి యాక్ట్ కేసులు :2024 : 68,526 కేసులు జరిమానా ₹ 3,31,84,207/-రికవరీ : 28,828 కేసులు రూ.1,24,49,986/-2025 : 88,113 కేసులు జరిమానా రూ. 4,87,38,070/-రికవరీ : 46,095 కేసులు రూ.1,75,60,510/-మైనర్ డ్రైవింగ్ : 2024 : నీల్, 2025 : 1,012 కేసులు, జరిమానా రూ. 50,60,000/-డ్రంక్ అండ్ డ్రైవ్ : 2024 : 3,879 కేసులు2025 : 8,666 కేసులు, ఓపెన్ డ్రింకింగ్ :2024 : 18,516 కేసులు2025 : 20,252 కేసులు.ఏపీ ప్రొహిబిషన్ కేసులు : 2024 : 684 కేసులు, 835 అరెస్టులు, 60 వాహనాలు, 14,736 లీటర్లు2025 : 167 కేసులు, 263 అరెస్టులు, 12 వాహనాలు, 3,765.4 లీటర్లు ఐడి సారా, 200 లీటర్లు వాష్ఏపీ ఎక్సైజ్ కేసులు : 2024 : 773 కేసులు, 904 అరెస్టులు, 105 వాహనాలు, 15,293 లీటర్లు2025 : 283 కేసులు, 331 అరెస్టులు, 3 వాహనాలు, 1,598.14 లీటర్లుమట్కా : 2024 : 73 కేసులు, 133 అరెస్టులు, ₹ 19,60,052/,- 2025 : 52 కేసులు, 80 అరెస్టులు, ₹ 2,98,710/-జూదం :2024 : 220 కేసులు, 1,166 అరెస్టులు, రూ.29,21,050/- 2025 : 128 కేసులు, 845 అరెస్టులు, రూ.26,90,085/-కోడి పందాలు : 2024 : 5 కేసులు, 91 అరెస్టులు, ₹ 34,630/- 2025 : 12 కేసులు, 98 అరెస్టులు, ₹ 1,76,190/-కేసులలో శిక్షలు : 2024 సంవత్సరంలో 546 కేసుల్లో శిక్షలు విధించబడ్డాయి,2025 సంవత్సరంలో 941 కేసుల్లో శిక్షలు విధించబడ్డాయి. ఈ విధంగా శిక్షల శాతం 72% పెరిగింది.

# చెంచు గిరిజనులకు దీర్ఘకాలిక జీవనోపాధి కల్పించాలి

## నైపుణ్యాధారిత ఉత్పత్తులపై ప్రత్యేక దృష్టి సారించండి -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 30,(రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలోని చెంచు గిరిజనులకు మెరుగైన, స్థిరమైన జీవనోపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో గిరిజన ఉత్పత్తులపై శిక్షణ మరియు జీవనోపాధి అవకాశాలపై సమావేశం నిర్వహించారు. డీఎఫ్ఓ విఘ్నేష్ అపోవా, డీఆర్ఓ రామునాయక్ తో పాటు సంబంధిత శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని 48 చెంచుగూడెంలలో సుమారు 9 వేల మంది గిరిజనులు నివసిస్తున్నారని, వీరిలో ఎక్కువ మంది అటవీ ఉత్పత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని తెలిపారు. తేనె, ఉసిరి (ఆమ్ల), ఇతర అటవీ ఉత్పత్తుల సేకరణతో పాటు, జ్యూట్ బ్యాగుల తయారీ, గుడ్డ సంచులు, పేపర్ కప్పులు, పుట్టగొడుగుల సాగు, తేనెటీగల పెంపకం వంటి నైపుణ్యాధారిత కార్యకలాపాల ద్వారా వారికి మెరుగైన ఆదాయం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. నైపుణ్యాభివృద్ధి ఆధారిత ఉత్పత్తులపై దృష్టి సారించి సమగ్ర కార్యాచరణ అమలు చేయాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నాటు సారా కాయడం, సేవించడం వంటి దురలవాట్లకు స్వస్తి చెప్పి, నైపుణ్యాభివృద్ధి వైపు గిరిజనులను ఆకర్షించి ప్రత్యామ్నాయ జీవనోపాధులు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. NSTR ద్వారా ఇప్పటికే పుట్టగొడుగుల సాగు, జ్యూట్/గుడ్డ సంచుల తయారీ, తేనెటీగల పెంపకం వంటి కార్యక్రమాలు ప్రారంభించామని, వీటిని మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. దీర్ఘకాలిక జీవనోపాధి దిశగా గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అటవీ ఉత్పత్తుల ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. జ్యూట్ బ్యాగులు, జాట్రోఫా ఉత్పత్తులు, పేపర్ కప్పుల తయారీ వంటి కార్యకలాపాలను శ్రీశైలం ప్రాజెక్ట్ ప్రభావిత ప్రాంతాలతో అనుసంధానం చేయాలని ఆదేశించారు.డిఆర్డిఏ వద్ద మార్కెటింగ్ కోసం ఆన్‌లైన్ ప్లాట్‌ఫారం అందుబాటులో ఉందని, ఐటీడీఏ, డిఆర్డిఏ ద్వారా ఆర్ఏఎస్ సభ్యులను గుర్తించి శిక్షణ ఇచ్చామని, ముఖ్యంగా తేనెటీగల పెంపకానికి శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని క్షేత్రాలు, అన్ని ఆలయాలలో, జాతర రోజుల్లో స్థానిక గిరిజన ఉత్పత్తుల విక్రయానికి స్టాళ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ఉత్పత్తి%-%నైపుణ్యం%-%మార్కెటింగ్ మూడింటినీ అనుసంధానం చేసి సమగ్రంగా పని చేయాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. నంద్యాలలో 25 లక్షల వ్యయంతో బ్యాంకు సహకారంతో యూనిట్ ఏర్పాటు ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

# మహానందిలో వైభవంగా 'ముక్కోటి' పూజలు





### - వైకుంఠ ఏకాదశి సందడి
### - లక్ష పుష్పాలంకరణలో కోదండరాములు

**మహానంది, డిసెంబర్ 30, (రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలోని ప్రముఖ శైవక్షేత్రం అయిన మహానందిలో వైకుంఠ ఏకాదశి వేడుకలు వైభవంగా జరిగాయి. నంద్యాల పార్లమెంట్ మాజీ సభ్యుడు పోచా బ్రహ్మానంద రెడ్డి, రామ పుల్లమ్మల ఆర్థిక సహకారంతో ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం తెల్లవారుజామున శ్రీ సీతారామచంద్ర స్వామి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించారు. స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకిలో కొలువు తీర్చి మేళ తాళాలతో ఉత్తర ద్వారం వద్దకు తీసుకొచ్చారు. ఏఈఓ ఎరమల మధు, ఆలయ వేదపండితులు రవిశంకర్ అవధాని, అర్చకులు సుబ్బయ్య శర్మ, శరభయ్య శర్మ, రఘుశర్మ, తదితరులు ఉత్తర గాలిగోపురం వాకిలికి ద్వారపూజ చేసిన తర్వాత ఉపచార పూజ, తిరుప్పావై సేవలు శాస్త్రోక్తంగా చేపట్టారు. అనంతరం భక్తులకు ఉత్తరద్వారం ద్వారా ధర్శనం కల్పించారు. ఉదయం మూల మూర్తులైన శ్రీ సీతా సమేత శ్రీ కోదండ రాముల వారికి సుమారు 500 కిలోలతో లక్ష పుష్పార్చన ఘనంగా జరిగింది.

### వైకుంఠ సందడి:

వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని మహానంది క్షేత్రం మంగళవారం భక్తజనంతో కిటకిటలాడింది. వేకువజాము నుంచే వేలాదిగా తరలివచ్చిన భక్తులు ఉత్తర ద్వారం ద్వారా స్వామి, అమ్మవారిని దర్శించుకున్నారు. ఉత్తర ద్వారంలో కొలువుదీరిన శ్రీ సీతా సమేత కోదండ రాములను దర్శించి భక్తులు వైకుంఠ ఏకాదశి దర్శన ఫలాన్ని పొందారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్యక్రమాల్లో ఆలయ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య, సిబ్బంది పాల్గొన్నారు.



# ఈవీఎం గోదాములను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.




**నంద్యాల, డిసెంబర్ 30:** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా పట్టణంలోని టేక్కే మార్కెట్ యార్డ్‌లో ఉన్న ఈవీఎంలను భద్రపరిచిన గోదాములను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మంగళవారం ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాముల వద్ద ఏర్పాటు చేసిన సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంల భద్రతకు సంబంధించి చేపట్టిన రక్షణ చర్యలు, భద్రతా ప్రమాణాలు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం సక్రమంగా అమలవుతున్నాయా లేదా అన్న విషయాన్ని ఆమె సమగ్రంగా సమీక్షించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్‌లో సంతకం చేసి తనిఖీలను అధికారికంగా నమోదు చేశారు.ఈవీఎంల భద్రత అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని, గోదాముల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. భద్రతా విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు కొనసాగించాలని, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులకు ఆమె స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. డిఆర్ఓ రామునాయక్, ఆర్డీఓ విశ్వనాధ్, తాసిల్దార్ సత్య శ్రీనివాసులు, ఎలక్షన్ డీటీ మనోహర్ కలెక్టర్ వెంట వున్నారు. అలాగే రాజకీయ పార్టీల తరపున ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుంచి సయ్యద్ రియాజ్ భాష, టిడిపి నుంచి శివరామిరెడ్డి, వైయస్సార్సీపి నుంచి సాయిరాం రెడ్డి, బిజెపి నుంచి కే చంద్రశేఖర్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి ప్రదీప్, సిపిఐ నుంచి నరసింహులు తదితర పార్టీ ప్రతినిధులు హాజరై పర్యవేక్షణలో పాల్గొన్నారు.

రివైండ్ 2025

# రైతులకు కలిసి రాని కాలం



హైదరాబాద్ డిసెంబర్ 30( రిపబ్లిక్ న్యూస్)
పంట పండించే రైతులకు ఏటా కష్టాలు తప్పడం లేదు. విత్తనాలు మొదలుకుని, యూరియా, ఇతర క్రిమి సంహారక మందులు ఇలా అనేక చోట్ల దగాపడుతూనే ఉన్నాడు. కాలం కలిసి వస్తే గిట్టుబాటు ధరల సమస్. కాలం కసలి రాకపోతే పంటలు ఎండిపోవడంతో వచ్చే కష్టాలు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్నదాతల విషయంలో ఎందుకనో స్పష్టమైన విధానంలో ముందుకు రావడం లేదు. రైతుభరోసా పేరుతో బురిడీ కొట్టించడం తప్ప సకాలంలో ఎరువులు విత్తనాలు సరఫరా చేయడం లేదు. యూరియా కష్టాలు తీరడం లేదు. పంటలను సకాలంలో కొనడం లేదు. కొన్నా గిట్టుబాటు ధరలు చెట్టించడం లేదు. ఈ సమస్యలు ఎవరు అధికారంలోకి వచ్చినా తీరడం లేదు. 2025 సంవత్సరంలో రైతులకు పెద్దగా లాభం దక్కలేదు. కష్టపడ్డా గిట్టుబాటు ధరలు దక్కలేదు. అన్ని పంటలకు ఇదే సమస్య ఉంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఈ సమస్యల కారరణంగా రైతులు ఏటా చిత్తవుతున్నారు. ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. రైతులను, నిపుణులను కూర్చోబెట్టి చర్చించడం లేదు. ఈయేడు పత్తి, మిర్చి, వరి పంటలను అధిక వర్షాలు దెబ్బతీసాయి. వచ్చిన పంటలను అమ్ముకుందామంటే గిట్టుబాటు ధరలు రావడం లేదు. రకరరకాల కారణాలతో గిట్టుబాటు ధరలు ఇవ్వడం లేదు. పత్తిరైతుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ ఇదే దుస్థితి ఉంది. అధిక వర్షాలతో పంట దిగుబడి తగ్గిందంటే ధరల్లో కోత విధించడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మొదట్లో సీసీఐకి పత్తిని విక్రయించిన చాలామంది రైతులకు మద్దతు ధర లభించలేదు. తేమ పేరిట ధర తగ్గించడంతో రైతులు నష్టపోవాల్సి వచ్చింది. కొద్దిమంది నిల్వచేసుకుని ఇప్పుడు అమ్ముకుందామంటే సీసీఐ కోత విధించడంతో పాటు పత్తి బీబీ స్పెషల్ నుంచి మెక్‌మోడ్ కుమారిందని నెల వ్యవధిలో రూ.100కు పైగా కోత విధించారు. అయినా మద్దతు ధరకు రూ.100 నుంచి రూ.200 వరకు తగ్గించి కొనుగోళ్లు చేస్తుండటంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. వానలతో ఇబ్బందులు పడి పంటను సరైన ధర వచ్చే వరకు చూసి విక్రయిద్దామంటే ఇప్పుడు నాణ్యత పేరుతో కోతలు విధిస్తున్నారని, ప్రభుత్వం ఎలాంటి కొర్రీలు పెట్టకుండా పంటను కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఏటా పత్తి రైతుకు సీజన్ ఆరంభం నుంచి తిప్పలు తప్పడం లేదు. ప్రతికూల పరిస్థితుల్లో చేతికి వచ్చిన కొద్దిపాటి పత్తిని అమ్ముకునేందుకు కష్టాలు పడాల్సివస్తోంది. మొదట్లో తేమ పేరుతో మద్దతు ధర దక్కలేదు, ఇప్పుడేమో నాణ్యత లేదంటూ సీసీఐ ధరల్లో కోత విధించడంతో రైతులు నష్టపోతున్నారు. నెల రోజుల వ్యవధిలో రూ.100కు పైగా కోత పెట్టడంపై పత్తి రైతులు ఆందోళన చెందుతున్నారు. సీసీఐ రూ.8,010 మద్దతు ధర ఇస్తుండగా, గరిష్టంగా రూ.7,800 తో మాత్రమే పత్తి కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది ఉభయ రాష్ట్రాల్లో వేల ఎకరాల్లో పత్తి పంట సాగు చేపట్టారు. జిల్లా కేంద్రంలో 1 చొప్పున కొనుగోలు కేంద్రాలను సీసీఐ ఏర్పాటు చేసింది. పత్తిలో తేమ సంగతి పక్కన పెడితే పత్తిలో నాణ్యతాప్రమాణాలు తగ్గుతున్నాయని తొలుత రూ.50 కోత పెట్టి రూ.8,060 ధరతో కొనుగోళ్లు చేపట్టారు. మళ్లీ మరోమారు రూ.50 కోతపెట్టింది. ప్రస్తుతం పత్తిలో 8 శాతం తేమ ఉంటే రూ.8,010 మద్దతు కొనుగోలు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నా, గరిష్టంగా రూ.7,800 ధర మాత్రమే పెడుతున్నట్లుగా రైతులు చెబుతున్నారు. సీసీఐ నిబంధనలతో విసుగు చెందిన రైతులు నగదు ధరలకు ప్రైవేట్ వ్యాపారులకు రూ.7 వేలకే విక్రయిస్తున్నారు. ఇదే అదనుగా భావించిన వ్యాపారులు తక్కువ ధరలను చూపి పత్తి కొనుగోలు చేస్తూ రైతులను ముంచుతున్నారు. సీసీఐ నిబంధనలు రైతులకు ఇబ్బందికరంగా మారడంతో దిక్కుతోచని స్థితుల్లో గ్రామాల్లో ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముతున్నారు.
రైతుల నుంచి తక్కువ ధరలకు కొనుగోలు చేసిన వ్యాపారులు కపాస్ యాప్‌లో బుక్ చేసుకుని రైతుల పేరిట భూమి కాగితాలు, ఆధార్ చూపించి లాభాలు పొందుతున్నారు. వ్యాపారులకు కొనుగోలు సెంటర్ల వద్ద కొంతమంది ఆఫీసర్లు కొమ్ముకాస్తున్నారనే విమర్శలున్నాయి. సీసీఐ తీరుతో రైతులు నష్టపోతుండగా, రైతుల నుంచి కొనుగోలు చేసి వ్యాపారం చేసే దళారులు బాగుపడుతున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఆంధ్రాలో 2025 సంవత్సరం మొత్తంలో రైతు పండించిన ఏ పంటకూ గిట్టుబాటు ధర కాదు కదా ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కూడా రాలేదు. మిర్చి ధర సగానికి పడిపోయింది. ప్రభుత్వం ప్రకటించిన వ్యత్యాస ధర పథకం ఏమైందో తెలియదు. పొగాకు లెటర్ ఇచ్చిన కంపెనీలు పొగాకు కొనకుండా ఎగనామం పెట్టారు. ప్రభుత్వం 6 వేలకు, 9 వేలకు కొనిపిస్తానని కేంద్రాలు తెరిచింది. ప్రభుత్వం ప్రకటించిన ధర 10 శాతం మందికి కూడా రాలేదు. అత్యధిక భాగం 3 వేలకు అమ్ముకోవాల్సి వచ్చింది. ఇంకా రైతుల దగ్గర పొగాకు ఉండిపోయింది. ఉల్లి రైతుకు కిలోకు రూపాయి కూడా రాని సందర్భాలు ఉన్నాయి, పారబోసిన సందర్భాలు ఉన్నాయి, పశువులను మేపిన సందర్భాలు ఉన్నాయి. హెక్టారుకు 50 వేలు ఎవరికి ఇచ్చారో, ఎందరికి ఇచ్చారో తెలియదు. మామిడి రైతులకు కిలో 12 రూపాయలకు కొనాలని, 4 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ముదరా ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ముదరా 190 కోట్లు తీసుకున్న ఫ్యాక్టరీలు కుమ్మక్కై కిలో రూ.3 నుండి రూ.6 మధ్యనే కోనుగోలు చేశాయి. రైతులు రోడ్లపై పారబోయడం, చెట్లను నరికి వేయడం చూశాం. కోకో రైతులకు 11.84 కోట్ల రూపాయలు ఇచ్చారు. సగం మంది రైతులకే అందాయి. ముందుగా అమ్ముకున్న రైతులు ఉసూరుమన్నారు. పత్తి సిసిఐ కొనుగోలు కేంద్రాలు పెట్టినా ప్రైవేట్ వ్యాపారుల పెత్తనమే సాగింది. క్వింటాలు రూ.7710 మద్దతు ధర కాగా, రైతులు రూ.5000 నుండి రూ.6000 మధ్యనే అమ్ముకుంటున్నారు. టమోటా రైతులు పశువులు మేపుకున్న పరిస్థితి చూశాం. పప్పుసెనగ, మొక్కజొన్న అయినకాడికి అమ్ముకోవడం తప్ప ప్రభుత్వం ఆదుకున్నది లేదు. అరటికాయలు మార్కెట్‌కు తెచ్చిన ఖర్చులు కూడా రావడం లేదని తోటలలో వదిలివేయడం, పశువులను మేపడం చూశాం. రైతులు కోల్పోయింది వేల కోట్లు, ప్రభుత్వం చెల్లించింది 201 కోట్లుగా తేలింది. మొత్తంగా పంట ఏదైనా కష్టం తప్పడం లేదు..నష్టం తప్పడం లేదు. పాలకులు మాత్రం మాటలతో సరిపెడుతున్నారు.

# కృత్రిమ మేధస్సులో చారిత్రక సంవత్సరం




**కృత్రిమ మేధస్సులో ఒక చారిత్రక సంవత్సరం...**

**ప్రపంచాన్ని మార్చేసిన ఆవిష్కరణలు!**

**2025లో జీపీటీ-5, జెమినై 3 వంటి అత్యంత శక్తిమంతమైన ఏఐ మోడల్స్ విడుదల**

**ఓపెన్ సోర్స్ రంగంలో చైనా ఆధిపత్యం.. అమెరికాకు గట్టి పోటీ**

**సామాన్యుడి జీవితంలోకి ఏఐ.. ఆఫీస్ పనులు, ఫోన్లలో సర్వసాధారణం**

**వైద్య, విజ్ఞాన శాస్త్రాల్లో పెనుమార్పులు.. వేగవంతమైన పరిశోధనలు**

**ఏఐ నైతికత, భద్రతపై పెరిగిన ఆందోళనలు.. ప్రభుత్వాల నియంత్రణలు**



హైదరాబాద్ డిసెంబర్ 30( రిపబ్లిక్ న్యూస్)
కృత్రిమ మేధస్సు చరిత్రలో 2025 ఒక కీలకమైన మైలురాయిగా నిలిచిపోతుంది. గడిచిన 12 నెలల్లో, ఏఐ కేవలం ఒక శక్తిమంతమైన సాధనంగానే మిగిలిపోలేదు... అది మన దైనందిన జీవితంలో, ఆర్థిక వ్యవస్థలో అంతర్భాగంగా మారిపోయింది. సిలికాన్ వ్యాలీ నుంచి బీజింగ్ వరకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న టెక్ సంస్థలు సరికొత్త ఏఐ మోడల్స్‌ను ఆవిష్కరించి, యంత్ర మేధస్సు పరిధులను చెరిపేశాయి. ఇదే సమయంలో, ఈ సాంకేతికత వల్ల ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి ప్రపంచ దేశాల నాయకులు సిద్ధమయ్యారు. ఈ ఏడాదిలో ఏఐ రంగంలో జరిగిన ప్రధాన ఆవిష్కరణలు, అంతర్జాతీయ పోటీ, నైతిక విలువలపై జరుగుతున్న చర్చను ఈ ప్రత్యేక కథనంలో పరిశీలిద్దాం.

## సరికొత్త ఏఐ మోడల్స్ సృష్టించిన సంచలనాలు

ఈ ఏడాది ప్రారంభంలో ఓపెన్‌ఏఐ విడుదల చేసిన జీపీటీ-5 మోడల్, ఏఐ సామర్థ్యాలకు కొత్త ప్రమాణాలను నిర్దేశించింది. జీపీటీ-4 కంటే మెరుగైన తార్కిక నైపుణ్యాలు, ఎక్కువ మెమరీ, మల్టీమోడల్ (టెక్స్ట్, ఇమేజ్, వీడియోలను అర్థం చేసుకోవడం) సామర్థ్యాలతో ఇది అందరినీ ఆశ్చర్యపరిచింది.
లక్షల పదాలున్న పెద్ద డాక్యుమెంట్లను, క్లిష్టమైన కోడింగ్‌ను, చివరికి లైవ్ వీడియో స్ట్రీమ్‌లను కూడా ఇది విశ్లేషించగలదు. ఈ పురోగతితో చాట్‌జీపీటీ తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంది.
మరోవైపు, గూగుల్ డీప్‌మైండ్ తన తర్వాతి తరం మోడల్ జెమినై-3 ని 2025 చివర్లో ఆవిష్కరించింది. జీపీటీ-5కి గట్టి పోటీ ఇస్తూ, తార్కికత, సృజనాత్మకత, సామర్థ్యం వంటి అంశాల్లో ఇది అద్భుతమైన పనితీరు కనబరిచింది.
జూలైలో, దీని అధునాతన వెర్షన్ 'డీప్ థింక్' సిస్టమ్, అంతర్జాతీయ మ్యాథ్ ఒలింపియాడ్ స్థాయిలో బంగారు పతకం సాధించేలా క్లిష్టమైన గణిత సమస్యలను పరిష్కరించింది. ఇది కేవలం ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడమే కాకుండా, సాఫ్ట్‌వేర్లలో, వాస్తవ ప్రపంచంలో పనులు కూడా చేయగల 'ఏజెంట్' సామర్థ్యాన్ని ప్రదర్శించింది.
శాన్‌ఫ్రాన్సిస్కోకు చెందిన ఆంత్రోపిక్ సంస్థ విడుదల చేసిన క్లాడ్ 4.5 కూడా ప్రత్యేకంగా నిలిచింది. కోడింగ్, ఏజెంట్స్, కంప్యూటర్ వాడకంలో ప్రపంచంలోనే అత్యుత్తమ మోడల్‌గా పేరు తెచ్చుకుంది. ఒకేసారి 10 లక్షల టోకెన్ల (దాదాపు ఒక లైబ్రరీలోని పుస్తకాల సమాచారం) టెక్స్ట్‌ను ప్రాసెస్ చేయగల సామర్థ్యం దీని సొంతం.
ఇక, మెటా సంస్థ తన ఓపెన్ సోర్స్ వ్యూహాన్ని కొనసాగిస్తూ లామా-3 (%Llama% 3), లామా-4 (%Llama% 4) మోడల్స్‌ను విడుదల చేసింది. 405 బిలియన్ పారామీటర్లతో వచ్చిన లామా-4, అత్యాధునిక ఏఐ టెక్నాలజీని ప్రపంచవ్యాప్తంగా డెవలపర్లకు అందుబాటులోకి తెచ్చింది.

## ఓపెన్ సోర్స్ ఏఐలో పెరిగిన ప్రపంచ పోటీ

2025లో ఏఐ అభివృద్ధిలో ప్రపంచీకరణ స్పష్టంగా కనిపించింది. ముఖ్యంగా, ఓపెన్ సోర్స్ ఏఐ రంగంలో చైనా దూసుకువచ్చింది. చాలాకాలంగా ఈ రంగంలో అమెరికా గుత్తాధిపత్యం ఉండేది. కానీ, బీజింగ్‌కు చెందిన డీప్‌సీక్ సంస్థ తన 'డీప్‌సీక్ ఆర్1' మోడల్‌ను ఉచితంగా విడుదల చేసి సంచలనం సృష్టించింది. ఇది అంతర్జాతీయ ఏఐ లీడర్‌బోర్డులలో రెండో స్థానానికి చేరింది. దీని విజయం అమెరికా టెక్ కంపెనీలను సైతం ఆశ్చర్యపరిచింది. డీప్‌సీక్ బాటలోనే అలీబాబా, టెన్సెంట్ వంటి చైనా దిగ్గజాలు కూడా తమ ఓపెన్ సోర్స్ మోడల్స్‌ను విడుదల చేశాయి. దీంతో, ఈ ఏడాది చివరి నాటికి, ఓపెన్ సోర్స్ ఏఐలో చైనా ప్రపంచ నాయకుడిగా అవతరించింది.

## అందరి జీవితంలోకి ఏఐ

ఈ ఏడాది ఏఐ కేవలం ప్రయోగశాలలకే పరిమితం కాలేదు. మన ఆఫీసు పనుల నుంచి స్మార్ట్‌ఫోన్ల వరకు ప్రతిచోటా భాగమైంది. మైక్రోసాఫ్ట్ 365 కోపైలట్ సాయంతో లక్షలాది మంది ఆఫీస్ ఉద్యోగులు ఈమెయిల్స్ రాయడం, మీటింగ్స్‌ను సంగ్రహించడం, ప్రజెంటేషన్లు తయారుచేయడం వంటివి సులభంగా చేస్తున్నారు.గూగుల్ కూడా తన సెర్చ్ ఇంజిన్‌లో 'సెర్చ్ జనరేటివ్ ఎక్స్‌పీరియన్స్' ను పూర్తిగా అందుబాటులోకి తెచ్చింది. ఇకపై గూగుల్ కేవలం లింకులు కాకుండా, ప్రశ్నలకు నేరుగా సంభాషణ రూపంలో సమాధానాలు ఇస్తోంది. గూగుల్ జెమినై యాప్, ఆండ్రాయిడ్ 16లో వచ్చిన ఏఐ ఫీచర్లు యూజర్లకు కొత్త అనుభూతిని అందించాయి.
యాపిల్ కూడా 'యాపిల్ ఇంటెలిజెన్స్ 2.0'తో ఈ పోటీలో చేరింది. యూజర్ల డేటా భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, ఐఫోన్లు, మ్యాక్‌లలోనే నేరుగా పనిచేసే ఆన్-డివైస్ ఏఐని పరిచయం చేసింది.

## శాస్త్ర, వైద్య రంగాల్లో విప్లవం

వాణిజ్యపరమైన ఆవిష్కరణలతో పాటు, శాస్త్ర, వైద్య రంగాల్లో ఏఐ ప్రభావం అపారమైనది. గూగుల్ డీప్‌మైండ్ ఏఐ టూల్స్ కొత్త క్యాన్సర్ చికిత్సా మార్గాలను గుర్తించడంలో సహాయపడ్డాయి. ట్యూమర్ డీఎన్ఏను విశ్లేషించి, క్యాన్సర్‌కు కారణమయ్యే జన్యు ఉత్పరివర్తనాలను ఏఐ విజయవంతంగా గుర్తించింది.
అంతేకాదు, గణిత రంగంలో కొత్త సిద్ధాంతాలను కనుగొనడంలో, వాతావరణ మార్పులను అంచనా వేయడంలో ఏఐ కీలక పాత్ర పోషించింది. వరదలను ముందే పసిగట్టే గూగుల్ ఏఐ వ్యవస్థ ఇప్పుడు 150 దేశాల్లో 200 కోట్లకు పైగా ప్రజలకు సేవలు అందిస్తోంది.

## భౌగోళిక రాజకీయాలు, నైతిక సవాళ్లు

ఏఐ ఎంత వేగంగా అభివృద్ధి చెందుతోందో, దాని వల్ల తలెత్తే సవాళ్లు కూడా అంతే వేగంగా పెరుగుతున్నాయి. ఏఐ ఆధిపత్యం కోసం దేశాల మధ్య పోటీ తీవ్రమైంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ "విన్నింగ్ ది రేస్" నినాదంతో భారీ ఏఐ ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. అటు, యూరోపియన్ యూనియన్ కఠినమైన ఏఐ చట్టాలను అమలు చేసింది.ఈ ఏడాది టెక్ కంపెనీలు ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై సుమారు 1 ట్రిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టాయి. ఇది ఒక 'ఏఐ బబుల్'కు దారితీస్తుందనే ఆందోళనలు కూడా వ్యక్తమయ్యాయి.
అదే సమయంలో నైతిక సమస్యలు కూడా తెరపైకి వచ్చాయి. న్యూయార్క్‌లో ఒక యువకుడు మానసిక ఒత్తిడిలో ఉన్నప్పుడు ఏఐ చాట్‌బాట్‌తో మాట్లాడిన తర్వాత ఆత్మహత్య చేసుకున్న ఘటన తీవ్ర వివాదాస్పదమైంది. చాట్‌బాట్ అతడికి ధైర్యం చెప్పాల్సింది పోయి, ఆత్మహత్య ఆలోచనలను ప్రోత్సహించిందని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ ఘటన ఏఐ భద్రతపై తీవ్రమైన చర్చకు దారితీసింది. డీప్‌ఫేక్ వీడియోలు, ఏఐ సృష్టించిన తప్పుడు సమాచారం, కాపీరైట్ ఉల్లంఘనలు వంటి సమస్యలు కూడా పెరిగాయి.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# అనాధ బాలికలకు అండగా ఉంటాం

**కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింగ రావు**



**మల్లాపూర్ డిసెంబర్ 30 (రిపబ్లిక్ న్యూస్)** మల్లాపూర్ మండలంలోని రేగుంట గ్రామంలో తల్లితండ్రులను కోల్పోయి అనాథలుగా మిగిలిన ఇద్దరు ఆడపిల్లలకు కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగ రావు ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈరోజు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా జువ్వాడి నరసింగరావు ఫోన్ ద్వారా మాట్లాడి అనాథలైన ఆ ఇద్దరు ఆడపిల్లలకు ధైర్యం చెప్పారు. వారికి అండగా ఉంటామని వారు చదువుకోడానికి సహకరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానంద చారి, స్థానిక కాంగ్రెస్ నాయకులు ఏనుగు రాజారెడ్డి, పొన్నం భూమానందం, మిట్టపల్లి రాజేశ్వర్ రెడ్డి, మిట్టపల్లి నడిపి రాజారెడ్డి, నేరెళ్ల రాజారెడ్డి, నిమ్మల రాజేశం, ఇనుగుర్తి వినోద్, మురళి, సంతోష్, గుండోజి జనార్ధన్, ఎడమల నర్సారెడ్డి, ఏనుగు రాజు, బద్దం చిన్న రాజారెడ్డి, ఎండి అకుర్, ఎలేటి రాజారెడ్డి, బద్దం పెద్ద రాజారెడ్డి, ముల్క గంగారం, తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి చిరంజీవిని శాలువాతో సత్కరించిన చెర్ల కొండాపూర్ సర్పంచ్ దేవుని రవి



**రాయికల్ పట్టణం డిసెంబర్ 30( రిపబ్లిక్ న్యూస్)**జిగిత్యాల జిల్లా రాయికల్ మండలం చెర్ల కొండాపూర్ గ్రామ సర్పంచ్ దేవుని రవి రాయికల్ మండల అభివృద్ధి అధికారి బింగి చిరంజీవిని సాల్వాతో సత్కరించారు అలాగే పంచాయతీ అధికారి సుష్మ మేడమ్ ను కూడా సాల్వాతో సత్కరించారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దేవుని రవి మా గ్రామానికి ఇందిరమ్మ ఇల్లు అవసరం ఉన్నాయని గుర్తు చేశారు దానిని అంగీకరిస్తూ మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి చిరంజీవి మీరు అప్లికేషన్ పెట్టుకోండి ఎంక్వయిరీ చేసి ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఆర్మూర్ లక్ష్మీనారాయణ ఉన్నారు

## భూపతిపూర్లో ప్రధానోపాధ్యాయులు ఏనుగు రాజరెడ్డి మృతి పలువురు సంతాపం

**రాయికల్ పట్టణం డిసెంబర్ 30( రిపబ్లిక్ న్యూస్)**



రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు ఏనుగు రాజిరెడ్డి ఈరోజు పొద్దున చనిపోయారు ఆయన మృతి పట్ల గ్రామస్తులు ద్రిగ్భంతి వ్యక్తం చేస్తున్నారు గ్రామస్తులు శోకసముద్రం మునిగిపోయారు ఆయన మృతితో గ్రామంలో విషాదఛాయలు నెల కొన్నాయి

ఆయన మృతి పట్ల గ్రామ సర్పంచ్ గుర్రం భావన మహేందర్ గౌడ్ మాజీ సర్పంచ్ సుధాకర్ రావు గోపాల్ రెడ్డి జక్కుల చంద్రశేఖర్ యాచమనేని వెంకటేశ్వరరావు మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు యాచామనేని మహేశ్వరరావు మూట పెల్లి ఏలేటి రాజేందర్ రెడ్డి రాయికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఏనుగు వెంకటేశ్వరరావు భూపతిపూర్ కట్టే కొలగంగారాజం రాజు తదితరులు సంతాపం వెలిబుచ్చారు

## అంబరిపేట్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి పూజలు

**-ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం....స్వామికి ప్రత్యేక పూజలు**





**రాయికల్ పట్టణం డిసెంబర్ 30( రిపబ్లిక్ న్యూస్)** ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని స్వామి వారి దర్శనం చేసుకున్నారు. మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి జగిత్యాల జిల్లా అంబారిపేట్ గ్రామంలో వెంకటేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు చేసారుఈ సందర్భంగా జీవన్ రెడ్డి కి ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు అర్చకులు స్వామి వారి తీర్థ, ప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనాలు అందజేశారువారి వెంట. హస్నాబాద్ , అంబారిపేట్ గ్రామ యువకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బొకేలు, పుష్ప గుచ్చాలు, శాలువాలు తీసుకొని రావద్దు

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30 ( రిపబ్లిక్ న్యూస్)**

నూతన సంవత్సరం సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు,ప్రజలు బొకేలు,శాలువాలు, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలపడం సహజమని, అయితే వాటికి బదులుగా పేద విద్యార్థులకు ఉపయోగపడేలా శీతాకాలన్ని దృష్టిలో పెట్టుకుని చలి నుంచి రక్షణ పొందే దుప్పట్లు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. పేద విద్యార్థులకు చేదోడువాదోడుగా నిలవాలని, వాటిని త్వరలో విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పేద పిల్లలకు చలి నుంచి రక్షణగా , చలి కాలం దుప్పట్లు అందిచడం వలన వారి ఆరోగ్యరక్షణకు ఉపయోగపడతాయని తెలిపారు.

# రాయికల్ లక్ష్మి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న రాయికల్ తాసిల్దార్ నాగార్జున





**రాయికల్ పట్టణం డిసెంబర్ 30( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా పట్టణ కేంద్రంరాయికల్ లో ముక్కోటి ఏకాదశి సందర్భంగా పట్టణంలో గల లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని రాయికల్ తాసిల్దార్ నాగార్జున తన సిబ్బందితో దర్శించుకున్నారు కరీంనగర్ జిల్లాలో ఉత్తర ద్వారం కలిగిన ఏకైక దేవాలయం లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం రాయికల్లో ఉంది ఈరోజు పొద్దున నాలుగు గంటల 30 నిమిషాల నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపి భక్తుల కొరకు దర్శనార్థం ఉంచారు అప్పటికే వందల మంది



దర్శనానికి బారులు తీరారు సాయంత్రం వరకు భక్తుల సందడి ఉంటుందని ఆలయ అర్చకులు తిరునాగిరి వేణుగోపాల్ తెలిపారు 20వేల వరకు భక్తులు వచ్చారని ఆయన తెలిపారు జగిత్యాల మేడిపల్లి కోరుట్ల ఖానాపూర్ మల్లాపూర్ మెట్పల్లి మండలాలా నుండి అనేక మంది భక్తులు వచ్చారని అన్ని విధాల భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేశామని వేణుగోపాల్ అన్నరు ఈ కార్యక్రమంలో మండల గిద్ద వారి దాసరి పద్మయ్య గ్రామం మాజీ మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ డాక్టర్ పిప్పోజీ మహేందర్ బాబు అర్చకులు తిరునగిరి నరసయ్య శ్రీకాంత్ గోవిందుల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

## భూపతిపూర్ రోడ్డు ప్రమాదంలో

# చింతలూరు యువకుడి దుర్మరణం







**రాయికల్ పట్టణం డిసెంబర్30( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ మలుపు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో చింతలూరుకు చెందిన జటోటు భూమేష్ (19 )అని యువకుడు మృతిచెందగా దినేష్ అని యువకుడికి తీవ్ర గాయాలు అయినట్లు ఎస్సై సుధీర్ రావు తెలిపారు

పోలీసుల కథనం ప్రకారం ఇద్దరు యువకులు పల్సర్ ద్విచక్ర వాహనంపై రాయికల్ వచ్చి తిరిగి చింతలూరు వెళు _ండగా భూపతిపూర్ క్రాస్ రోడ్డు దాటిన తర్వాత మలుపు వద్ద గల ఇనుప రేలింగును ఢీకొట్టారు వాహనంపై ఉన్న భూమేష్ అక్కడికక్కడే మృతి చెందగా దినేష్ అనే యువకుడి గాయాలు అయ్యాయని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుదీర్ రావు తెలిపారు.

# నూతన సంవత్సరం ఆనందంగా మొదలవ్వాలి

**నిర్లక్ష్యం వల్ల విషాదంగా మారకూడదు- రాయికల్ ఎస్ ఐ సుధీర్ రావు**

**-వేడుకల పేరుతో ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే ఉపేక్షించం- మండల పరిధిలో పోలీస్, పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు.**

**రాయికల్ పట్టణం డిసెంబర్ 30( రిపబ్లిక్ న్యూస్)**

ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ గారి ఆదేశాల మేరకు రాయికల్ పోలీసు యంత్రాంగం పక్కా కార్యాచరణతో ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు రాయికల్ ఎస్ ఐ సుధీర్ రావు లిగారు తెలిపారు. పిల్లలు, పెద్దలు అందరూ కుటుంబ సభ్యులతో కలిసి తమ ఇండ్లలోనే నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. నూతన సంవత్సరం ఆనందంగా ప్రారంభం కావాలి గానీ, నిర్లక్ష్యం వల్ల విషాదంగా మారకూడదు" అని పేర్కొన్నారు.నూతన సంవత్సర వేడుకల దృష్ట్యా డిసెంబర్ 31వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి మండల పరిదిలో పోలీస్ యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉండి, పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో నిరంతర పెట్రోలింగ్తో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలీసుల అనుమతి లేకుండా ఎక్కడా నూతన సంవత్సర కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ గారి ఆదేశాల మేరకు రాయికల్ పోలీసు వారి సూచనలు, నిబంధనలు....1. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసుకునే కార్యక్రమాలు ప్రజ జీవనానికి భంగం కలిగించే విదంగా



ఉంటే చట్టప్రకారం చర్యలు తీసుకుంటాట. 2. టపాసులు, మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదని డీజే లు నిషేధం, వినియోగిస్తే సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తాం. 3. మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం, వాహనాలు ఇష్టానుసారంగా వేగంగా నడిపితే కేసులు నమోదు చేయడంతోపాటు జైలు శిక్ష విధించబడుతుంది. 4. ఇల్లు, ప్రవేట్ ఆస్తులపై, వీధి దీపాల పై రాళ్లు వేయడం, అద్దాలను పగలగొట్టడం, మహిళలను ఇబ్బంది పెట్టిన, అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాట. 5. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాట. 6. న్యూ ఇయర్ వేడుకలలో నిషేధిత డ్రగ్స్, గాంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. 7. మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో క్లోజ్ చేయాలి, మైనర్లకు మద్యం అమ్మకూడదు. 8. బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు పెడుతాం. 9. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని, వారి వల్ల ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే వారి సంరక్షకుల పైన కేసులు నమోదు చేస్తాం. 10. ఈ నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయన సరే నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవాలి. పై అంక్షలను ఎవరైన అతిక్రమించిన, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని, శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా పోలీస్ శాఖ కు ప్రజ సహకరించాలని కోరారు. 2026 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తూ, ప్రజలకు పోలీస్ శాఖ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు.

# నేడు అయోధ్యకు కేంద్రమంత్రి రాజ్‌నాథ్

**ద్వాదశి ఉత్సవాల్లో పాల్గొననున్న కేంద్రమంత్రి**



న్యూఢిల్లీ,డిసెంబరు 30 :

కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ బుధవారంనాడు అయోధ్య లో పర్యటించనున్నారు. శ్రీరామ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ప్రాణప్రతిష్ట ద్వాదశి ఉత్సవాల్లో ఆయన పాల్గొంటారు. ఈ విషయాన్ని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో రాజ్‌నాథ్ సింగ్ షేర్ చేశారు. ఈనెల 31న తాను అయోధ్యలో ఉంటానని, శ్రీరామజన్మభూమి తీర్థ క్షేత్రను దర్శించి, ప్రాణప్రతిష్ట ద్వాదశి ఉత్సవాల్లో పాల్గొంటానని తెలిపారు. ఈనెల 31న ప్రాణప్రతిష్ట ద్వాదశి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్టు శ్రీరామ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ ఇటీవల ప్రకటించారు. ఈ ఉత్సవాలకు రాజ్‌నాథ్ సింగ్‌ను ఆహ్వానించామని, ఆయన తన సమ్మతి తెలియజేశారని చెప్పారు. రక్షణ మంత్రి హాజరైతే సీఎం కూడా వచ్చే అవకాశం ఉందని చెప్పారు. కాగా, ప్రాణ్ ప్రతిష్ట ద్వాదశి ఉత్సవాల్లో రెండోరోజు శ్రీరామ జన్మభూమి మందిర్‌లో యజ్ఞాలు నిర్వహించనున్నారు. తత్వ కలశ్, తత్వ హోమం, మన్యు సూక్త హోమం, రామ్ తారక మంత్ర హోమం నిర్వహిస్తారు. సాయంత్రం పల్లకి ఊరేగింపు నిర్వహిస్తారు. విశ్వప్రసన్న తీర్థ జీ మహరాజ్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు జరుగుతాయి. గత నెలలో శ్రీరామ జన్మభూమి ఆలయ శిఖరంపై ధర్మధ్వజాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆవిష్కరించారు.

# సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌గా రమేశ్ బాధ్యతలు స్వీకరణ



హైదరాబాద్,డిసెంబరు 30: సైబరాబాద్ పోలీస్ కమిషనర్ గా 2005 బ్యాచ్ కు చెందిన డాక్టర్ ఎం. రమేశ్, మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన గతంలో ప్రొవిజనింగ్ అండ్ లాజిస్టిక్స్, పోలీస్ ట్రాన్స్ పోర్ట్ ఆర్గనైజేషన్ ఐజీ గా పని చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శాంతి భద్రతలను కాపాడడం, పారదర్శకత, ప్రజా పోలిసింగ్, ప్రజలందరికీ నిష్పక్షపాతంగా సేవలు అందించదానికి అధిక ప్రాధాన్యాన్ని ఇస్తామన్నారు. రానున్న నూతన సంవత్సర వేడుకలకు సంబంధించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 'జీరో ఇన్సిడెంట్ డే' గా జరుపుకోవాలన్నారు.

# దుర్గం చెరువులో ఆక్రమణలు

## మట్టితో పూడ్చి పార్కింగ్ దందా

## రంగంలోకి దిగి ఆక్రమణళ తొలగించిన హైడ్రా

హైదరాబాద్,డిసెంబరు 30 (ఆర్ఎన్ఎ): నగరంలోని దుర్గం చెరువు ఆక్రమణలకు హైడ్రా అధికారులు చెక్ పెట్టారు. మాదాపూర్‌లోని ఇనార్బిట్ మాల్ వైపు దుర్గం చెరువులో దాదాపు 5 ఎకరాల మేర ఉన్న ఆక్రమణలను హైడ్రా సిబ్బంది మంగళవారం తొలగించారు. చెరువులో మట్టితో నింపి వాహనాల పెయిడ్ పార్కింగ్ కోసం వినియోగించి ప్రతి నెలా రూ.50 లక్షల వరకూ అద్దెలు వసూలు చేస్తున్న దందాకు తెరదించారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లోని ఆక్రమణలను తొలగించారు. అక్కడి వాహనాలను ఖాళీ చేయించి ప్రస్తుతానికి ఫెన్సింగ్ వేశారు. తర్వాత మట్టిని తొలగిస్తామని అధికారులు తెలిపారు. కబ్జాల పర్వంపై ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు మేరకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పందించారు. ఐటీ కారిడార్‌లో ఒకప్పుడు 160 ఎకరాల మేర ఉన్న ఈ చెరువు ప్రస్తుతం 116 ఎకరాలుగా మిగిలిపోయింది. చెరువుకు ఉత్తర దిశ మినహా.. మూడువైపులా ఆక్రమణలకు గురైంది. కబ్జాల పర్వం ఎలా సాగిందో ఎన్ఆర్ఎస్సీ అందించిన శాటిలైట్ చిత్రాలు కళ్లకు కదుతున్నాయి.

------

# ప్రియాంక తనయుడు రెహానా నిశ్చితార్థం

## జాతీయ మీడియాలో కథనాలు



న్యూఢిల్లీ,డిసెంబరు 30 :కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, ఎంపీ ప్రియాంక గాంధీ, పారిశ్రామికవేత్త రాబర్ట్ వాద్రా కుమారుడు రేహాన్ వాద్రా త్వరలో వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్నట్లు తెలుస్తోంది. తాజాగా ఆయన ఎంగేజ్‌మెంట్ జరిగినట్లు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. తన స్నేహితురాలు అవీవా బేగ్‌తో రేహాన్ నిశ్చితార్థం జరిగినట్లు సమాచారం. రెండు రోజుల క్రితం వీరిద్దరూ దిగిన ఫొటోను అవీవా తన ఇన్‌స్టా స్టోరీస్‌లో పంచుకున్నారు. తర్వాత అదే ఫొటోను 'హైలైట్స్' సెక్షన్‌లో ఉంచారు. దీంతో వీరి ఎంగేజ్‌మెంట్ వార్తలకు ఇది మరింత బలం చేకూర్చినట్లయ్యింది. రేహాన్-అవీవా ఏడేళ్లుగా స్నేహితులు. ఇటీవల అవీవా ముందు రేహాన్ పెళ్లి ప్రతిపాదన తీసుకురాగా.. దానికి ఆమె ఆమోదించినట్లు సమాచారం. వీరి ప్రేమ బంధాన్ని ఇరు కుటుంబాలు అంగీకరించి నిశ్చితార్థం జరిపించినట్లు మీడియా కథనాలు వెల్లడించాయి. అయితే దీనిపై గాంధీ, వాద్రా కుటుంబాల నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. అవీవా కుటుంబసభ్యులు దిల్లీకి చెందినవారని, వాద్రా కుటుంబంతో వీరికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయని సమాచారం. రేహాన్ వాద్రా విజువల్ ఆర్టిస్ట్. వైల్డ్‌లైఫ్, స్ట్రీట్, కమర్షియల్ ఫొటోగ్రఫీతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. 2021లో దిల్లీలోని బికనేర్ హౌస్‌లో 'డార్క్ పర్సెప్షన్' పేరుతో తన తొలి ఎగ్జిబిషన్ నిర్వహించారు. అవీవా కూడా ఫొటోగ్రాఫర్. ఓపీ జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీ నుంచి జర్నలిజం అండ్ కమ్యూనికేషన్స్ పూర్తి చేశారు. ఓ ఫొటోగ్రఫిక్ స్టూడియో, ప్రొడక్షన్ కంపెనీకి సహ వ్యవస్థాపకురాలిగా వ్యవహరిస్తున్నారు.

------

# జలదోపిడీ జరుగుతున్న చలనం రాదా

## బనకచర్లపై ఫైల్లు కదులుతుంటే ఏం చేస్తున్నారు

## బిఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు




హైదరాబాద్,డిసెంబరు 30 (ఆర్ఎన్ఎ): ఉద్యమ ద్రోహి, జలదోపిడి ద్రోహి అంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపైమాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. అసలు తెలంగాణకు ద్రోహి రేవంత్‌రెడ్డినే అని వ్యాఖ్యలు చేశారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ..ఏపీ నిర్మిస్తోన్న గోదావరి - బనకచర్ల ప్రాజెక్ట్‌కు సీడబ్ల్యూసీ అనుమతి వచ్చిందని ప్రస్తావించారు. తెలంగాణ రాష్ట్ర అభిప్రాయం లేకుండా సీడబ్ల్యూసీ ఎలా అనుమతి ఇస్తోందని ప్రశ్నల వర్షం కురిపించారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టును నిర్మిస్తే తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని చెప్పుకొచ్చారు. ఇంత జరుగుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతుందని ఆక్షేపించారు హరీశ్‌రావు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో ప్రతిసారి బీఆర్ఎస్ నాయకులను విమర్శించడమే సరిపోతోందని విమర్శించారు. నీటి వాటా విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిద్ర పోతుందా.. నిద్ర పోతున్నట్లు నటిస్తుందా అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. తాను ఎటువంటి ఫేక్ రాజకీయాలు చేయడం లేదని స్పష్టం చేశారు. తెలంగాణతో ఉన్న అనుబంధంతోనే తాను ఇలా మాట్లాడుతున్నానని చెప్పుకొచ్చారు హరీశ్‌రావు. తెలంగాణ జలదోపిడికి సూత్రదారి ఆదిత్య నాథ్ దాస్ అని ఆరోపణలు చేశారు. తెలంగాణ ద్రోహి ఆయనేనని ఆక్షేపించారు. ఆదిత్య నాథ్ దాస్‌ను రేవంత్‌రెడ్డి సర్కార్ వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. బనకచర్ల ప్రాజెక్టుకు సీడబ్ల్యూసీ అనుమతి ఇచ్చేందుకు కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి ఎంత ధైర్యమని నిలదీశారు. బనకచర్ల ప్రాజెక్టుకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో తీర్మానం చేస్తే తాము సంపూర్ణ మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టుపై సీడబ్ల్యూసీ అనుమతి రద్దు చేయాలని ఢిల్లీలో ధర్నా చేద్దామని హరీశ్‌రావు సూచించారు.

# భూపతిపూర్ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఏనుగు రాజరెడ్డి కి ఘన నివాళులు



**రాయికల్ పట్టణం డిసెంబర్ 30( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతి పూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు ఏనుగు రాజరెడ్డి గుండె పోటు తో ఆకస్మికంగా మృతి చెందారు.ఆయన పార్థివదేహానికి పాఠశాల సముదాయం ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్ మండల విద్యాధికారి యస్ రాఘవులు, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకులు చెరుకు మహేశ్వర శర్మ , కామని లక్ష్మయ్య ఉపాధ్యాయులు పుర్రె రమేష్,యస్ . శోభ, రాజమహ్మద్, రాయికల్ మండలంలోని వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఘన నివాళులు అర్పించారు. రాజరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపతిపూర్,మైతాపూర్ రాయికల్, రామాజీపేట, కోరుట్ల మండలం లోని పైడిమడుగు,జోగిన్ పెల్లి తదితర పాఠశాల ల్లో ప్రధానోపాధ్యాయులుగా ఉపాధ్యాయులుగా, సేవలందించారని, ఆయన సేవలను కొనియాడారు.

# నూతన సర్పంచులకు గౌడ సంఘం సన్మానం



**రాయికల్ పట్టణం డిసెంబర్ 30( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఇటీవల ఎన్నికల్లో గెలుపొందిన నూతన సర్పంచులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హాజరయ్యారు.

అలాగే రాయికల్ మండల గౌడ సంఘం అధ్యక్షుడు ఉత్కం సాయగౌడ్, ప్రధాన కార్యదర్శి బొంగోని భూమాగౌడ్, కార్యవర్గ సభ్యుడు కొత్తకొండ లింగన్న, మాజీ సర్పంచ్ అల్లకొండ సాయగౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులను ఘనంగా సన్మానించి, ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగగా, గౌడ సంఘం ఐక్యతకు ఇది నిదర్శనంగా నిలిచిందని పాల్గొన్న నేతలు పేర్కొన్నారు.

# మూటపెల్లి లక్ష్మి వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న రాయికల్ తాసిల్దార్ నాగార్జున





**రాయికల్ పట్టణం డిసెంబర్ 30( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మూటపల్లి లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఈరోజు వైకుంఠ ఏకాదశి ముక్కోటి సందర్భంగా ఉత్తర ద్వారం గుండా స్వామిని దర్శించుకుని పూజలు చేసిన మండల తాసిల్దార్ నాగార్జున గిరిధవార్ పద్మయ్య వీపీఓ దశ కుమార్ సర్పంచ్ సంగం కీర్తన రమేష్ ఉప సర్పంచ్ రాజ్ కుమార్ జగిత్యాల కాంగ్రెస్ నాయకులు ఏలేటి రాజేందర్ రెడ్డి, వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ వెంకటేశ్వరరావు మాజీ సర్పంచ్ బెక్కం తిరుపతి లు దర్శనం చేసుకున్నారు దాదాపు 4,000 భక్తులు హాజరై స్వామిని దర్శించుకున్నారు

# రాయికల్ పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్



**రాయికల్, పట్టణం డిసెంబర్ 30( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని స్థానిక ఇటిక్యాల రోడ్డులో గల పట్టణ గౌడ సంఘం కమ్యూనిటీ హాల్లో సంఘ సభ్యుల సమక్షంలో మొగిలిపాక మహేష్ గౌడ్ హెల్త్,లైఫ్ %ఒ% ఫైనాన్సియల్ అడ్వైజర్ యొక్క క్యాలెండర్ ప్రారంభోత్సవం జరిపారుఈ కార్యక్రమంలో పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు ఎనుగందుల శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యక్షుడు పొన్నం శ్రీకాంత్ గౌడ్ కోశాధికారి బండి ప్రవీణ్ గౌడ్ సభ్యులు బొల్లపెల్లి లింబాద్రిగౌడ్ కైరం స్వామి గౌడ్ నారాయణ గౌడ్ విట్టల్ గౌడ్ పెగ్గెర్ల లక్ష్మణ్ గౌడ్ బాలయ్య గౌడ్ రాజశేఖర్ గౌడ్ తిరుపతి గౌడ్ విజయ్ గౌడ్ రాజు గౌడ్ మోహన్ గౌడ్ తదితరులున్నారు.

# రాయికల్ లో పిఆర్టియు టిఎస్ క్యాలెండర్

## ఆవిష్కరించిన ఎంఈఓ రాఘవులు




**రాయికల్ పట్టణం డిసెంబర్ 30( రిపబ్లిక్ న్యూస్)** టిఆర్టియు టి ఎస్ జగిత్యాల జిల్లా రాయికల్ మండల శాఖ క్యాలెండర్ ను మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు ఆవిష్కరించారు. ఉపాధ్యాయులకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారుఈ కార్యక్రమంలో పీర్టీయు టీఎస్ మండల శాఖ అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య, మండల అసోసియేట్ అధ్యక్షులు కడకుంట్ల అభయ్ రాజ్, ఉపాధ్యకులు చెట్పల్లి బాపురావు,కార్యదర్శి సిలివేరి రమేష్, జిల్లా కార్యదర్శి దొంతి సతీష్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నం రమేష్, రాష్ట్ర కార్యదర్శి గాజంగి రాజేశం,ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం గట్టు రమేష్ నర్సయ్య, శివానందం, పద్మ తదితరులు పాల్గొన్నారు

# జీవో 252లో కొన్ని సవరణలు చేయండి

## -మంత్రి పొంగులేటికి టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందం అభ్యర్ధన





**మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30 ( రిపబ్లిక్ న్యూస్)** జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డుల విషయంలో, కొత్త మార్గదర్శకాలతో ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన జీవో 252లో కొన్ని సవరణలు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) కోరింది. మంగళవారం నాడు టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ, సమాచార మరియు పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి జీవో పై చర్చించడంతో పాటు వినతి పత్రాన్ని అందించింది. ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడుతూ, ఇటీవల జరిగిన తమ సంఘం ముఖ్యుల సమావేశం, 252జీవో ను క్షుణ్ణంగా అధ్యయనం చేసి, జర్నలిస్టుల నుండి వ్యక్తం అవుతున్న అభ్యంతరాలు, జీవో లో లోటుపాట్లపై చర్చించి, కొన్ని సవరణలు అవసరమనే అభిప్రాయానికి వచ్చినట్లు మంత్రితో తెలిపారు. గతంలో అక్రెడిటేషన్ కార్డులతో డెస్క్ జర్నలిస్టులందరికీ కాకుండా కొందరికి మాత్రమే న్యాయం జరిగేదని, ప్రస్తుతం అలా కాకుండా బస్ పాస్ లతో సహా ప్రభుత్వం కల్పించే ప్రతి సంక్షేమ పథకం రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులనే తేడా లేకుండా, ఎలాంటి వివక్ష లేకుండా ప్రతి డెస్క్ జర్నలిస్టుకు వర్తింపజేసేలా జీవో లో సవరించాలని ఆయన కోరారు. కేబుల్ టీవీ ఛానెల్స్ కు సంబంధించి, జీవో లో పేర్కొన్న అస్పష్టతను సరిచేయాలన్నారు.గ్రేటర్ హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రధాన నగరాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు మండలానికి ఒకటి కాకుండా, సదరు మండలంలో ప్రధాన డేట్ లైన్ లను గుర్తించి, వాటి ప్రకారం అక్రెడిటేషన్ కార్డులు జారీ చేసేందుకు జీవో ను సవరించాలని కోరారు. చిన్న పత్రికలకు సర్క్యులేషన్ ఆధారంగా జిల్లాల్లో కూడా అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలన్నారు.ప్రధాన పత్రికలు, శాటిలైట్ న్యూస్ ఛానెల్స్ కు కార్డుల కుదింపు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు, వీడియో జర్నలిస్టులకు, కెమెరా జర్నలిస్టులకు వారి కార్యాలయాల సిఫారసుల మేరకు అందరికీ అక్రెడిటేషన్ కార్డులు జారీ అయ్యేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో ఉర్దూ అధికార భాషా కనక, ఇతర భాషల సర్క్యులేషన్ లతో, గ్రేడింగ్ లతో వాటిని పోల్చకుండా, ఉర్దూ పత్రికలు సర్క్యులేట్ అవుతున్న ప్రాంతాలను గుర్తించి, ప్రత్యేక కేటగిరి క్రింద జిల్లా, మండల స్థాయిల్లో ఉర్దూ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చేలా జీవో లో పొందుపర్చాలని కోరారు.వెటరన్, ఫ్రీలాన్స్ జర్నలిస్టులు అక్రెడిటేషన్ కార్డులు పొందడానికి, జీవో లో పేర్కొన్న వృత్తి అనుభవాన్ని కొంత తగ్గిస్తూ సవరించాలని మంత్రిని ఆయన కోరారు. టీయూడబ్ల్యూజే అభ్యర్ధనపై మంత్రి శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ, త్వరలో జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించి, ఏమైనా లోటుపాట్లుంటే సరిచేసుకుందామని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్యాణి రాములు, రాష్ట్ర కార్యదర్శులు కె. శ్రీకాంత్ రెడ్డి, వి.యాదగిరి, రాష్ట్ర కోశాధికారి యం.వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రాజేష్, ఎం.డి.గౌస్, హెచ్.యూ.జే అధ్యక్షుడు శంకర్ గౌడ్, రాష్ట్ర చిన్న, మధ్య తరగతి పత్రికల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్ తదితరులు ఉన్నారు.

### టీయూడబ్ల్యూజే సూచనలను పరిశీలిస్తాం


జీవో 252పై తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం లిఖిత పూర్వకంగా చేసిన సూచనలను పరిశీలిస్తామని, మంగళవారం నాడు సచివాలయంలో తనను కలిసిన టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి రాష్ట్ర సమాచార మరియు పౌర సంబంధాల శాఖ కమిషనర్ ప్రియాంక హామీ ఇచ్చారు. అసెంబ్లీ సమావేశాల తర్వాత సమావేశాన్ని నిర్వహించి జర్నలిస్టు సంఘాల అభిప్రాయాలు స్వీకరిస్తామన్నారు.

# శ్రేయస్ అయ్యర్ రీ-ఎంట్రీకి బ్రేకులు!



టీమిండియా మిడిల్ ఆర్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ అభిమానులకు ఇది మింగుడుపడని వార్త. ఆస్ట్రేలియా పర్యటనలో గాయపడిన అయ్యర్, త్వరలోనే జట్టులోకి వస్తాడని అందరూ ఆశించారు. కానీ అతని కోలుకునే ప్రక్రియ మరింత ఆలస్యమయ్యేలా కనిపిస్తోంది. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం.. న్యూజిలాండ్‌తో జరగనున్న వన్డే సిరీస్‌కు అయ్యర్ అందుబాటులో ఉండటం కష్టమేనని తెలుస్తోంది. బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీ వైద్య బృందం అతని ఫిట్‌నెస్‌పై కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రస్తుతం బెంగళూరులో శిక్షణ పొందుతున్న శ్రేయస్ అయ్యర్, నెట్స్‌లో బాగానే బ్యాటింగ్ చేస్తున్నాడు. కానీ ఆస్ట్రేలియాలో తగిలిన గాయం కారణంగా అతని శరీర బరువు దాదాపు 6 కిలోలు తగ్గిపోయింది. బరువు మళ్ళీ పెరుగుతున్నప్పటికీ అతని శరీరంలో కండరాల సాంద్రత తగ్గిపోయిందని వైద్యులు గుర్తించారు. దీనివల్ల అతని శారీరక బలంపై ప్రభావం పడిందని, పూర్తి స్థాయిలో కోలుకోకుండా మైదానంలోకి దింపడం రిస్క్ అని బీసీసీఐ భావిస్తోంది. అయ్యర్ వన్డే ఫార్మాట్‌లో అత్యంత కీలక ఆటగాడు కావడంతో, అతని విషయంలో తొందరపడకూడదని బోర్డు నిర్ణయించుకుంది. ఫిట్‌నెస్ నిరూపించుకోవడానికి శ్రేయస్ అయ్యర్ ముంబై తరపున విజయ్ హజారే ట్రోఫీ ఆడాల్సి ఉంది. ఫిబ్రవరి 3, 6 తేదీల్లో జరిగే లీగ్ మ్యాచ్‌ల్లో అతను ఆడతాడని అందరూ భావించారు. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో అతను ఈ టోర్నీలో పాల్గొనే అవకాశం లేదని సమాచారం. జనవరి 9 నాటికి అతనికి ఫిట్‌నెస్ సర్టిఫికేట్ లభించే అవకాశం ఉంది, అయితే ఇది న్యూజిలాండ్ సిరీస్ ప్రారంభానికి కేవలం రెండు రోజుల ముందు మాత్రమే కావడం గమనార్హం. మ్యాచ్ ప్రాక్టీస్ లేకుండా నేరుగా అంతర్జాతీయ మ్యాచ్‌లోకి తీసుకోవడం సెలెక్టర్లకు సవాలుగా మారింది. ఒకవేళ శ్రేయస్ అయ్యర్ న్యూజిలాండ్ సిరీస్‌కు దూరం అయితే, నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేయడానికి రుతురాజ్ గైక్వాడ్ సిద్ధంగా ఉన్నాడు. ఇటీవల సౌతాఫ్రికా పై అద్భుతమైన సెంచరీతో రుతురాజ్ అదిరిపోయే ఫామ్‌లో ఉన్నాడు. అయ్యర్ గైర్హాజరీలో రుతురాజ్‌కు తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవడానికి ఇది ఒక గొప్ప అవకాశం. శ్రేయస్ అయ్యర్ తన కెరీర్‌లో ఇప్పటికే పలుమార్లు వెన్ను గాయంతో బాధపడ్డారు. అందుకే ఈసారి మెడికల్ టీమ్ మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తోంది.

# టోర్నీ నుంచి అర్ధాంతరంగా వైదొలిగిన షాహీన్ షా అఫ్రిదీ



పాకిస్థాన్ స్టార్ పేసర్ షాహీన్ షా అఫ్రిదీకి ఆస్ట్రేలియా గడ్డపై గట్టి షాక్ తగిలింది. బిగ్ బాష్ లీగ్‌లో మెరుపులు మెరిపిద్దామని వెళ్లిన ఈ స్పీడ్‌స్టర్, అనూహ్యంగా గాయం బారిన పడి టోర్నీ నుంచి అర్ధాంతరంగా వైదొలిగాడు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఆదేశాల మేరకు అతను ఆస్ట్రేలియాను వీడి స్వదేశానికి బయలుదేరాడు. ఫిబ్రవరి-మార్చి నెలల్లో భారత్, శ్రీలంక వేదికలుగా జరగనున్న టీ20 వరల్డ్ కప్ దృష్ట్యా రిస్క్ తీసుకోవడం ఇష్టం లేక పీసీబీ ఈ నిర్ణయం తీసుకుంది. బ్రిస్బేన్ హీట్ జట్టు తరపున ఆడుతున్న షాహీన్ అఫ్రిదీకి, డిసెంబర్ 27న అడిలైడ్ స్ట్రైకర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గాయమైంది. బౌలింగ్ చేస్తున్న సమయంలో 14వ ఓవర్లో అతని కుడి మోకాలికి తీవ్రమైన నొప్పి రావడంతో, అతను మైదానంలోనే కుంటుతూ కనిపించాడు. కనీసం తన ఓవర్‌ను కూడా పూర్తి చేయలేక మధ్యలోనే డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లిపోయాడు. మోకాలి గాయం తీవ్రతను గమనించిన పీసీబీ, అతనికి సరైన చికిత్స అందించేందుకు వెంటనే పాకిస్థాన్‌కు తిరిగి రావాలని కోరింది. తన నిష్క్రమణపై షాహీన్ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. "బ్రిస్బేన్ హీట్ టీమ్, ఫ్యాన్స్ చూపించిన ప్రేమకు నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఊహించని గాయం వల్ల బోర్డు నన్ను వెనక్కి పిలిచింది. త్వరలోనే మళ్ళీ మైదానంలోకి వస్తానని ఆశిస్తున్నాను. అప్పటి వరకు నా టీమ్‌కు బయట నుంచే మద్దతు ఇస్తాను" అని పేర్కొన్నాడు. ఫిబ్రవరిలో జరగబోయే వరల్డ్ కప్ నాటికి షాహీన్ ఫిట్‌నెస్ పాక్ జట్టుకు చాలా కీలకం. అందుకే పీసీబీ మెడికల్ టీమ్ పర్యవేక్షణలో అతనికి చికిత్స అందించనున్నారు. నిజానికి ఈసారి బిగ్ బాష్ లీగ్ షాహీన్ అఫ్రిదీకి అస్సలు కలిసిరాలేదు. ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో అతను కేవలం రెండు వికెట్లు మాత్రమే తీయగలిగాడు. పైగా అతని ఎకానమీ రేటు 11.19గా ఉంది, అంటే బ్యాటర్లు అతడిని చితక్కొట్టారు. డెబ్యూ మ్యాచ్‌లోనే వరుసగా రెండు బీమర్లు (హై ఫుల్ టాస్) వేసినందుకు అంపైర్లు అతడిని బౌలింగ్ నుంచి తొలగించారు. ఆరంభంలోనే అపశ్రుతి ఎదురైన షాహీన్, ఇప్పుడు గాయంతో సీజన్ మొత్తానికి దూరం కావడం అతని ఫ్యాన్స్‌ను నిరాశకు గురిచేస్తోంది.

# రో-కో జోడీ తప్పుకోలేదు.. తప్పించారు!

**• మాజీ భారత క్రికెటర్ రాబిన్ ఉతప్ప**

ప్రస్తుతం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే ఆడుతున్న రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ.. 2024 టీ20 ప్రపంచకప్ అనంతరం టీ20 అంతర్జాతీయ క్రికెట్ నుంచి కూడా రిటైర్ అయ్యారు. ఈ నేపథ్యంలో మే నెలలో టెస్ట్ క్రికెట్‌కు ఈ స్టార్ జోడీ ఆకస్మికంగా వీడ్కోలు పలకడం యావత్ క్రికెట్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. వీరి నిర్ణయంపై మాజీ భారత క్రికెటర్ రాబిన్ ఉతప్ప తీవ్ర సందేహాలు వ్యక్తం చేయడంతో పాటు, అది సహజమైనది కాదని, నిర్బంధం వల్ల తీసుకున్నదని అభిప్రాయపడ్డారు. తన యూట్యూబ్ ఛానెల్‌లో ఉతప్ప మాట్లాడుతూ, "ఇది బలవంతంగా చేసిన లొంగుబాటో కాదో నాకు తెలియదు. కానీ ఇది అస్సలు సహజమైన వీడ్కోలులా అనిపించడం లేదు. నిజం ఏమిటో వారు ఇద్దరూ తమ సమయం వచ్చినప్పుడు చెబుతారు అని నేను అనుకుంటున్నాను" అని స్పష్టం చేశారు. ఈ ఆకస్మిక నిర్ణయానికి గల అసలు కారణం వివరించడం పూర్తిగా వారిద్దరిదే అని ఉతప్ప పేర్కొన్నారు. రోహిత్, విరాట్ల టెస్ట్ రిటైర్మెంట్ చాలా ఆశ్చర్యకరంగా ఉంది. గత ఏడాది ఆస్ట్రేలియా పర్యటనలో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో వారి నిరాశాజనక ప్రదర్శన తర్వాత, టెస్ట్ కెరీర్‌ను కొనసాగించేందుకు ఇద్దరూ చాలా కాలం తర్వాత రంజీ ట్రోఫీలో ఆడారు. అయినప్పటికీ, మే నెలలో వారు రహస్యంగా టెస్ట్ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పారు. ఇదే సమయంలో ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్‌కు ముందు శుభ్‌మన్ గిల్‌ను కొత్త టెస్ట్ కెప్టెన్‌గా ప్రకటించారు. ఆస్ట్రేలియా పర్యటనలో రోహిత్ పరుగులు చేయలేకపోయినప్పుడు, అతను ఆరు నెలల విరామం తీసుకుని తన శారీరక దారుఢ్యంపై దృష్టి సారించాలని భావించినట్లు ఉతప్ప గుర్తుచేసుకున్నారు. రోహిత్ త్వరలో టెస్ట్ క్రికెట్‌లో అద్భుతమైన పునరాగమనం చేస్తాడని తనకు పూర్తి నమ్మకం ఉండేదని, అయితే అనుకున్న విధంగా అది జరగలేదని ఉతప్ప తన అభిప్రాయాన్ని వెల్లడించారు.



# అభిషేక్ శర్మనే టీమిండియా ప్లేయర్ ఆఫ్ ది ఇయర్

**• టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్**

ఈ ఏడాది భారత క్రికెట్ జట్టుకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. వైట్ బాల్ క్రికెట్‌లో దుమ్మురేపిన భారత జట్టు.. టెస్ట్ క్రికెట్‌లో మాత్రం తీవ్రంగా నిరాశపర్చింది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025తో పాటు ఆసియాకప్ 2025ను భారత్ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇంగ్లండ్ గడ్డపై టెస్ట్ సిరీస్‌ను సమం చేసుకున్న భారత జట్టు.. సొంతగడ్డపై సౌతాఫ్రికాతో రెండు టెస్ట్‌ల సిరీస్‌లో క్లీన్ స్వీప్ అయ్యింది. ఈ ఓటమి ఈ ఏడాది భారత జట్టుకు చేదు జ్ఞాపకంగా మిగిలిపోయింది. టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన కోహ్లీ, రోహిత్ శర్మలు.. వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగారు. ఒక్క ఫార్మాట్‌లోనే ఆడినా.. అద్భుత ప్రదర్శన కనబర్చారు. అయితే టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ మాత్రం ఈ ఏడాది భారత్ తరఫున అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన ఆటగాడిగా అభిషేక్ శర్మ పేరును సూచించాడు. తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా అభిషేక్ శర్మపై ప్రశంసల జల్లు కురిపించాడు. అతను టీమిండియా తదుపరి ఎక్స్ ఫ్యాక్టర్ ఆటగాడని తెలిపాడు. అభిషేక్ శర్మ వన్డే ఫార్మాట్‌లో ఆడితే చూడాలని ఉందని కూడా చెప్పాడు. 'ఈ ఏడాది భారత క్రికెట్‌లోకి కేవలం అభిషేక్ శర్మ మాత్రమే రాలేదు. భారత క్రికెట్ తుదపరి తరం ఎక్స్ ఫ్యాక్టర్ ఆటగాడు జట్టులోకి ఎంట్రీ ఇచ్చాడు. ఈ ఏడాది భారత్ తరఫున అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన ఆటగాడు ఎవరైనా ఉన్నారంటే.. అది కచ్చితంగా అభిషేక్ శర్మనే. అతను ఈ ఏడాది అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. తన విధ్వంసంతో భారత జట్టు పవర్ ప్లే బ్యాటింగ్ శైలినే మార్చేసాడు. అతని ప్రదర్శన అసాధారణంగా ఉంది. అతను వన్డే ఫార్మాట్‌లో ఆడితే చూడాలని ఉంది. బహుషా అతను ఈ ఏడాది పురుషుల టీమ్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్‌గా నిలుస్తాడని నేను భావిస్తున్నా.'అని అశ్విన్ చెప్పుకొచ్చాడు. ఈ ఏడాది టీ20 ఫార్మాట్‌లో మాత్రమే టీమిండియాకు ప్రాతినిధ్యం వహించిన అభిషేక్ శర్మ.. 21 మ్యాచ్‌ల్లో 42.95 సగటు, 193.46 స్ట్రైక్‌రేట్‌తో 859 పరుగులు చేశాడు. ఈ ఏడాది టీ20 ఫార్మాట్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. భారత గెలిచిన ఆసియా కప్ 2025 జట్టులో కూడా అభిషేక్ శర్మ సభ్యుడిగా ఉన్నాడు. ఈ టోర్నీలో 7 మ్యాచ్‌ల్లో 200 స్ట్రైక్‌రేట్‌తో 214 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు.



# ఐసీసీ ర్యాంకింగ్స్‌లో షెఫాలీ వర్మ జైత్రయాత్ర..

అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసీసీ) తాజాగా విడుదల చేసిన మహిళా టీ20 ర్యాంకింగ్స్‌లో భారత క్రికెటర్లు సత్తా చాటారు. ముఖ్యంగా టీమిండియా డాషింగ్ ఓపెనర్ షెఫాలీ వర్మ తన అద్భుత ఫామ్‌తో ర్యాంకింగ్స్‌లో భారీ జంప్ చేసింది. శ్రీలంకతో జరిగిన టీ20 సిరీస్‌లో పరుగుల వరద పారించిన షెఫాలీ, ఇప్పుడు తన తోటి క్రీడాకారిణి స్మృతి మంధాన స్థానానికే ఎసరు పెడుతోంది. శ్రీలంకతో జరిగిన 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో షెఫాలీ వర్మ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయింది. మొదటి నాలుగు మ్యాచ్‌ల్లోనే ఆమె ఏకంగా 236 పరుగులు సాధించింది. ఇందులో మూడు వరుస హాఫ్ సెంచరీలు ఉండటం విశేషం. 118 సగటుతో, 185కి పైగా స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసిన షెఫాలీ, ఈ సిరీస్‌లో 200 పరుగుల మైలురాయిని దాటిన తొలి బ్యాటర్‌గా నిలిచింది. ఆమె బ్యాట్ నుంచి 36 ఫోర్లు, 5 సిక్సర్లు జాలువారాయి. ఈ నిలకడైన ఆటతీరు ఆమెకు ర్యాంకింగ్స్‌లో పెద్ద ప్లస్ పాయింట్‌గా మారింది. తాజా ర్యాంకింగ్స్‌లో షెఫాలీ వర్మ ఏకంగా నాలుగు స్థానాలు మెరుగుపరుచుకుని 10వ స్థానం నుంచి 6వ స్థానానికి చేరుకుంది. ప్రస్తుతం షెఫాలీ 736 రేటింగ్ పాయింట్లతో ఉండగా, మూడో స్థానంలో ఉన్న స్మృతి మంధాన 767 పాయింట్లతో ఉంది. వీరిద్దరి మధ్య వ్యత్యాసం కేవలం 31 పాయింట్లే. షెఫాలీ ఇదే ఫామ్‌ను కొనసాగిస్తే త్వరలోనే స్మృతిని వెనక్కి నెట్టి టాప్-3లోకి దూసుకెళ్లే అవకాశం ఉంది. మరోవైపు టాప్-10లో భారత్ నుంచి ముగ్గురు బ్యాటర్లు చోటు దక్కించుకున్నారు. స్మృతి (3), షెఫాలీ (6) తో పాటు జెమీమా రోడ్రిగ్స్ 10వ స్థానంలో నిలిచింది. మహిళల టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా స్టార్ బెత్ మూనీ 794 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. వెస్టిండీస్ ఆల్ రౌండర్ హేలీ మాథ్యూస్ 774 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 615 పాయింట్లతో 15వ స్థానంలో స్థిరంగా కొనసాగుతోంది. భారత ఓపెనర్లు ఇద్దరూ టాప్-5లో పోటీ పడుతుండటం టీమిండియాకు రాబోయే వరల్డ్ కప్ ముందు శుభపరిణామంగా కనిపిస్తోంది.




# విజయ్ హజారే ట్రోఫీలో హైదరాబాద్ పరాజయాల పరంపర

**• వరుసగా మూడో మ్యాచ్‌లోనూ హైదరాబాద్ ఓటమి**

విజయ్ హజారే ట్రోఫీలో హైదరాబాద్ పరాజయాల పరంపర కొనసాగుతోంది. వరుసగా మూడో మ్యాచ్‌లోనూ హైదరాబాద్ ఓటమిపాలైంది. సోమవారం అస్సాంతో హోరాహోరీగా సాగిన మ్యాచ్‌లో హైదరాబాద్ 4 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. దాంతో ఈ టోర్నీలో హ్యాట్రిక్ పరాజయాన్ని మూటగట్టుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లకు 310 పరుగులు చేసింది. రాహుల్ సింగ్(71 బంతుల్లో 14 ఫోర్లతో 79), అభిరత్ రెడ్డి(66 బంతుల్లో 6 ఫోర్లతో 54), నితేష్ రెడ్డి(25 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సులతో 53) హాఫ్ సెంచరీలతో రాణించారు. అనంతరం అస్సాం 49.3 ఓవర్లలో 6 వికెట్లకు 314 పరుగులు చేసి గెలుపొందింది. శివ్‌శంకర్ రాయ్(112) సెంచరీతో చెలరేగగా.. సౌరవ్ దిహింగియా(91), దెనిష్ దాస్(54) హాఫ్ సెంచరీలతో రాణించారు. హైదరాబాద్ బౌలర్లలో చామ మిలింద్(3/68) మూడు వికెట్లు తీయగా.. వరుణ్ గౌడ్ ఒక వికెట్ పడగొట్టాడు. వరుసగా పరాజయాలతో పాయింట్స్ టేబుల్‌లో హైదరాబాద్ 7వ స్థానంలో నిలిచింది. బుధవారం జరిగే తదుపరి మ్యాచ్‌లో బరోడాతో హైదరాబాద్ తలపడనుంది. చివరి మూడు మ్యాచ్‌లను హైదరాబాద్ గెలిచినా టోర్నీలో ముందడుగు వేయలేని పరిస్థితి నెలకొంది. గత మ్యాచ్‌లో గెలుపొందిన ఆంధ్ర.. మరో పరాజయాన్ని చవిచూసింది. ఒడిశాతో జరిగిన మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆంధ్ర 49.2 ఓవర్లలో 221 పరుగులకు ఆలౌటైంది. ఎస్‌డీఎన్‌వీ ప్రసాద్(66) ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించగా.. సౌరభ్ కుమార్(47) పర్వాలేదనిపించాడు. కెప్టెన్ నితీష్ కుమార్ రెడ్డి(6) తీవ్రంగా నిరాశపర్చాడు. అనంతరం ఒడిశా 43.4 ఓవర్లలో 4 వికెట్లకు 223 పరుగులు చేసి గెలుపొందింది. గోవింద్ పొద్దార్(89), ఓం టీ ముండే(91) హాఫ్ సెంచరీలతో రాణించారు. ఆంధ్ర బౌలర్లలో సత్యనారయణ రాజు(2/49) రెండు వికెట్లు తీయగా.. నితీష్ కుమార్ రెడ్డి తలో వికెట్ తీసాడు.



## నిర్మాతగా రీఎంట్రీ ఇస్తున్న బండ్ల గణేష్..
# కొత్త బ్యానర్ 'బీజీ బ్లాక్ బస్టర్స్'




టాలీవుడ్ ప్రముఖ నిర్మాత బండ్ల గణేష్ మళ్లీ చలనచిత్ర నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టారు. కొంతకాలంగా సినిమాలకు, రాజకీయాలకు దూరంగా ఉన్న ఆయన.. తాజాగా తన సెకండ్ ఇన్నింగ్స్‌ను గ్రాండ్‌గా ప్రారంభించారు. ఇందులో భాగంగా 'బీజీ బ్లాక్ బస్టర్స్' పేరుతో నూతన నిర్మాణ సంస్థను స్థాపించి, దానికి సంబంధించిన లోగోను అధికారికంగా విడుదల చేశారు. ఇకపై ఈ బ్యానర్ ద్వారా వరుసగా భారీ చిత్రాలను నిర్మించనున్నట్లు బండ్ల గణేష్ స్పష్టం చేశారు.

గతంలో కమెడియన్‌గా కెరీర్ మొదలుపెట్టిన బండ్ల గణేష్.. పరమేశ్వర ఆర్ట్ ప్రొడక్షన్స్ స్థాపించి నిర్మాతగా మారారు. రవితేజతో 'అంజనేయులు', పవన్ కల్యాణ్‌తో 'తీన్ మార్' వంటి చిత్రాలు చేసినప్పటికీ.. పవన్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన 'గబ్బర్ సింగ్' సినిమా ఆయన స్థాయిని మార్చేసింది. ఆ తర్వాత ఎన్టీఆర్‌తో 'బాద్‌షా', అల్లు అర్జున్‌తో 'ఇద్దరమ్మాయిలతో', రామ్ చరణ్‌తో 'గోవిందుడు అందరివాడేలే' వంటి భారీ బడ్జెట్ చిత్రాలను నిర్మించి అగ్ర నిర్మాతగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఆ తర్వాత రాజకీయాల్లోకి వెళ్లిన బండ్ల గణేష్, అక్కడ కొన్నాళ్లు బిజీగా గడిపారు. అయితే, ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా ఉంటూ, పూర్తిగా సినిమాలపైనే దృష్టి సారించినట్లు తెలుస్తోంది. మళ్లీ ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేయాలనే కసితో ఆయన కొత్త బ్యానర్‌ను స్థాపించారు. అయితే, ఈ సంస్థలో నిర్మించబోయే తొలి చిత్రానికి సంబంధించిన హీరో, దర్శకుడు ఎవరనే వివరాలను మాత్రం ఇంకా వెల్లడించలేదు. బండ్ల గణేష్ రీఎంట్రీతో టాలీవుడ్‌లో మరోసారి ఆసక్తి నెలకొంది. ఆయన గత చిత్రాల స్థాయిలో ఇప్పుడు కూడా బ్లాక్ బస్టర్ విజయాలు సాధిస్తారో లేదో వేచి చూడాలి.

# రష్మిక-విజయ్ దేవరకొండ
# పెళ్లి డేట్ ఫిక్స్..?

టాలీవుడ్ మోస్ట్ ఇంట్రెస్టింగ్ జంట విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న పెళ్లి గురించి సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు వార్తలు వస్తూనే ఉంటాయి. అయితే, తాజా సమాచారం ప్రకారం ఈ జంట పెళ్లికి ముహూర్తం ఖరారైనట్లు తెలుస్తోంది. 2026 ఫిబ్రవరి 26న ఉదయ్‌పూర్‌లోని ఓ ప్యాలెస్‌లో వీరి వివాహం జరగనుందని ఎన్డీటీవీ తన కథనంలో పేర్కొంది.

విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం ఈ జంటకు 2025 అక్టోబర్ 3నే హైదరాబాద్‌లో నిశ్చితార్థం జరిగింది. అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల సమక్షంలోనే ఈ వేడుకను నిర్వహించారు. ఉదయ్‌పూర్‌లో జరగబోయే పెళ్లి కూడా పూర్తిగా ప్రైవేట్ వ్యవహారంగా ఉండనుందని, ఆ తర్వాత హైదరాబాద్‌లో సినీ ప్రముఖుల కోసం భారీ రిసెప్షన్ ఏర్పాటు చేయనున్నారని సమాచారం. అయితే, విజయ్ కానీ, రష్మిక కానీ ఈ విషయాన్ని ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. ఇటీవల 'ది హాలీవుడ్ రిపోర్టర్'తో మాట్లాడిన రష్మిక.. తన పెళ్లి వార్తలపై స్పందిస్తూ, "నేను ఈ వార్తలను ఖండించను, అలాగని నిజమని చెప్పను. దీని గురించి మాట్లాడాల్సిన సమయం వచ్చినప్పుడు కచ్చితంగా మాట్లాడతాం" అని పరోక్షంగా సమాధానమిచ్చారు. 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' సినిమాల్లో కలిసి నటించిన ఈ జంట మధ్య మంచి అనుబంధం ఉంది. గత ఆగస్టులో న్యూయార్క్‌లో జరిగిన ఇండియా డే పరేడ్‌లో వీరిద్దరూ గ్రాండ్ మార్షల్స్‌గా పాల్గొన్నప్పుడు కూడా వీరి కెమిస్ట్రీ అందరినీ ఆకట్టుకుంది. ఇక, సినిమాల విషయానికి వస్తే.. విజయ్ దేవరకొండ చివరగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో వచ్చిన 'కింగ్‌డమ్'లో కనిపించగా, త్వరలో 'రౌడీ జనార్దన'తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. రష్మిక మందన్న ఇటీవల ఆయుష్మాన్ ఖురానాతో 'తమ్మ', తెలుగులో 'ది గర్ల్‌ఫ్రెండ్' చిత్రాల్లో నటించారు. ప్రస్తుతం ఆమె చేతిలో 'కాక్‌టెయిల్ 2', 'మైసా' వంటి ప్రాజెక్టులు ఉన్నాయి. రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో విజయ్, రష్మిక మరోసారి జతకట్టే అవకాశం ఉన్నట్లు కూడా వార్తలు వినిపిస్తున్నాయి.






# మృణాల్ కామెంట్స్.. తెలుగు ఆడియన్స్ హ్యాపీ..!

టాలీవుడ్ లో ఛాన్స్ లు అందుకుని ఇక్కడ క్రేజ్ తో నేషనల్ వైడ్ గా పాపులారిటీ తెచ్చుకున్న భామలంతా కూడా తెలుగు సినిమాల వల్ల తమకు జరిగిన మేలు మర్చిపోతుంటారు. తనలో టాలెంట్ ఉంది కాబట్టే వాళ్లు ఛాన్స్ ఇచ్చారంటూ కొందరు కాస్త అతి చేసిన సందర్భాలు ఉన్నాయి. కానీ టాలీవుడ్ వల్ల తన కెరీర్ టర్న్ తీసుకుందని చెబుతూ తెలుగు పరిశ్రమ మీద తన ప్రేమను చూపించింది మృణాల్ ఠాకూర్. హిందీలో సీరియల్స్ చేసి ఆ తర్వాత సినిమాల్లో అవకాశాలు అందుకుంది మృణాల్ ఠాకూర్. తెలుగులో సీతారామం సినిమాతో.. ఐతే తెలుగులో సీతారామం సినిమాతో సూపర్ హిట్ అందుకున్న ఈ అమ్మడికి ఇక్కడ మంచి పాపులారిటీ వచ్చింది. బాలీవుడ్ లో తనతో లవ్ స్టోరీస్ తీయలేదు తనని కేవలం గ్లామర్ గానే చూపించారని అప్పట్లో ఒక ఇంటర్వ్యూలో చెప్పిన మృణాల్ ఠాకూర్ మరోసారి తెలుగు పరిశ్రమ మీద తన అభిమానాన్ని చెప్పింది. తెలుగు సినిమాల వల్లే తనకు గుర్తింపు వచ్చిందని వాటి వల్లే తన కెరీర్ మారిపోయిందని అంటుంది. బాలీవుడ్ మేకర్స్ ఏమైనా అనుకుంటారన్న డౌట్ లు ఏమి లేకుండా టాలీవుడ్ మీద మృణాల్ చూపిస్తున్న ఈ ప్రేమకు తెలుగు ఆడియన్స్ కూడా ఫిదా అవుతున్నారు ఎంతోమంది ముంబై భామలు తెలుగులో స్టార్ క్రేజ్ వచ్చినా కూడా తెలుగు సినిమాలను, టాలీవుడ్ ని చిన్నచూపు చూసిన సందర్భాలు ఉన్నాయి. వాళ్ల కెరీర్ లో హిట్ సినిమాలు తెలుగులో ఉన్నా కూడా వాటిని వదిలేసి మిగతా భాషల్లో యావరేజ్ సినిమాల గురించి డిస్కషన్స్ పెట్టే వాళ్లు ఉన్నారు. కానీ వాళ్లందరికీ షాక్ ఇస్తూ మృణాల్ తెలుగు పరిశ్రమ మీద చేస్తున్న కామెంట్స్ తెలుగు ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తున్నాయి. డెకాయిట్ మృణాల్ ఠాకూర్ ఖాతాలో సూపర్ హిట్ పడేలా.. తెలుగులో సీతారామం, హాయ్ నాన్న తో హిట్ అందుకున్న మృణాల్ నెక్స్ట్ వచ్చిన ఫ్యామిలీ స్టార్ తో నిరాశపరచింది. ప్రస్తుతం అడివి శేష్ డెకాయిట్ తో మార్చిలో రాబోతుంది అమ్మడు. ఈమధ్యనే రిలీజైన డెకాయిట్ టీజర్ చూస్తే కచ్చితంగా మృణాల్ ఠాకూర్ ఖాతాలో సూపర్ హిట్ పడేలా ఉంది. డెకాయిట్ తర్వాత కూడా రీసెంట్ గానే రెండు స్టోరీస్ దాదాపు ఓకే అయినట్టు తెలుస్తుంది.

## సినీ నటుడు మోహన్ లాల్ కు
# మాతృవియోగం



మలయాళ లెజెండరీ నటుడు మోహన్ లాల్ కుటుంబంలో విషాదం నెలకొంది. ఆయన తల్లి శాంతకుమారి (90) కన్నుమూశారు. వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యలతో కొంతకాలంగా బాధపడుతున్న ఆమె, కొచ్చిలోని ఎలమక్కర ప్రాంతంలో ఉన్న మోహన్‌లాల్ నివాసంలో ఈరోజు తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శాంతకుమారి అంత్యక్రియలను రేపు నిర్వహించనున్నట్లు వారు వెల్లడించారు. శాంతకుమారి భర్త దివంగత విశ్వనాథన్ నాయర్ ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేశారు. కుటుంబాన్ని ఎంతో సాదాసీదాగా, విలువలతో పెంచిన తల్లిగా శాంతకుమారికి ప్రత్యేక గుర్తింపు ఉంది. వెలుగులోకి రాకుండా, హడావుడికి దూరంగా జీవించిన ఆమె, తన మంచితనంతో, సరళమైన వ్యక్తిత్వంతో అందరి అభిమానాన్ని చూరగొన్నారని కుటుంబానికి దగ్గరగా ఉన్నవారు చెబుతున్నారు. మోహన్ లాల్ సినీ జీవితంలో శాంతకుమారి పాత్ర ఎంతో కీలకమైనది. ఆయన ఎన్నో సందర్భాల్లో తన విజయాలకు తల్లే ప్రధాన కారణమని, తన జీవితానికి ఆమెనే బలమైన పునాదిగా పేర్కొన్నారు. సినిమాల విషయంలో ఆమె ఎప్పుడూ తన కుమారుడికి అండగా నిలిచేవారని, ఆయన నటించిన చిత్రాలను ఎంతో ఆసక్తిగా వీక్షించేవారని తెలిసింది. తల్లి పట్ల మోహన్ లాల్‌కు ఉన్న మమకారం గురించి ఇండస్ట్రీలో అందరికీ తెలుసు. ఇటీవల ఢిల్లీలో ప్రతిష్ఠాత్మక దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు అందుకున్న సందర్భంగా, ముందుగా తన తల్లి ఆశీర్వాదాలు తీసుకున్న మోహన్ లాల్ దృశ్యం అందరినీ భావోద్వేగానికి గురిచేసింది. శాంతకుమారి మృతి వార్త తెలిసిన వెంటనే సినీ, రాజకీయ ప్రముఖులు, అభిమానులు పెద్ద ఎత్తున సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

## 'ఏంటి బాసు సంగతి.. ఇరగదీద్దాం సంక్రాంతి'..
# మెగా విక్టరీ మాస్ సాంగ్ విడుదల..




మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ వెంకటేశ్ ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తే ఆ క్రేజ్ ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అలాంటి అరుదైన కలయికతో తెరకెక్కిన చిత్రం 'మన శంకర వరప్రసాద్ గారు'. చిరంజీవి హీరోగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాపై ఇప్పటికే అంచనాలు భారీగా ఉన్నాయి. తాజాగా ఈ సినిమా నుంచి విడుదలైన స్పెషల్ సాంగ్ 'మెగా విక్టరీ మాస్' అభిమానుల్లో పండగ వాతావరణాన్ని తీసుకొచ్చింది. ఈ పాట లిరికల్ వీడియోలో చిరంజీవి, వెంకటేశ్ లు స్టైలిష్ పబ్ సెట్టింగ్‌లో గ్రాండ్ ఎంట్రీ ఇస్తూ మాస్ స్టెప్స్‌తో అదరగొట్టారు. ఇద్దరూ కలిసి డాన్స్ చేస్తూ స్క్రీన్‌ను షేక్ చేయడం ఫ్యాన్స్‌కు అసలైన విజువల్ ట్రీట్‌గా మారింది. తొలిసారి ఈ మెగా%-%విక్టరీ కాంబినేషన్ ఇలా ఎనర్జిటిక్‌గా కనిపించడంతో సోషల్ మీడియాలో వీడియో ట్రెండింగ్‌లోకి వెళ్లిపోయింది. చిరంజీవి మాస్ ఆరా, వెంకటేశ్ స్టైల్ రెండూ కలిసి పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సినిమాకు భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తుండగా, 'మెగా విక్టరీ మాస్' పాటకు కాసర్ల శ్యామ్ రాసిన లిరిక్స్ మరింత హుషారును జోడించాయి. 'ఏంటి బాసూ సంగతీ.. అదిరిపోద్దీ సంక్రాంతీ.., ఏంటి వెంకీ సంగతీ.. ఇరగతీద్దాం సంక్రాంతీ..' అంటూ సాగే పదాలు పండగ మూడ్‌ను పూర్తిగా క్యాప్చర్ చేశాయి. సంగీతం, లిరిక్స్, డ్యాన్స్ అన్నీ కలిసి ఈ పాటను ఫుల్ మాస్ ఫీస్ట్‌గా మార్చాయి. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'మన శంకర వరప్రసాద్ గారు' ఒక పూర్తి స్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది. ఈ చిత్రంలో చిరంజీవి హీరోగా నటిస్తుండగా, నయనతార హీరోయిన్‌గా కనిపించనున్నారు. విక్టరీ వెంకటేశ్ ఈ సినిమాలో కీలక పాత్రలో కనిపించబోతుండటం మరో హైలైట్. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్‌పై రూపొందుతున్న ఈ చిత్రం 2026 జనవరి 12న సంక్రాంతి కానుకగా థియేటర్లలో విడుదల కానుంది.

# పవన్ కల్యాణ్, ప్రభాస్‌ల సేవా కార్యక్రమాలను వెల్లడించిన సుమ



తెలుగు సినిమా హీరోలు భారీ రెమ్యునరేషన్లు తీసుకుంటున్నారంటూ సోషల్ మీడియాలో తరచూ విమర్శలు వినిపిస్తుంటాయి. కొందరు ట్రోలింగ్ కోసమే కామెంట్స్ చేస్తుంటారు. కానీ, అదే సమయంలో మన స్టార్స్ నిశ్శబ్దంగా చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి మాత్రం పెద్దగా ఎవరికీ తెలియదు. అలాంటి వెలుగులోకి రాని మంచి పనులు బయటపడినప్పుడు, ఈ ట్రోల్స్ ఎంత అర్థరహితమో అర్థమవుతుంది. తాజాగా, ప్రముఖ యాంకర్ సుమ కనకాల ఓ ఆసక్తికరమైన, హృదయాన్ని తాకే విషయాన్ని బయటపెట్టారు. ఖమ్మం జిల్లాలో నిర్మించిన ఓ వృద్ధాశ్రమానికి పవన్ కల్యాణ్, ప్రభాస్‌లు ఎంతో కీలకమైన సహాయం అందించారని సుమ వెల్లడించారు. ఆ వృద్ధాశ్రమం నిర్మాణంలో వీరిద్దరితో పాటు మరికొందరు దాతలు కూడా భాగస్వాములయ్యారని తెలిపారు. ముఖ్యంగా ప్రభాస్ విషయంలో సుమ చెప్పిన విషయం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.

సుమ వెల్లడించిన వివరాల ప్రకారం... ప్రభాస్ కేవలం వృద్ధాశ్రమం నిర్మాణానికి సహాయం చేయడమే కాకుండా, అక్కడ నివసిస్తున్న వృద్ధుల ఆరోగ్యం, ఆహారం, అవసరాల కోసం ప్రతి నెలా తనవంతు ఆర్థిక సాయం చేస్తుంటారు. ఎలాంటి ప్రచారం లేకుండా, ఎవరికీ తెలియకుండా చేసే ఈ సేవలే ప్రభాస్ నిజమైన వ్యక్తిత్వానికి నిదర్శనమని సుమ పేర్కొన్నారు. ఈ విషయం ఇంతకాలం బయటకు రాకపోయినా, ఇప్పుడు వెలుగులోకి రావడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.